# " RAYAKKA MANYAM KATHALU – DALITHA STRILA JIVANA CHITRANA "

A Dissertation submitted to the University of Hyderabad in partial Fulfillment of the degree of

MASTER OF PHILOSOPHY

In

TELUGU

By

BHUKYA RAGHU

( Reg.No.20HTHL05)

DEPARTMENT OF TELUGU

School of Humanities

University of Hyderabad

Hyderabad–500 046

NOVEMBER –2022

TELANGANA

# రాయక్క మాన్యమ్  కతలు – దళిత స్త్రీల జీవన చిత్రణ

ఎం.ఫిల్., పట్టా కోసం హైదరాబాద్ విశ్వవిద్యాలయానికి సమర్పించిన లఘు సిద్ధాంత వ్యాసం


పరిశోధన

భూక్యా రఘు

(Reg.No.20HTHL05)

పర్యవేక్షణ

డా. డి.విజయకుమారి

తెలుగు శాఖ

మానవీయ శాస్త్రాల విభాగం

హైదరాబాద్ విశ్వవిద్యాలయం

హైదరాబాద్–500046


నవంబర్  –2022

తెలంగాణ

CERTIFICATE

This is to certify that the dissertation entitled " **RAYAKKA MANYAM KATHALU – DALITHA STRILA JIVANA CHITRANA** " submitted by Mr. Bhukya Raghu bearing Regd.No.20HTHL05 in partial fulfilment of the requirements for the award of **Master of Philosophy** in Telugu is a bonafide work carried out by him under my supervision and guidance.

The Desertation has not been submitted previously in part or in full to this or any other University or institution for the award of any degree or diploma.

Further the student has passed the following course towards fulfilment of course work required for M.Phil. (recommended by Doctorial committee) on the basis of the following courses passed during his M.Phil program.

| Course code | Name of the Course | credits | pass /fail |
|---|---|---|---|
| HT600 | RESEARCH METHODOLOGY | 4 | PASS |
| HT601 | HISTORY OF TELUGU RESEARCH | 4 | PASS |
| HT602 | RESEARCH AND PUBLICATIONS ETHICS | 4 | PASS |
| HT603 | BROAD FIELD SPECIALIZED | 4 | PASS |

**Dr. D. VIJAYA KUMARI**

Research Supervisor

**Head, Department of Telugu**

**Dean, School of Humanities**

# DECLARATION

I, Bhukya Raghu hearby declare that this Dissertation entitled RAYAKKA MANYAM KATHALU – DALITHA STRILA JIVANA CHITRANA submitted by me under the guidance supervision of Dr.D.VIJAYA KUMARI is my bonafide research work and is free from plagiarism. I also declare that it has not been submitted previously in part or in full to this University or any other University or Institution for the award of degree or diploma. I here by agree that my Dissertation can be deposited in shodhganga/INFLEBNET.

BHUKYA RAGHU

DATE Reg.No.20HTHL05

# కృతజ్ఞతలు

జీవితంలో ఎలా వుండాలో నేర్పి, నాలో తమ ఆశలను ఆశయాలను చూసుకోవాలని తపించి, ఆ ఆశలు నెరవేరకముందే ఈ లోకాన్ని వదిలి వెళ్లిపోయిన మా నాన్న భూక్యా బాసు నాయక్ గారికి, నిరంతరం శ్రమనే ఆయువుగా చేసుకొని అక్షరం అంటే ఏమిటో తెలియకపోయినా అనేక సమస్యలు, బాధలు ఇబ్బందులు ఎదురైనా వాటిని అధిగమించి నన్ను ప్రాథమిక విద్య నుండి విశ్వవిద్యాలయ స్థాయి వరకు ఎంతో శ్రద్ధతో చదివిస్తూ వస్తున్న మాఅమ్మ రత్నమ్మకు పాదాభివందనాలు.

నా పరిశోధన అంశానికి మార్గదర్శకత్వం వహించి తమ అమూల్యమైన సలహాలను, సూచనలను విషయ వివరణలను అందించి నాపరిశోధనకు అన్నివేళలా సహాయ సహకారాలందించిన మా పర్యవేక్షకులు గౌరవనీయులు డా.డి.విజయకుమారి మేడం గారికి నాప్రత్యేక కృతజ్ఞతాభివందనాలు.

నా పరిశోధనకు అవకాశం కల్పించిన హైదరాబాద్ విశ్వవిద్యాలయానికి మరియు తెలుగుశాఖ వారికి నా ప్రత్యేక నమస్కారాలు.

ఏం.ఫిల్ లో తమ బోధనల ద్వారా పరిశోధనకు మార్గనిర్దేశం చేసినటువంటి తెలుగు శాఖ అధ్యాపక బృందం ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు సార్ గారికి, డా.డి.విజయకుమారి మేడం గారికి, ఆచార్య ఎస్. శరత్ జ్యోత్స్నారాణి గారికి, ఆచార్య తుమ్మల రామకృష్ణ గారికి, ఆచార్య జి. అరుణ కుమారి గారికి, ఆచార్య పిల్లలమర్రి రాములు గారికి, ఆచార్య ఎం.గోనానాయక్ గారికి, ఆచార్య పమ్మి పవన్ కుమార్ గారికి, ఆచార్య డి. విజయలక్ష్మి గారికి, డా. బాణాల భుజంగరెడ్డి గారికి, డా. భూక్యా తిరుపతి గారికి నాప్రత్యేక కృతజ్ఞతలు .

ఎక్కడో మారుమూల గ్రామంలో నివసించే మేము ఖమ్మం యస్.ఆర్.అండ్.బి.జి.ఎన్.ఆర్ కళాశాలలో బి.ఏ., తరువాత యం.ఏ., కోర్సులో చేరిన తర్వాత తమ అమూల్యమైన సూచనలు, సలహాలు ఇస్తూ మమ్మల్ని విశ్వవిద్యాలయం వైపు ప్రయాణించేటట్టు చేసిన మా గురుతుల్యులు డా.జరుపుల రమేష్ సార్ గారికి ప్రియాంక అక్కకు నా హృదయపూర్వక నమస్కారాలు.

పరిశోధన అంశం విషయంలో ఎంతో ఉన్నతమైన సలహా సూచనలు చేసిన రచయిత్రి జూపాక సుభద్ర మేడం గారికి మరియు కృపాకర్ మాదిగ సార్ గారికి నా ప్రత్యేక ధన్యవాదాలు.

తమకన్నా ఉన్నతంగా ఉండాలని కాంక్షించే నా వెనుబలం అయినా మా అన్నలు, వదినలు భూక్యా రవి–నీల, నాగేంద్రబాబు–అరుణలకు నా నమస్కారాలు.

నన్ను నిరంతరం ప్రోత్సహించే నా మిత్రురాలు, నా సహచరి సరితకు.... మా అత్తయ్య – మామయ్య మరియు బావ కుమార్ కి ప్రత్యేక కృతజ్ఞతలు.

పరిశోధనలో మా వెన్నంటే ఉండి సూచనలు సలహాలు సమాచారాన్ని అందించిన మా సీనియర్ మిత్రులు పరిశోధకులు భూక్యా కాశీరామ్, పానుగోతు భగ్గు, గుగులోతు వాసుదేవ్ అన్నలకు కృతజ్ఞతలు.

నిరంతరం నా అభివృద్ధిని కాంక్షించే మా బంధువర్గం సభ్యులు అక్కలు, బావలు మరియు మా పెదనాన్న, పెద్దమ్మ, అత్తయ్య, మామయ్య లకు కృతజ్ఞతలు.

నా ఏం.ఫిల్ మిత్రులు, తదితర మిత్రులందరికీ కృతజ్ఞతలు.

నా ఎదుగుదలకు తోడ్పడిన మనుషులకు, మా అభివృద్ధిని ఆకాంక్షించే మనస్సులకు వందన సహస్రాలు....

భూక్యా రఘు

# ప్రవేశిక

తెలుగు కథ సాహిత్యంలో తెలంగాణ కథా సాహిత్యం వేల కథల సమాహారం. తెలంగాణలోని భాషా, యాస గ్రామీణ స్థాయి ప్రాంతాల్లో ఉండే సజీవమైన సమస్యలు మరియు వివిధ సామాజిక వర్గాల జనజీవనం, ప్రముఖ పోరాటాలు, ఉద్యమాలు, సంఘటనలు, పేద, బడుగు, బలహీన, బహుజన, దళిత, ఆదివాసీల వర్గాల ఆకలి కేకలు పలు విషయాల గురించి కథలు రాసిన వారిలో ప్రముఖులు బోయ జంగయ్య గారు, కాలువ మల్లయ్య గారు, ఐత చంద్రయ్య గారు, భాగ్యరెడ్డి వర్మ ఆనాడు 1990 ప్రాంతంలో కథలు ప్రముఖంగా రాస్తే, నేటి కాలంలో జూపాక సుభద్ర గారు దళిత కథలు. గోగు శ్యామల గారు, పద్దం అనసూయ గారు, స్కై బాబా, దేవులపల్లి కృష్ణమూర్తి, బి.ఎస్ రాములు, ఎండ్లూరి సుధాకర్, షాజహానా వంటి ప్రముఖులు నేటి కాలంలో తెలంగాణ ప్రాంత ప్రజల  జనజీవన విధానం పరమైన కథలు రాస్తున్నారు.

తెలుగు గడ్డమీద అనేక కమ్యూనిస్టు, విప్లవ విముక్తి పోరాటాలు జరిగినాయి. సాహిత్యంలో దళిత స్త్రీల ఉద్యమాల్లో అందులోనూ తెలంగాణ ఉద్యమాల్లో దళిత మహిళల పాత్ర ప్రధానమైనది. అలాంటి మా దళిత మహిళల అస్తిత్వాల పట్ల పై వర్గాల స్త్రీలు, పురుషుల ఆధిపత్యాలు సాహిత్య పరంగా మాపై కొనసాగుతూనే ఉందని రచయిత్రి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సాహిత్యంలో తమ పేర్లు గాని, అక్షరాలు గాని, జీవన విధానం గాని ఆహారపు అలవాట్లు గాని క్రింది వర్గాల ప్రజల మనుగడ గురించి గానీ  ఎక్కడా చూడని జూపాక సుభద్ర గారు తన రచన విధానం ద్వారానైనా తమ అస్తిత్వాలు స్థిరంగా నిలుపుకోవాలనే ఉద్దేశంతో 'రాయక్క మాన్యమ్ దళిత మహిళల కతలు'  అనే కథల సంపుటిని ప్రచురించారు. ఈ కథల పుస్తకంలో దయనీయ దళిత కుటుంబాల పరిస్థితిని నేటి సమాజంలో ఎలా ఉన్నదో వాస్తవిక రూపంలో చిత్రించారు.

ఈ కథలు తెలంగాణ ప్రాంత గ్రామీణ స్థాయి దళిత ప్రజల జీవన విధానానికి అద్దం పడతాయి. కథల మీద నాకున్న ఆసక్తి మేరకు "రాయక్క మాన్యమ్  కతలు – దళిత స్త్రీల జీవన చిత్రణ" అనే అంశాన్ని పరిశోధన అంశంగా నిర్ణయించుకున్నాను. ఈ అంశాన్ని పరిశోధన పరిధి దృష్ట్యా మొత్తం నాలుగు అధ్యాయాలుగా విభజించుకున్నాను.

మొదటి అధ్యాయం "జూపాక సుభద్ర – జీవతం, రచనలు" అందులో భాగంగా రచయిత్రి జూపాక సుభద్ర గారి నేపథ్యం, బాల్యం, విద్యాభ్యాసం, వృత్తి, ప్రవృత్తి, వివాహం, రచనలు, పురస్కారాలు, మహాసభలు, ప్రశంసలు, తదితర విషయాలు ప్రస్తావించబడ్డాయి.

రెండవ అధ్యాయం " రాయక్క మాన్యమ్ కతలు – వస్తు విశ్లేషణ" ఈ అధ్యాయంలో వస్తువు, వస్తువు నిర్వచనాలు, లక్షణాలు తెలియజేస్తూ, వాటితో పాటుగా రచయిత్రి జూపాక సుభద్ర కథల్లోని వస్తువును గుర్తించే ప్రయత్నం చేశాను.

మూడవ అధ్యాయంలో "రాయక్క మాన్యమ్ కతలు – స్త్రీల జీవన చిత్రణ " ఈ అధ్యాయంలో దళిత స్త్రీవాదం సామాజిక భూమిక, దళిత స్త్రీ అస్తిత్వం, సామాజికాంశాలు, ఆర్థికాంశాలు, రాజకీయాంశాలు, సాంస్కృతికాంశాలు, తదితర విషయాలను తెలియజేసే ప్రయత్నం చేశాను.

నాలుగవ అధ్యాయంలో " రాయక్క మాన్యమ్ కతలు – భాషా పరిశీలన " ఈ అధ్యాయంలో భాష, తెలంగాణ ప్రాంత పదాలు, అన్యదేశ్యా పదాలు, జాతీయాలు, సామెతలు, తిట్లు, జంట పదాలు, ధ్వన్యనుకరణ పదాలు గుర్తించాను.

చివరగా ఉపయుక్త గ్రంథ సూచి, రచయిత్రి తో ముఖాముఖి ఇవ్వడం జరిగింది.

## విషయ సూచిక


**కృతజ్ఞతలు**

**ప్రవేశిక**


### అధ్యాయం -1


**జూపాక సుభద్ర – జీవితం రచనలు** **1–14**

1.1 జూపాక సుభద్ర నేపథ్యం 1

1.2 జూపాక సుభద్ర – బాల్యం 2

1.3 జూపాక సుభద్ర – విద్యాభ్యాసం 2

1.4 ప్రవృత్తి 3

1.5 వృత్తి 3

1.6 వివాహం 4

1.7 జూపాక సుభద్ర కవయిత్రి/రచయిత్రిగా 5

1.8 జూపాక సుభద్ర – విప్లవ సంఘ సభ్యురాలిగా 5

1.9 రచనలు: 9

1.9.1. అయ్యయ్యో దమ్మక్క (కవితా సంకలనం 2009) 6

1.9.2. రాయక్క మాన్యమ్ కథా సంకలనం – 2014 (దండోరా ప్రచురణలు) 7

1.9.3. రిజర్వేషన్ బొగి కథా సంకలనం – (నవతెలంగాణ పబ్లికేషన్స్–2021) 8

1.10. సంపాదకత్వం 10

1.10.1 సహ సంపాదకత్వం 10

1.11. అనువాదం 10

1.12. పత్ర సమర్పణ 11

1.13. అవార్డులు 11

1.14. పురస్కారాలు 12

1.15. వ్యవస్థాపనలు 13

1.16. మహాసభలు 13

1.17. ప్రశంసలు 14

**అధ్యాయం -2**

**రాయక్క మాన్యమ్ కతలు – వస్తు విశ్లేషణ 15-48**

2.1 వస్తువు 15

2.2 వస్తువు – నిర్వచనాలు 15

2.3 వస్తువు – లక్షణాలు 16

2.4 జూపాక సుభద్ర కథలు – వస్తువు 17

2.4.1 బల్లెనే దోస్తు వూల్లె గాదు 17

2.4.2 షానిలబడాలె 19

2.4.3 దేవిపోతల కారటి 21

2.4.4 షెవ్వా ... నెత్తురు 22

2.4.5 మా అయ్య 24

2.4.6 గద్దెత్కపోయిన బత్కమ్మ 25

2.4.7 శుద్ధి చెయ్యాలె 27

2.4.8 రాజీపడ్డ రాత 27

2.4.9 రాయక్క మాన్యమ్ 31

2.4.10 మీరెట్ల వెజ్జులు ? 33

2.4.11 మా మాట గిట్లనే 35

2.4.12 ఆదర్శ విధ్వంసం 37

2.4.13 రోట్లెబడ్డ తల్కాయలు 38

2.4.14 మొండి వైదిగం 41

2.4.15 పాయిదేర్లతనం 43

2.4.16 అమాస కన్నుల పున్నమి 45

2.5.17 నల్లజెండా 47

**అధ్యాయం–3**

**రాయక్క మాన్యమ్ కతలు – స్త్రీల జీవన చిత్రణ 49–64**

3.1 దళిత స్త్రీవాదం – సామాజిక భూమిక 49

3.2 దళిత స్త్రీ అస్తిత్వం 50

3.3 దళత స్త్రీ జీవన విధానం – సామాజిక అంశాలు 53

3.4 ఆర్థికాంశాలు 58

3.5 రాజకీయాంశాలు 61

3.6 సాంస్కృతికాంశాలు 62

**అధ్యాయం–4**

**రాయక్క మాన్యమ్ కతలు –భాషా పరిశీలన 65–96**

4.1 భాష 65

4.2 తెలంగాణ ప్రాంతీయ పదాలు 67

4.3 అన్యదేశ్యాలు 71

4.3.1 ఉర్దూ పదాలు 72

4.3.2 పోర్చుగీసు పదాలు 73

4.3.3 ఒరియా పదాలు 73

4.3.4 పారశీక పదాలు 73

4.3.5 తుర్కీ పదాలు 74

4.3.6 హిందీ పదాలు 74

4.3.7 కన్నడ పదాలు 74

4.3.8 ఆంగ్ల పదాలు 75

4.4 సామెతలు – పరిచయం 84

4.4.1 సామెతలు 85

4.5 జాతీయాలు 86

4.5.1 జాతీయాలు – నిర్వచనాలు 86

4.6. తిట్లు 87

4.7 ధ్వన్యనుకరణ పదాలు 89

4.8 జంట పదాలు 94

ముగింపు 97–98

ఉపయుక్త గ్రంథసూచి 99–100

అనుబంధం –1 రచయిత్రి తో ముఖాముఖి 101–103

అనుబంధం –2 104

# అధ్యాయం – 1

## జూపాక సుభద్ర – జీవితం , రచనలు

### 1.1 జూపాక సుభద్ర నేపథ్యం :

వామపక్ష భావజాలంతో పాటు బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో పెన్నే ఆయుధంగా చేసుకొని తన కలాన్ని గళంగా చేసుకొని పోరాటం చేస్తున్న వారిలో దళిత మహిళ అయినా జూపాక సుభద్ర గారు అందరికీ సుపరిచితురాలే. కవయిత్రిగా, కథకురాలుగా, కాలమిస్టుగా, వ్యాసకర్తగా, అనువాదకురాలిగా, పరిశోధకురాలిగా, సంఘ సేవకురాలిగా, ప్రభుత్వ ఉన్నతాధికారిగా, బహుముఖ ప్రజ్ఞా పాటవాలతో నేడు సమాజంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నారు.

తెలంగాణ గ్రామీణ ప్రాంత స్థాయిలో ఉండే దళిత గుడిసెల జీవితాలను దళిత స్త్రీల గుండె ఘోషను, వేదనను కథలుగా, కవితలుగా అక్షరబద్ధం చేసిన ప్రముఖ కవయిత్రి, కథన శిల్పి జూపాక సుభద్ర గారు. ఒక సామాన్య నిరుపేద కుటుంబంలో పుట్టి, పట్టుదలతో కసితో, ఆత్మవిశ్వాసంతో ఉన్నత చదువులు చదివి సమాజంలో తనకంటూ ఒక సుస్థిరమైన స్థానాన్ని ఏర్పరుచుకున్నారు. రచయిత్రిగా దళిత బహుజన గిరిజన అణగారిన వర్గాల పక్షాన నిలబడి, వారి సమస్యలను, ఆవేదనను, ప్రత్యక్షంగాను, పరోక్షంగాను చూస్తూ వాటిని సమాజానికి బహిర్గతం చేస్తున్నారు.

జూపాక సుభద్ర గారు చిన్నప్పటినుండి దళిత మహిళల శ్రమతో అభివృద్ధి చెందిన ఈ సమాజం నేడు కులం అడ్డుగా పెట్టి దళిత మహిళలను పురుషులను ఏ విధంగా చూస్తుందో అని ఎంతగానో ఆవేదనకు గురై తన సాహిత్యంతోనైనా ఈ సమాజానికి బహుజన వర్గాల ఆశలను, ఆశయాలను తెలియజేయాలనే ఉద్దేశంతో కథలు రాయడం ప్రారంభించారు.

తమ జీవితంలో అనుభవించిన అనేక అవమానాలు, ప్రత్యక్ష దాడులను బానిస బతుకును వెట్టి చాకిరికి బలైన దళిత బహుజన జీవితాలను చూసి ఎంతగానో దుఃఖితులై సమాజంలో పౌరహక్కులు సమాన హక్కులు అందరికీ ఒకేలా ఉండాలనే ఉద్దేశంతో అనేక సందర్భాలలో ప్రభుత్వంతో సామాజిక ఉద్యమాలతో తన భావాన్ని వ్యక్తపరిచారు.

గ్రామీణ స్థాయిలో పై వర్గాల ఆదిపత్య పోరులో అసువులు బారిన దళిత బహుజన మహిళల పరిస్థితిని, వారి హక్కులను స్వేచ్ఛను హరింప చేస్తున్న నాటి కొంతమేరకు నేటి సమాజ పాలకులకు కనువిప్పు కలగాలని తన ఒంట్లో సత్తాను భిన్న అభిప్రాయాలను తన మదిలో రగులుతున్న ఆవేశాన్ని కథల రూపంలో ముందుకు తీసుకొస్తున్నారు.

**1.2 జూపాక సుభద్ర – బాల్యం:**

తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్ జిల్లా రేగొండ మండలంలోని దామరంచ పల్లె గ్రామానికి చెందిన జూపాక నరసింహులు, కనకవీరమ్మకు పన్నెండు మంది సంతానంలో సుభద్ర గారు పదకొండవ సంతానంగా 1964 అక్టోబర్ 30న జన్మించారు.

జూపాక సుభద్ర అక్కలు లచ్చక్క, రాజక్క, దుర్గక్క తమ్ముడు చెక్కరి, మూగన్న, జెన్ని, చంద్రశేఖర్, కిట్టి కుమార్ బ్రతుకుటయే కష్టమయ్యే రోజుల్లో వారి తల్లిదండ్రులు పూర్తిగా విద్యకు దూరమయ్యారు. అక్షర జ్ఞానం లేని వారు సుభద్ర గారి పుట్టినరోజు తేదీని కూడా మరిచిపోయారు.

జూపాక సుభద్ర గారి జననం గురించి వారి తల్లిని అడిగితే "పేత్ర మాస నాదు నిండు అమాస శుక్రవారం పుట్టిందని చెప్పింది. తండ్రిని అడిగితే నీవు పుట్టినాడు ఎవరో చచ్చిపోయినట్టు యాది బిడ్డ అన్నాడట ఎప్పుడు పుట్టిందో తేదీల్లో తెలియదు"(శ్యామల .2003: 237)అని శ్యామల 'నల్లపొద్దుల్లో' పేర్కొన్నారు. చదువు కోసం బడిలో చేరినప్పుడు సరి చూసుకొని ఏదో ఒక తేదీ రాశారు. 1964 అక్టోబరు 30 అని ఉంది అదే సర్టిఫికెట్ లో ఇప్పటికీ కొనసాగుతున్నది.

**1.3 జూపాక సుభద్ర – విద్యాభ్యాసం :**

జూపాక సుభద్ర మొదటి తరగతి నుండి పదవ తరగతి వరకు బెల్లంపల్లి లోని "మాగంటి రామచంద్రయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల"లో చదివారు. ఆనాటి కాలంలో ఆడపిల్లలకు చదువు అక్కర్లేదని సుభద్ర గారి పెద్దన్న చదువును పూర్తిగా మాన్పించాలనుకున్నాడు. కానీ వాళ్ల తండ్రి మన కుటుంబంలో చదువుకున్న వారు ఎవరూ లేరు. మన బ్రతుకులు సమాజంలో దుర్భరంగా మారాయి. నీవు సక్కంగా చదువుకొని మంచి కొలువు సంపాదించు బిడ్డ అని చిన్నప్పటి నుండి సుభద్రకు గారాబంగా చూసుకుంటూ చదువే ఆయుధం అనే ఆలోచనను సుభద్ర గారి మదిలో రగిల్చి గురుకుల సాంఘిక సంక్షేమ హాస్టల్లో చేర్చాడు. ఇంటర్మీడియట్ నుండి డిగ్రీ వరకు వరంగల్ సాంఘిక సంక్షేమ హాస్టల్లో తన విద్యను అనేక సమస్యలు వచ్చినప్పటికీ ధైర్యంగా ప్రతి సమస్యను ఎదుర్కొని అనేక విప్లవ భావాలను అలవర్చుకుంటూ డిగ్రీ విద్యను పూర్తి చేశారు. డిగ్రీ చదువుతున్న తరుణంలో హాస్టల్స్ లో జరిగిన అనేక పరిణామాలను ఎదుర్కొంటూ అక్కడి నుండి ఎం.ఏ. ఎంట్రెన్స్ రాసి కాకతీయ యూనివర్సిటీలో ఎం.ఏ తెలుగు కోర్సులో జాయిన్ అయ్యారు.

కాకతీయ యూనివర్సిటీలో ఎం.ఏ తెలుగు మరియు ఎం.ఫిల్ పట్టా కూడా అందుకున్నారు. తన విద్యాభ్యాస క్రమంలో అనేక సమస్యలు వచ్చినా కూడా వెనుకంజ వేయకుండా కుటుంబంతో పంచుకుంటే ఎక్కడ విద్యను మాన్పిస్తారో అని భయపడుతూ తనకు వచ్చిన స్కాలర్షిప్ తోనే పుస్తకాలు తీసుకుంటూ ఎంతో కసితో, ఓర్పుతో చదివి మెరిట్ స్కాలర్షిప్ కు సెలెక్ట్ అయ్యి తన విద్యాభ్యాసాన్ని కొనసాగించారు.

విద్యారంగంలోనే యూనివర్సిటీ విప్లవ భావాలను కలిగి ఉన్న జూపాక సుభద్ర గారు సమాజంపై ఆనాటికే అవగాహన ఏర్పరుచుకొని, సమాజంలో ప్రభుత్వ కొలువు ప్రాముఖ్యతను తెలుసుకొని ఆ దిశగా ముందుకు సాగారు.

## 1.4 ప్రవృత్తి :

జూపాక సుభద్ర గారు చిన్నప్పటి నుంచి ఎంతో ధైర్య సాహసాలతో ఉండేవారు. ప్రతి కార్యక్రమంలో ఎంతో చురుగ్గా పాల్గొనేవారు. చిన్నప్పటినుండి స్కూల్, కాలేజ్లో జరిగే కార్యక్రమాల్లో తనదైన శైలిని చూపిస్తూ అందరి ప్రశంసలు పొందేవారు.

సమాజంలో స్త్రీగా, దళిత స్త్రీగా ఉన్న సారూప్య భేదాలు అడ్డుగా ఉన్న అనేక ఎల్లలను దాటి అన్ని రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు స్థానాన్ని సంపాదించుకోవడమే కాక నేటి స్త్రీలకు స్ఫూర్తిగా నిలిచారు.

గర్భిణిగా, ఉద్యోగురాలిగా, సామాజిక బాధ్యత కలిగిన రచయిత్రిగా సామాజిక సేవకురాలిగా నిరంతరం స్త్రీ స్వేచ్ఛను ఆశిస్తూ ఎన్నో సేవలను అందిస్తున్నారు. సమాజంలో దళిత గిరిజన బహుజన అణగారిన వర్గాల పాలిట ఆశాజ్యోతి గా వారి సమస్యలను తన సమస్యగా భావించి నిరంతరం వాటినీ పరిష్కరించే మార్గాన్ని అనుసరిస్తున్నారు నేటికీ కూడా. అట్టడుగు స్థాయి వర్గాల వారికి అణగదొక్కే పాలకులకు తన కలంతో ఎంతో ఉత్కంఠ, ఆవేశ భరితమైన రచనా విధానాన్ని కథా రూపంలో, వ్యాస రూపంలో వారి సమస్యలను సమాజానికి తెలియజేయడానికి అనేక రకాలుగా ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. సుభద్ర గారు వారి సమస్యలను ప్రజల్లోకి ప్రభుత్వంలోకి సూటిగా సందిగ్ధం చేస్తున్నారు నేటికి.

## 1.5 వృత్తి :

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా గ్రూప్-2 పరీక్ష రాస్తే రెండు సంవత్సరాల తర్వాత 1988లో ఏ.ఎస్.ఓ.గా రాష్ట్ర సచివాలయంలో ఉద్యోగంలో చేరారు. ఉద్యోగ ప్రస్థానంలో అడుగడుగునా వివక్షలతో, అంతులేని ఆవేదను ఎదుర్కొన్నారు. ఇక్కడ ఉద్యోగంలో చేరగానే మనకు కులం పరంగా స్కాన్ చేస్తారని కులం అడ్డుగోడలు ఉద్యోగ

బాధ్యతల్లో కూడా నన్ను వెంటాడినాయని చెప్పుకొచ్చారు. 14 సంవత్సరాలు ఏ.ఎస్.ఓ.గా చాకిరి చేసి అడిషనల్ సెక్రెటరీగా ఆపై సెక్రటరీగా బాధ్యతలు నిర్వహించి, ఈ మధ్యకాలంలోనే పదవి విరమణ పొందారు.

### 1.6 వివాహం :

సామాజిక విద్యావేత్త బహుజన వర్గాల కోసం మరియు దళిత గిరిజన వర్గాల అభివృద్ధి కొరకు ప్రభుత్వంతో నిరంతరం కొట్లాడే కృపాకర్ మాదిగను జూపాక సుభద్ర గారు వివాహం చేసుకున్నారు. జూపాక సుభద్ర గారి ఆలోచన విధానాలకు మరియు కృపాకర్ గారి వ్యక్తిత్వ పటిమకు ఇద్దరు నిరంతరం సామాజిక న్యాయం కోసం పోరాడే వ్యక్తులు కనుక వారి అభిప్రాయాలు ఒకటైనాయి. ఆపైన వారు ఇరువురు వివాహ బంధంలోకి అడుగు పెట్టారు.

### 1.7 జూపాక సుభద్ర కవయిత్రి / రచయిత్రి గా :

జూపాక సుభద్ర గారికి చిన్నప్పటి నుంచి ప్రకృతిలో జరిగే ఏ అంశానైన నిశితంగా పరిశీలించే గుణం కలదు. ఆ పరిశీలన వలనే ఆమెకు అనేక అంశాలపై సాహిత్యం పై విప్లవ రచన విధానంపై మక్కువ నిండుగా ఏర్పడింది. తాను చూసిన విభిన్న సంఘటనలకు ప్రేరణ పొంది చిన్న చిన్న కవితలు రాసేవారు. అలా తన దృష్టిని పరిణితం చేసుకొని తనకంటూ ప్రత్యేక ప్రాపంచిక దృక్పథాన్ని ఏర్పరచుకోగలిగారు.

సమకాలీన సామాజిక జీవితాలపై అణగారిన వర్గాల సమస్యలపై స్పందించి హృదయ ఉదారతతో కవితలు రాయడం మొదలుపెట్టారు. తాను ఎదిగిన నిమ్నజాతుల జీవితాల నేపథ్యంలో ఉన్న సంక్లిష్టతలను గురించి వారు అనుభవించే సమస్యలను, దయనీయమైన వారి జీవితాలను చూస్తూ చలించిపోయి మరియు తనకు బాగా తెలిసిన జీవితాల గురించి చిత్రించడానికి కవిత్వాన్ని మరియు కథలను ఆయుధంగా చేసుకున్నారు.

దళిత బహుజన గిరిజన జాతుల అభివృద్ధి కొరకు నిరంతరం శ్రమిస్తూనే, వారి సమస్యలను కథారూపంలో, వ్యాస రూపంలో అనేక కార్యక్రమాల్లో ప్రసంగాలలో ప్రతి ఒక్కరికి తెలియపరుస్తూ వారికి కూడా సమాన హక్కులు ఈ సమాజంలో ఉండాలి , గౌరవ మర్యాదలు వారి పట్ల కలిగి ఉండాలి, అనే నిక్కచ్చితమైన ఆలోచనను, అభిప్రాయాలను తెలియచేస్తున్నారు.

పీడిత వర్గ ప్రజల కొరకు వారి శ్రేయస్సు కొరకు అనేక కార్యక్రమాలు చేస్తూ, వారి అభివృద్ధిని ఆకాంక్షను కోరుకుంటు దళిత జాతుల అభివృద్ధి కోసం దళిత సాంస్కృతిక జాగృతిని పరిరక్షించు కోవడానికి అవసరమైన సలహాలను, సూచనలను అందిస్తున్నారు.

దళిత వర్గాలలో మాదిగ కులానికి ఉన్న ప్రత్యేకతను తెలియపరుస్తూ వారి అభ్యున్నతి కొరకు నిరంతరం శ్రమించే ఉక్కు మహిళగా తన స్వరాన్ని గంభీరంగా సమాజానికి తెలుపుతున్నారు. సమాన హక్కుల కొరకు నిరంతరం పాటుపడుతున్నారు. అందరికీ విద్యా సమానంగా అందాలనే ఆకాంక్షతోనే ముందుకు సాగుతున్నారు.

సుభద్ర గారు ఎక్కువగా మానవ సమాజం చుట్టుప్రక్కల ఉన్న ప్రకృతి అందాలు చూసి పరవశించి, సమాజంలో కనిపించే అంశాలనే ఇతివృత్తాలుగా తీసుకొని కవితలు, కథలు రాశారు.

సమాజంలో అట్టడుగు స్థాయినుండి ఉన్నత స్థాయివరకు దళితులు అనుభవించే అరణ్యరోధనను, వారి సమస్యలను ఎప్పుడూ వారి గుడిసెలు కాలిపోవడానికి గల కారణాలను తెలుసుకోవడానికి కాలిపోయిన గుడిసెల స్థానాల్లో భవంతులు ఏర్పడక మళ్ళీ గుడిసె జీవితమే ఎందుకు అని వాపోతూ వారి బాధలను, సమస్యలను, వెట్టి చాకిరిని చేస్తూ దొరలకు బానిసలుగా బ్రతుకుతున్న వారిని చూసి చలించిపోయి సమాజంలో వివిధ వర్గాల వారు సుఖమయ జీవితాన్ని ఆస్వాదిస్తే కేవలం దళిత, గిరిజనులు, బలహీన వర్గాల ప్రజలు మాత్రమే ఎందుకు నానాటికి వెనుకబడి పోతున్నారనే కోణంలో తన ఆలోచన విధానాన్ని కొనసాగిస్తూ కథలు రాయడం మొదలుపెట్టారు. ప్రతి కథలోను దళితుల దీనావర్ణ స్థితిగతులను తెలియజేశారు.

జూపాక సుభద్ర గారు తెలంగాణ ప్రాంతానికి చెందిన వారు కాబట్టి తన కథల్లో స్పష్టంగా తెలంగాణ యాస, భాష మాండలికాలను కలుపుకొని కథా రచనా విధానాన్ని కొనసాగించారు. జూపాక సుభద్ర గారు బహుముఖ ప్రజ్ఞా కలవారు. అందుకనే పాటలు అద్భుతంగా పాడగలరు. బుర్రకథలు, హరికథలు, స్పష్టంగా చెప్పే వారు. చుట్టూ ఉన్న సమాజాన్ని చూసి అప్పుడప్పుడు ఏ చిన్న సంఘటన జరిగినా చూసి రాసుకొని తృప్తిపడి స్వాంతన పొందేవారు. ఇంటర్ చదువుతున్నప్పుడు రాసిన "స్నేహం"అనే కవిత మాత్రం మొదటిసారి కాలేజ్ సావనీర్ లో ప్రచురితమైంది.

### 1.8 జూపాక సుభద్ర – విప్లవ సంఘ సభ్యురాలిగా :

రచయిత్రి జూపాక సుభద్ర గారికి చిన్నప్పటి నుంచే ఏదైనా కొత్త విషయం నేర్చుకోవాలని ఆసక్తి ఎక్కువగా ఉండేది. ఆసక్తి తనను చదువులోనూ, పని పాటల్లోను, ఆటల్లోనూ ఉత్సాహంగా పాల్గొనేటట్టు చేసింది. సుభద్ర గారు ఇంటర్ చదువుతున్నప్పుడు (పి.డి.యస్.యు)అనే సంస్థలో "చదువు– పోరాటం" అనే నినాదం బాగా నచ్చి చేరారు. ఆ సంస్థల్లో అనేక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు.

ఒకసారి విశాఖపట్నంలో మహాసభలకు వెళ్లి, అక్కడ రైలు రోకోలో పాల్గొన్నారు. రైలు రోకో కారణంగా 11 రోజులు జైల్లో గడపవలసి వచ్చింది. అయినా ఆమె అధైర్య పడలేదు ఆ సమయంలో సుభద్ర గారికి విద్యార్థి సంఘం

నాయకులు, కార్యకర్తలు పరిచయం అయ్యారు. ఇప్పటికీ సుభద్ర గారు ఒక నాయకురాలిగా ఎన్నో మంచి పనులు చేస్తున్నారు.

ఈ నేపథ్యంలో జూపాక సుభద్ర గారు విప్లవ రాజకీయాలలో, విద్యార్థి సంఘం సభ్యురాలిగా పనిచేస్తూ, కొంత కాలానికి రాష్ట్ర కమిటీలో సభ్యురాలుగా సంవత్సర కాలం పని చేశారు.

**1.9 రచనలు :**

1. అయ్యయ్యో దమ్మక్క (కవితా సంకలనం– 2009)

2. రాయక్కమాన్యమ్ (కథా సంకలనం – 2014)

3. రిజర్వేషన్ బొగి (కథా సంకలనం – 2021)

4. చరిత్రల్ని చెరిగిపోస్తూ( సాహిత్య వ్యాసాలు– 2021)

5. నల్లరేగడి సాల్లు (మాదిగ ఉపకులాల స్త్రీల కథల సంపుటి– 2006)

6. సంగతి ( తమిళం నుండి తెలుగు అనువాదం)

7. కై తునకల దండేం (కవిత్వ సంకలనం– 2008)

8. చంద్రశ్రీ యాదిలో (రచనల సంకలనం– 2013)

**1.9.1. అయ్యయ్యో దమ్మక్క( కవితా సంకలనం 2009) :**

అయ్యయ్యో దమ్మక్క కవితా సంకలనంలో 30 కవితలు ఉన్నాయి. ఒక్కొక్క కవితది ఒక్కొక్క విభిన్న శైలి. వస్తువు కూడా ఒక్కొక్క అంశాన్ని వివరిస్తుంది. "ప్రతి కవితలో ఆర్తి, ఆవేదన, ఆత్మగౌరవం, ధిక్కారం, స్పష్టత, సూటిదనం, సృజన శీలత, బాధ్యత జూపాక సుభద్ర గారి కలం నుండి మట్టిపూల పరిమళమై జాలువారుతున్నాయి. ( సుభద్ర: అయ్యయ్యో దమ్మక్క2009: 57)

రచయిత్రి జూపాక సుభద్ర గారి కవితలను మనసుపెట్టి చదివితే మనల్ని ఆలోచింపచేస్తాయి. పేదల మట్టి జీవితాలు, చితికిపోయిన బతుకులు మన కళ్ళకు కట్టినట్లు చూపిస్తున్నారు. తెలంగాణ గూడెం జీవితాలు, సమస్యలు, నుడికారాలు,

జాతీయాలు, అపూర్వమైన పదసంపద సుభద్ర గారి కవితల్లో కోకొల్లలు. వీటిని చదివితే కనుమరుగవుతున్న పల్లెలు మన కళ్ళ ముందు మెదులుతాయి. వాన తాకిన మట్టి ఎంత సుహాసన వస్తుందో అవి మన మనస్సుకు అంత ఆనందాన్ని కల్గిస్తాయి.

### 1.9.2. రాయక్క మాన్యమ్ ( కథా సంకలనం –2014, – దండోరా ప్రచురణలు) :

జూపాక సుభద్ర గారు తెలంగాణ సాంస్కృతిక పర్యావరణంలోని సామాజిక, వైయుక్తిక సంఘర్షణలను, సహకారాలను, గాయపడిన మానవీయతలను తన కథల్లో అద్భుతంగా చిత్రించారు.

ముఖ్యంగా రాయక్క మాన్యమ్ కథా సంకలనంలో తెలంగాణ దళిత స్త్రీల శ్రమ జీవితాలను, అణిచివేతల పై వారి ప్రతిఘటనలను, న్యాయం, సహోదరత్వం సమానత్వాల కోసం వారు చేస్తున్న పోరాటాలను జీవంతో నడుస్తున్న బొమ్మలుగా రచయిత్రి ఈ కథల్లో స్పష్టంగా తెలియపరిచారు. రాయక్కమాన్యమ్ కతలను పరిశీలించినట్లయితే సమాజం దళిత మహిళల శ్రమను ఏ విధంగా దోచుకుంటుందో గ్రామీణ ప్రాంతాలలో దళిత గుడిసెలలో దళిత వాడలలో మహిళల దుస్థితిని, వారు ఎదుర్కొనే పరిస్థితులను వివక్షతను భూస్వాములు, పెత్తందారులు, పటేలు సామ్రాజ్యంలో వారు ఏ విధంగా అసువులు బారుతున్నారో ఈ కథలో రచయిత్రి వివరించడం జరిగింది.

అక్షరానికి ఆమడ దూరంలో ఉన్న వారి పరిస్థితులను సంఘంలో వారు కులం పరంగా వివక్షతను ఎలా ఎదుర్కొంటున్నారో అనే పరిస్థితులను ఉద్యోగ, వ్యాపార పలు రంగాల్లో వారు రాణించినప్పటికీ ఈ సమాజం దళితుల పట్ల ప్రవర్తిస్తున్న వైనాన్ని తమ కథల్లో స్పష్టంగా రచయిత్రి తెలియపరిచారు.

రచయిత్రి జూపాక సుభద్ర గారి రాయక్క మాన్యమ్ కతలు వైవిధ్యంగా ఉన్నాయి. సమాజంలో అల్లిన అనేక అణిచివేతలు, వివక్షతలు, సంతోషాలు, దుఃఖాలు అవమానాలు, నిరసనలు, అనుభవాల నుంచే ఈ రాయక్కమాన్యమ్ కతలు వెలువడినాయని మనం స్పష్టంగా గమనించవచ్చు.

రాయక్క మాన్యమ్ ప్రతి కథలో కూడా దళిత మహిళ జీవన చిత్రణ, ఈ సమాజంలో ఎంత దుర్భరంగా ఉన్నదో ఆ మహిళల శ్రమను మేధస్సును ఈ సమాజం ఏ విధంగా తమ వైపు మలుచుకుంటుందో, వెట్టి చాకిరి, బానిస బ్రతుకు ఆమెను బలి పశువులుగా చిత్రించిన ఈ సమాజాన్ని తమ కథల ద్వారా చాలా క్లుప్తంగా రచయిత్రి ఆ మహిళా స్థితిగతులను తెలియజేశారు. రాయక్కమాన్యమ్ కతల్లో దళిత మహిళల శ్రమదోపిడిని నాటి వ్యవస్థలోని అరాచకాలు, ఆకలి హింసలు, కుల వివక్షతలు, అంటరానితనం దళిత మహిళల పై ఏవిధంగా ఉన్నదో ఈ కథల్లో స్పష్టంగా గమనించవచ్చు.

తరాలు మారిన అంతరాలు చెరగని సమకాలీన సామాజిక వ్యవస్థకు దర్పణం పట్టే కథ సంపుటి రాయక్కమాన్యమ్ కతలు, ఆధునిక సమాజంలో దళిత మహిళ ఎదుర్కొంటున్న వివక్షను అడుగడుగునా అనుభవించిన రోదనను, ఆవేశాన్ని, ఆక్రోసాన్ని, దుఃఖాన్ని, సమస్యల్ని ఈ కథల్లో మనం గమనించవచ్చు.

17 కతలు ఉన్న ఈ సంపుటిలో ప్రతి కథ దేనికదే ప్రత్యేకం. సాధారణంగా దళిత స్త్రీ నిత్య శ్రామికురాలు. ఆమె జీవనయానం ముళ్లబాట కాకున్నా పూల బాట మాత్రం కాదు అని ఈ కథల ద్వారా మనం తెలుసుకోవచ్చు. దళిత స్త్రీ అనేక సంవత్సరాల కాలం నుండి నేటి కాలం వరకు ఇంటా, బయట ఎదుర్కొంటున్న అనేక సమస్యలను గ్రామీణ స్థాయి నుండి పట్టణ మరియు ఇతరత్ర ప్రాంతాల్లో కూడా వారు ఏ విధమైన సమస్యలను ఎదుర్కొంటున్నారో స్పష్టంగా ఈ కథల్లో తెలుసుకోవచ్చు.

రాయక్క మాన్యమ్ కతల్లో స్పష్టంగా అంటరానితనం, వర్ణవ్యవస్థ, సామాజిక రుగ్మత, రాజకీయంగా బలైన దళిత మహిళల దుస్థితిని తెలియజేశారు. దళిత మహిళల ఆచార సాంప్రదాయాలు సంస్కృతులు వీటిపై పైవర్గాల ఆధిపత్యం, సమకాలీన సామాజిక వ్యవస్థలో బలవంతులకు, బలహీనులకు స్పష్టమైన తేడాను చూపించారు. దళిత మహిళా చైతన్యం, మాదిగ ఆశ్రిత కులాలైన డక్కలి వారి జీవన విధానం, దళితుల ఆహారపు అలవాట్లపై ఈ సమాజం చూపించిన తీరుతెన్నులు అవమానాలు పలు విషయాలను తెలియజేశారు. పుట్టుకతో దివ్యాంగురాలైన మహిళ యొక్క ఆత్మవిశ్వాసం, తరతరాలుగా తీవ్ర అణచివేతకు గురై విద్యకు, విజ్ఞానానికి దూరమైన దళితులు విద్య అందిపుచ్చుకోవడానికి సోషల్ వెల్ఫేర్ హాస్టల్ రూపంలో అవకాశం వస్తే అక్కడ జరిగిన పరిస్థితులు స్థితిగతులు మరియు తెలంగాణ దళిత స్త్రీల యాస, భాష, వేషధారణ వంటి విషయాలు, దళిత విద్యార్థి కనీసం పెన్ను కొనుక్కోలేని దీనస్థితి వారి పేదరికం, కార్పోరేట్ ఆసుపత్రి యజమాన్యం దళిత మహిళ శ్రమను ధన రూపంలో ఏ విధంగా తీసుకున్నదో పలు విషయాలను ఈ కథల్లో తెలియజేశారు. మరియు తీవ్రమైన ఆదర్శ వివాహం అనే ముసుగులో దగాపడ్డ చేరచబడ్డ, చివరికి మరణించిన దళిత స్త్రీ గుండె ఘోషను మరియు దళితుల జీవితాల్లోని ఆటుపోటులను వెల్లడిస్తూ కథ సాగిన విధానం మరియు కుటుంబ నేపథ్యంలో వారు ఇంటి యజమానిని కోల్పోయినప్పుడు అనుభవించే అరణ్య రోదనను, ఆకలి మంటలను ఇలా అనేక విషయాలను రచయిత్రి రాయక్కమాన్యమ్ 17 కతల్లో స్పష్టంగా సమాజానికి పరిచయం చేశారు.

### 1.9.3. రిజర్వేషన్ బొగి( కథా సంకలనం– 2021):

రిజర్వేషన్ బొగి కథ సంకలనంను నవతెలంగాణ పబ్లికేషన్స్ ద్వారా 2021 మార్చి నాడు ప్రచురించి పాఠకులకు అందించారు.

రిజర్వేషన్ బొగికథ సంకలనంలో ప్రధానంగా 15 కథలు ఉన్నాయి. ఆగ్రహంతో మాట్లాడిన ఆవేదనతో మాట్లాడిన నిజాన్ని నిర్భయంగా కుండబద్దలు కొట్టినట్టుగా మాట్లాడడం కొందరికే సాధ్యమవుతుంది. అటువంటి

గొంతులో జూపాకసుభద్ర గారు ప్రధానంగా ముందుంటారు. ఈ కథల్లో నాటి నుండి నేటివరకు దళిత వాడల ప్రజల వెట్టి చాకిరిలో వేలవేండ్ల కింద దించిన తల ఒంగిపోయి, శ్రమతో కృంగిపోయి, గౌరవమో రాజపూజ్యమో ఒకటుంటుందని వెరగకనే కోటానుకోట్ల దళిత తల్లుల జీవితం ముగిసిపోయింది. వారి పేరుకు ఒక విలువ, గుర్తింపు, గౌరవం లేకనే చరిత్ర పై పై మెరుగుల అబద్ధాలను నెత్తుకొని తిరుగుతుందని పలు విషయాలను కూలంకషంగా దళితుల ఆవేదనను తెలియపరుస్తున్నారు.

ఈ కథల్లో జూపాక సుభద్ర గారు మనకు అనేక పాత్రల్ని పరిచయం చేశారు అనేక రూపాల్లో వివక్షతను మోస్తున్న ఈ పాత్రలో జీవితాల్లోని వాస్తవాలను మన కళ్ళ ముందుకు తెస్తూ పొరలు పొరలుగా విస్తరించి ఉన్న అణచివేతని పితృస్వామ్య క్రూరత్వాన్ని తెలియపరిచారు. జూపాక సుభద్ర గారి కథలు దళిత సాంస్కృతిక జీవనాన్ని ప్రతిబింబించడంతో పాటు దళితుల ప్రాధాన్యత ను  ఈ కథల ద్వారా తెలిపారు. చదువు సంస్కృతి చరిత్ర ఆత్మగౌరవముల ప్రాధాన్యతను గుర్తించాలని ఈ కథలో పాత్రల ద్వారా మనకు అర్థమవుతుంది.

దళిత మహిళల ఆత్మగౌరవాలను వారి సమస్యలను వారు అనుభవించే వివక్షతను వారిని వెంటాడే పేదరికాన్ని వారి అమాయకత్వాన్ని పై వర్గాల వారు తమకు అనుకూలంగా మలుచుకొని వారిపై చేసే ప్రత్యక్ష దాడులను చాలా స్పష్టంగా తెలియజేశారు. నేటికీ ఆధునిక ప్రపంచంలో కూడా సగటు గౌరవ మర్యాదలు దక్కకుండా జీవనం కొనసాగిస్తున్న మాదిగ స్త్రీల ఆవేదనను తెలియపరిచారు.

### 1.9.4. చరిత్రల్ని చెరిగిపోస్తూ ( సాహిత్య వ్యాసాలు– 2021):

జూపాక సుభద్ర గారు రాసిన అనేక వ్యాసాలను సేకరించి వాటిని ఒకచోటకు తీసుకొచ్చి చరిత్రల్ని చెరిగిపోస్తూ అనే పేరుతో సమకాలీన, సామాజిక, సాహిత్య వ్యాసాలుగా భూమి బుక్ ట్రస్ట్ ద్వారా పాఠకులకు అందించడం జరిగింది. ఇందులో సుమారు 36 వ్యాసాలు ఉన్నాయి.

నిర్భయం, నిస్సంకోచం, నిర్మొహమాటం,మాట పదును, ముక్కుసూటి తనం, నిక్కచ్చితనం ఈ వ్యాసాల బలం.

తెలంగాణ ప్రాంత దళిత మహిళ అందులోనూ ప్రత్యేకంగా మాదిగ స్త్రీల దుర్భరమైన జీవితాలను చూసిన రచయిత్రి జూపాక సుభద్ర తమ చరిత్రల్ని బయట సమాజానికి తెలియజేయాలనే ఉద్దేశంతో తమ అస్తిత్వాలను కాపాడు కోవాలనే ఉద్దేశంతోనూ పలు సందర్భాలుగా అనేక వ్యాసాలు రాశారు.

ఇవే కాకుండా ఇంకా వందలాది కవితలు, కథలు, సాహిత్య, సామాజిక రాజకీయ వ్యాసాలు, పుస్తక సమీక్షలు, ఇంటర్వ్యూలు, నివేదికలు, పాటలు మొదలైన వాటిలో ప్రవేశించి తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు.

నమస్తే తెలంగాణ, మన తెలంగాణ, ఆంధ్రజ్యోతి, ఆంధ్రప్రభ వార్త, సాక్షి, సూర్య, నవ్య, విపుల, భూమిక, నడుస్తున్న చరిత్ర మొదలైన దిన, వార, మాస కాల పత్రికల్లో రచనలు అచ్చు అయినాయి.

### 1.9.5. కాలిక రచనలు :

భూమిక స్త్రీవాద మాసపత్రికలో 2007 నుండి 2019 వరకు "మాక్క ముక్కు పుల్ల గిన్నె పోయింది" అనే శీర్షికతో అణగారిన సామాజిక వర్గాల కులాల దళిత జీవుల గురించి, ప్రత్యేకంగా దళిత స్త్రీల సమస్యలపై, అన్యాయాలను, ఆక్రమాలను సమర్థవంతంగా అందులో పొందుపరిచారు.

మాక్క ముక్కు పుల్ల గిన్నె పోయింది అనే శీర్షికతో రచించిన వ్యాసాలు అన్నియు పుస్తక రూపంలో తేవడానికి కృషి జరుగుతుంది.మరికొన్ని రోజుల్లో పాటకులకు అందుతుంది.

### 1.10. సంపాదకత్వం:

చంద్రశ్రీ యాదిలో–( రచనల సంకలనం 2015)

### 1.10.1. సహా సంపాదకత్వం:

1. నల్లరేగడి సాల్లు – మాదిగ ఉపకులాల స్త్రీల కథల సంపుటి– 2006

2. కై తునకల దండెం – మాదిగ కవిత్వ సంకలనం – 2008

3. కమ్యూనిజం కోస్తా వాదమా – వ్యాస సంకలనం – 2008

ఉద్యోగ క్రాంతి దళిత వాయిస్ మాస పత్రికల్లో సంపాదక వర్గ సభ్యురాలిగా పనిచేశారు.

### 1.11. అనువాదం:

రచయిత్రి జూపాక సుభద్ర గారు ఇతర భాషల రచనలను తెలుగులోకి అనువదించారు. తమిళ రచయిత్రి 'బామ రాసిన నవల 'సంగది'ని ఇంగ్లీష్ నుండి తెలుగులోకి 'సంగతి'గా అనువదించారు. ఈ నవలను హైదరాబాద్ బుక్ ట్రస్ట్ వారు ప్రచురించారు.

రచయిత్రి జూపాక సుభద్ర గారు తెలంగాణలో దళిత మహిళల వికాసానికి ఎంతో పాటు పడుతున్న వ్యక్తుల్లో ప్రధానంగా స్త్రీలలో ముఖ్యురాలు. దళిత మహిళ అక్షర జ్ఞానం కలిగి ఉండాలని, వారికంటూ సరైన ప్రాతినిధ్యం, సాధికారత, సమాజంలో గౌరవం కావాలని తెలంగాణ సాంస్కృతిక వికాస, వ్యాసరచయిత్రిగా అనేక ప్రక్రియలో సుభద్ర గారు రచనలు గావించారు. తెలంగాణ ప్రాంతాల్లో దళితవాడల్లో ఉండే బాధలను, రైతుల కష్టాలను, స్త్రీల ఆగచాట్లను

కళ్ళకు కట్టినట్లు చూపించారు. కాలమిస్టుగా, గేయ రచయిత్రిగా ,అనువాదకురాలిగా, పరిశోధకురాలిగా, అధ్యాపకురాలిగా, సామాజిక కార్యకర్తగా సుభద్ర గారు బహుముఖ ప్రజ్ఞాశాలి. ప్రతి రంగంలో తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్నారు.

తెలంగాణ ప్రభుత్వంలో మరియు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ప్రభుత్వ ఉద్యోగిని గా బాధ్యతలు నిర్వర్తిస్తూ స్త్రీల మనోభావాలను వివిధ ప్రాంతాలలోని స్త్రీలు కోరుకునే విధానాలను ప్రత్యేకంగా మాదిగ స్త్రీల అభ్యున్నతి కొరకు అనేక సంక్షేమ కార్యక్రమాలు, ఉపన్యాసా లలో పాల్గొని వారిలో చైతన్యం రావాలని ఆకాంక్షించారు.

రాష్ట్ర ప్రభుత్వ సచివాలయంలో మహిళా ఉద్యోగుల సంక్షేమ సంఘాన్ని స్థాపించారు. మరియు సహ ఉద్యోగస్తులతో కలిసి మహిళా సంక్షేమం కొరకు ఎన్నో జీ.వో.లను సాధించారు. తన సేవలను గుర్తించి ప్రభుత్వం నుంచి మరియు అనేక సంస్థల నుంచి జూపాక సుభద్ర గారు ఎన్నో సత్కారాలు, పురస్కారాలు, అవార్డులు అందుకున్నారు.

### 1.12. పత్ర సమర్పణ:

సమాజంపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉన్న సుభద్ర గారు విశ్వవిద్యాలయం మరియు యు.జి.సి. జాతీయ సెమినార్లలో సాహిత్య సామాజిక అంశాలపై అనేక పరిశోధక పత్రాలు సమర్పించారు.

### 1.13. అవార్డులు :

1. మైత్రేయ కళా సమితి, సంగారెడ్డి కథ అవార్డు – 2006
2. డా.సుశీలా నారాయణరెడ్డి ట్రస్ట్ అవార్డు – 2007
3. వి. ఆర్. సాహిత్య ట్రస్ట్ కళ అవార్డు
4. జి.వి.ఆర్. కల్చరల్ ఫౌండేషన్ కథ అవార్డు–2007
5. రంజని – కుందుర్తి వారి ఉత్తమ వక్త అవార్డు
6. తెలంగాణ మహిళా శక్తి అవార్డు – 2015
7. సామాన్య కిరణ్ అవార్డు ఫౌండేషన్ అవార్డు
8. ఏ.పీ. అధికార భాషా సంఘం అవార్డు – 2007
9. అమృతలత – అపురూప అవార్డు – 2015

10. లాడ్లీ మీడియా స్పెషల్ జ్యూరీ అవార్డు – 2016

(ఇంటర్నేషనల్)

11. ఈశ్వరి బాయి మెమోరియల్ అవార్డు – 2018

12. వెంకట సుబ్బు అవార్డు – 2018

13. కాళోజీ అవార్డు – 2018

14. కళా సృజన అవార్డు – 2019

15. పద్మశ్రీ సూలగిత్తి నరసవ్వ స్మారక అవార్డు – 2019

16. తెలుగు యూనివర్సిటీ ఉత్తమ గ్రంథ రచయిత్రి అవార్డు – 2019

**1.14. పురస్కారాలు :**

1. ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం పురస్కారం – 2007

2. వంశీ ఆంధ్రప్రభ కవితల పోటీ ప్రథమ బహుమతి – 2007

3. దామోదరం సంజీవయ్య సాహితీ పురస్కారం – 2013

4. నోముల ట్రస్ట్, నల్లగొండ వారి కథా పురస్కారం – 2013

5. దళిత మిత్ర ధనాజీరావు ఘుడిజ్కర్ ట్రస్ట్ మహారాష్ట్ర వారి సమాజ్ భూషణ్ పురస్కారం – 2013

6. సోమనాథ్ సామాజిక శోధన పురస్కారం – 2014

7. కీ.శే.శ్రీమతి నందివాడ శ్యామల సహృదయ సాహితీ పురస్కారం – 2014

8. రంగినేని ఎల్లమ్మ సాహిత్య పురస్కారం – 2015

9. సచివాలయ చేతన కవితల పోటీ ప్రథమ బహుమతి

10. రాయక్కమాన్యమ్ కతలకు చేతన పురస్కారం

11. తెలంగాణ తెలుగు యూనివర్సిటీ సాహిత్య ప్రతిభ పురస్కారం – 2016

12. తెలుగు విశ్వవిద్యాలయం ఉత్తమకవయిత్రి పురస్కారం – 2019

13. సాహితీ మాణిక్యం పురస్కారం – 2021

**1.15. వ్యవస్థాపనలు :**

1. ఆంధ్రప్రదేశ్ సచివాలయ మహిళా సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలు – 1991

2. మట్టి పూలు (ఎస్సీ. ఎస్టీ. బీసీ. మైనార్టీ) రచయిత్రుల వేదిక వ్యవస్థాపక నాయకురాలు – 2008

3. తెలంగాణ సచివాలయ ఉద్యోగినుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలు

4. తెలంగాణ మహిళ జే.ఏ.సీ నాయకురాలు.

**1.16. మహాసభలు :**

జూపాక సుభద్ర గారు కొన్ని తరాలుగా స్త్రీలపై జరుగుతున్న దాడులను ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా చూస్తూ చలించిపోయి వారి మనస్సులోని సంఘర్షణలను, వాటిని పురికొల్పిన పరిస్థితులను సమాజానికి పలు సందర్భాలలో తెలియజేయడానికి అనేక సభలు, ఉపన్యాసాలు, మహాసభలకు వెళ్లడం జరిగింది. ముఖ్యంగా దళిత స్త్రీల సాధికార హక్కుల కోసం ఎన్నో ఉద్యమాల్లో, సభల్లో పత్ర సమర్పణ గావించారు. వారి స్వరాన్ని తెలియపరిచారు.

1. మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఆహ్వానంపై 2002లో భోపాల్ లో జరిగిన నేషనల్ దళిత కాన్ఫరెన్స్ లో ఆమోదించిన 'భోపాల్ డిక్లరేషన్ కమిటీ' లో ఏకైక దళిత మహిళా సభ్యురాలు.

2. 2006లో కలకత్తాలో జరిగిన నేషనల్ ఉమెన్స్ కాన్ఫరెన్స్ లోనూ పాల్గొన్నారు.

3. 2004లో ముంబైలో జరిగిన ఏషియా సోషల్ ఫోరం వరల్డ్ క్యాంపెయిన్ లోను పాల్గొన్నారు.

4. అఖిలభారత కన్నడ దళిత సాహిత్య ఉత్సవం, బెల్గాం కర్ణాటక – 2012

5. అఖిల భారత దళిత రచయిత్రుల సభ,పాండిచ్చేరి – 2012

6. దళిత మహిళల సాహిత్యం పై కేరళ యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ – 2005

7. ఆస్ట్రేలియాలోని మెల్బోర్న్ లో గల మోనాష్ యూనివర్సిటీ లో 2016లో జరిగిన అంతర్జాతీయ సాహిత్య సభల్లోనూ పాల్గొన్నారు.

8. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్డ్ స్టేజెస్ సిమ్లా లో జరిగిన జాతీయ సెమినార్ – 2007 లో ప్రతినిధిగా పాల్గొన్నారు.

9. 2014లో గౌహతిలో జరిగిన ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఉమెన్స్ స్టడీస్ మహిళల విద్యపై నిర్వహించిన 14వ జాతీయ మహాసభల్లో ప్రతినిధిగా పాల్గొన్నారు.

10. తెలంగాణ సచివాలయంలో ఘనంగా జరిగిన బతుకమ్మ ఉత్సవాలకు నిర్వాహకురాలుగా పనిచేశారు.

**1.17. ప్రశంసలు :**

జూపాక సుభద్ర గారి కథలు సమకాలీన సమాజంలో వాస్తవంగా తెలంగాణ గ్రామీణ స్థాయిలో దళిత వాడలలో దాగి ఉన్న పరిస్థితులను, ఆ దళిత మహిళలు ఏ విధమైన సమస్యలను ఎదుర్కొంటున్నారో తమ అస్తిత్వాలను నిలుపుట కొరకు దళిత బహుజనులు చేస్తున్న శ్రమను గురించి రాయక్కమాన్యమ్ కతల ద్వారా సమాజానికి తెలియచేశారు.

ఈ రాయక్కమాన్యమ్ కతల సంపుటిని 2014 మే 12న హైదరాబాదులోని బషీర్ బగ్ ప్రెస్ క్లబ్ లో జోగిని వ్యవస్థ నిర్మూలన ఉద్యమ నాయకురాలు ఆజమ్మ పుస్తకాన్ని ఆవిష్కరించారు.

పుస్తక ఆవిష్కరణకు అధ్యక్షత వహించిన ఆచార్య పులికొండ సుబ్బాచారి గారు మాట్లాడుతూ తెలంగాణ మట్టి మనుషుల సంస్కృతిక సౌందర్యం, యాస, భాషల పరిమళాలను రచయిత్రి సుభద్ర గారు మన ముందు ఉంచారన్నారు. (హోమం ప్రచురణలు సంచిక పూట:04) ఈ కథల సంపుటిని చదివిన వారిలో ప్రముఖంగా... ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు, డా.షాజహాన, గంధం విజయలక్ష్మి, జ్వలిత, జాజుల గౌరీ, గుండె డప్పు కనకయ్య, డా. జీ.వీ రత్నాకర్ దండోరా ప్రచురణ నిర్వాహకులు మొదలైన వాళ్లు చాలా బాగున్నాయని అభినందించారు.

ఈ విధంగా మొదటి అధ్యాయంలో జూపాక సుభద్ర గారి జీవిత విశేషాలను తెలియజేసే ప్రయత్నం చేశాను. ముందు అధ్యాయంలో జూపాక సుభద్ర గారి కథల్లో వస్తువును గురించి చెప్పే ప్రయత్నం చేస్తాను.

## అధ్యాయం –2

## రాయక్క మాన్యమ్ కతలు – వస్తు విశ్లేషణ.

ఈ అధ్యాయంలో వస్తువును నిర్వహించి, దాని లక్షణాలను తెలిపి జూపాకసుభద్ర కథల్లో కనిపించే వస్తువైవిధ్యాన్ని పరిశీలించాను.

### 2.1 వస్తువు :

వస్తువుకి నిఘంటువులలో ఉన్న అర్థాలను పరిశీలించి చూస్తే 'వస్తువు' అనే పదానికి శబ్ధరత్నాకరంలో పదార్థం, బందము అనే అర్థాలు ఉన్నాయి. (సీతారామచార్యులు, బహుజనపల్లి.శబ్ధరత్నాకరం పుట:977)

ఆంగ్లంలో Content అంటారు. ఈ Content అనే పదానికి బ్రౌన్య ఇంగ్లీషు–తెలుగు నిఘంటువులో తృప్తి పొందిన, సంతుష్టి పొంది, సమ్మతించిన, ఒప్పిన, అంగీకారము అనే అర్థాలు కనిపిస్తున్నాయి. (బ్రౌన్య ఇంగ్లీషు – తెలుగు నిఘంటువు:పుట:219)

జి.ఎన్.రెడ్డి పర్యాయపద నిఘంటువులో 'వస్తువు' అనే పదానికి ఉరుము, క్రయ్యము , క్రేయము, దిను(సు)(స్సు), పదము,పదార్థము, ప్రతి అనే అర్థాలు ఉన్నాయి. అలాగే తెలుగు అకాడమీ వాళ్లు ప్రచురించిన తెలుగు – తెలుగు నిఘంటువులో'వస్తువు'అనే పదానికి పదార్థం, ఇతివృత్తం, కథాంశం, విషయం అనే అర్థాలు కనిపిస్తాయి. శంకర్ నారాయణ తెలుగు –ఇంగ్లీషు నిఘంటువులో'వస్తువు' కు Any really existing or abiding substance or essence, a thing, an object, an article, substance, commodity, matter, material, essence; essential property; the main plot or subject of a poem or play (dialectic). (శంకర్ నారాయణ తెలుగు ఇంగ్లీష్ నిఘంటువు:పుట:522) నిఘంటువు లో ఇచ్చిన అర్థాలను బట్టి Content అంటే విషయం, వస్తువు, ఇతివృత్తం అనే పర్యాయపదాలుగా ప్రస్తుతం వ్యవహారంలో ఉన్నట్లు కనిపిస్తున్నాయి.

### 2.2 వస్తువు – నిర్వచనాలు :

కవి గాని, రచయిత గాని చెప్పే ప్రధాన విషయాన్ని 'వస్తువు' అంటారు. 'మనిషి, మానవ సంబంధాలు, సామాజిక జీవితం దానిలోని సమస్త వైరుధ్యాలు వీటన్నిటి యొక్క కళాత్మక ప్రతిఫలనం సాహిత్యంలో వస్తువు అవుతుంది. అంటే మనుషులు, వారి మధ్య సంబంధాలు, అనురాగాలు, ఆప్యాయతలు, ద్వేషాలు సమాజంలో సమస్త అంశాలు, ప్రపంచంలో చలించే చెట్లు, నదులు, పర్వతాలు, భూమి, ఆకాశం ఇవన్నీ వస్తువులవుతాయి.

సాహిత్యంలో వస్తువు గూర్చి ఇచ్చిన కొన్ని నిర్వచనాలు..

1. త్రిపురనేని మధుసూదనరావు "సాహిత్యంలో వ్యక్తం అయ్యే ప్రధాన భాగాన్ని 'వస్తువు' అనవచ్చు. రచయిత సాహిత్యంలో వివరించిన ఆశయాన్ని వస్తువుగా చెప్పవచ్చు.

(మధుసూదన రావు, త్రిపురనేని.సాహిత్యంలో– వస్తుశిల్ప.1997:పూట:11)

2. పోరంకి దక్షిణామూర్తి"నిగూఢ బీజస్థితి నుంచి వెలికి వచ్చిన విషయాంకురం కథావస్తువు" అని వస్తువు గురించి వివరించారు. (దక్షిణామూర్తి,పోరంకి.కథానిక స్వరూప స్వభావాలు.1988:పుట:239)

3. పింగళి లక్ష్మీకాంతం సాహిత్యంలో వస్తువు గురించి ఇలా పేర్కొన్నారు."ఒకానొక దృగ్విషయంలో ప్రత్యేకంగా నియమబద్ధంగా ఉన్న మూలకాల, క్రమ విధానాల మొత్తమే వస్తువు. మనిషి మానవ సంబంధాలు, సామాజిక జీవనం, దానిలోని సమస్త వైరుధ్యాలు వీటన్నింటి యొక్క కళాత్మక ప్రతిఫలనం సాహిత్యంలో వస్తువు." (లక్ష్మీకాంతం, పింగళి. సాహిత్య శిల్పా సమీక్ష పుట: 39)

4. "కథా వస్తువు రచయిత జీవితంలో నుంచి కానీ లేదా రచయితకు తెలిసిన ఇతరుల జీవితంలో నుంచి కానీ పుట్టవచ్చు"అని వెంకటసుబ్బయ్య వస్తువు గురించి తెలిపారు. (వెంకటసుబ్బయ్య, వల్లంపాటి. కథాశిల్పం.1985:పుట:21) సూక్ష్మంగా చెప్పాలంటే రచన దేనిమీద ప్రధానంగా దృష్టి సాగించి నిర్మాణం చేస్తామో అది వస్తువుని నిర్వచించుకోవచ్చు.

### 2.3. వస్తువు – లక్షణాలు:

వస్తువుకు నిర్వచనాలతోపాటు దాన్ని పూర్తిగా అర్థం చేసుకోవడానికి కొన్ని లక్షణాలు కూడా ఉన్నాయి. రచయిత సాహిత్యంలో ఏ వస్తువునైతే ప్రధానంగా చేసుకొని రచన సాగిస్తాడో అదే ఆ కథలో వస్తువు అవుతుంది. కథలో అభివ్యక్తమయ్యే వస్తువు లక్షణాలు

1. ఒక భావనను తీసుకోవటం ప్రధానం. దీన్ని కొంతమంది ఇతివృత్తం అంటారు.

2. తీసుకున్న భావన లౌకిక, అలౌకికమైన దానిలో ఏదైనా కావచ్చు.

3. వస్తువు కళాత్మకత పొందటానికి ఆధారమవటం.

4. కవి చెప్పదలుచుకున్న ఆశయం ఉండటం.

5. కవి చెప్పదలుచుకున్న ఆశయం అనేక భావనలతో చెప్పగలగటం.

6. ఒకే భావన తీసుకున్న కవికి, కవికి మధ్య భేదం కనిపిస్తుంది.

7. చలన శీలమై కాలంతో పాటు కొత్త కొత్త వస్తువులు తయారవుతుండటం.

8. వస్తువుని రూపం, రూపాన్ని వస్తువు అధిగమించేస్థితి కవి అభివ్యక్తిని బట్టి కలుగుతుంది.

9. వస్తువు, రూపంతో కలిసి ఉంటుంది. వీటి మధ్య వైరుధ్యం లక్షణమై పరస్పర విరుద్ధమైన రెండు విడదీయరానివిగా ఉంటాయి.

10. వస్తువు సరిగ్గా వ్యక్తం కావాలంటే సరైన రూపం ఉంటేనే సాధ్యమవుతుంది.

(శరత్ జ్యోత్స్నా రాణి, ఎస్. స్వాతంత్ర్యనంతర తెలుగు కవిత–వస్తువు,రూపం, శిల్పం.2005:పుట:25)

పై నిర్వచనాలను, లక్షణాలను పరిశీలించినప్పుడు కవి చెప్పవలసిన అంశాన్ని పాఠకుడికి అందించేది వస్తువు అవుతుంది. అది కథ, నవల, నాటకం వంటి ప్రక్రియలో ఒక ఆవృతిలో వివిధ సన్నివేశాలతో వర్ణితమవుతుంది.

పై నిర్వచనాలన్నీ పరిశీలించిన తర్వాత వస్తువు అనగా రచయిత చెప్పదలుచుకున్న విషయాన్ని వస్తువుగా చెప్పవచ్చు.

సాహిత్యంలో వస్తువుని వాటి లక్షణాలను పరిశీలించిన తర్వాత రచయిత్రి జూపాక సుభద్ర కథల్లో వివిధ సన్నివేశాల్లో వ్యక్తమయ్యే భావాలను బట్టి వస్తువులు గుర్తించి సమన్వయించే ప్రయత్నం చేస్తాను.

### 2.4 జూపాక సుభద్ర కతలు– వస్తువు

రచయిత్రి జూపాక సుభద్ర గారు సుమారుగా 17 కతలు రచించారు. ఆ కతలు వివిధ పత్రికల్లోనూ, కథా సంకలనాల్లోనూ మొదట ప్రచురితమయ్యాయి. తర్వాత కథలను అన్నింటినీ కలిపి "రాయకమాన్యమ్ దళిత మహిళల కతలు"అనే పేరుతో కథా సంపుటిగా ముద్రించారు. కథలో ఉన్న వస్తువును సంక్షిప్తంగా పరిచయం చేసే ప్రయత్నం చేస్తాను.

#### 2.4.1. "బల్లెనే దోస్తు వూల్లె గాదు" కథ వస్తు విశ్లేషణ:

**ఇతివృత్తం:**

ఈ కథలో ప్రధానంగా రచయిత్రి నాటి సమాజంలోని దళిత మహిళలు ఎదుర్కొన్న కులవివక్ష అంటరానితనం వంటి విషయాలను తెలియజేస్తూ మధురమైన స్నేహ బంధానికి సైతం కులం గోడలు ఏ విధంగా అడ్డుపడినాయో అనే

విషయాన్ని స్పష్టంగా తెలియజేశారు. కథలో ప్రధాన పాత్రలుగా సువర్ణ శ్రీలత అనే ఇద్దరు అమ్మాయిలు ఉంటారు. శ్రీలత దళిత వర్గానికి చెందిన అమ్మాయి అలాగే సువర్ణ పై సామాజిక వర్గానికి చెందిన అమ్మాయి వాళ్ళిద్దరూ చిన్నప్పటినుండి హైస్కూల్ విద్య వరకు కలిసి చదువుకుంటారు. ఒకరోజు స్కూల్లో ఆగస్టు15న జరిగే స్వాతంత్ర వేడుకల్లో అందరూ పాల్గొంటారని మనం కూడా ఆరోజు వేడుకల్లో పాల్గొని కొత్త బట్టలు వేసుకోరావాలని మాట్లాడుకుంటారు కానీ శ్రీలత అనే అమ్మాయి చాలా పేదరాలు. శ్రీలత సువర్ణతో నాకు కొత్త బట్టలు లేవని చెబితే సువర్ణ నాకున్న రెండు జతల బట్టలల్లో నీకు ఒకజత ఇస్తా అంటుంది. అప్పుడు శ్రీలత వద్దు ఒకసారి నీ చేయి పట్టుకుంటేనే మీ అమ్మ బాగా తిట్టిందని నీ బట్టలు వేసుకున్నానని తెలిస్తే ఇంకా తిట్టి కొడుతుందని చెప్పినా కూడా ఏం కాదు మాఅమ్మ చూడకుండా నేను దాచేస్తానని చెప్పి ఇస్తుంది.

మరుసటి రోజు వారు స్కూల్లో జరిగే స్వాతంత్ర వేడుకల్లో పాల్గొని ఇంటికి వచ్చేస్తారు. శ్రీలత సువర్ణకు బట్టలు ఇచ్చేస్తుంది. ఆ బట్టలను సువర్ణ తన బ్యాగులో పెట్టుకొని ఇంటికి వెళ్లి పోతుంది. అప్పుడే పక్కింటి గౌండ్ల భూమక్క వచ్చి కొవురక్క ఒక పెన్ను ఉంటే ఇవ్వండని అడగగా బ్యాగులో నుండి పెన్ను తీస్తుంటే అందులో మాసిపోయిన బట్టలు కనిపిస్తాయి. సువర్ణ వచ్చిన తర్వాత అడుగుదామని పెన్ను ఇస్తుంది అప్పుడే వచ్చిన సువర్ణతో నీ బట్టలు ఎవరికి ఇచ్చావని గట్టిగా అడిగేసరికి తన స్నేహితురాలు శ్రీలతకు ఇచ్చాను అమ్మ అంటుంది. అప్పుడు సువర్ణ తల్లి కోపంతో "నీకేంబుట్టిందే.. మదర్సోదు ముండా గా మాదిగోల్ల పిల్లకిచ్చి మల్ల దేచ్చుడేందే .. ఆ బట్టలు మళ్లీ నువ్వు వేసుకుంటావా"(బల్లెనే దోస్తు వూల్లె గాదు కథ:పుట:15) అని సువర్ణను బాగా తిడుతుంది. సువర్ణ తన స్నేహితురాలికిస్తే ఏమవుతుందని చెప్తే దోస్తు గీస్తూ అంతా బల్లెనే వుల్లేగాదు అని చెప్పి ఆ బట్టలను ముట్టుకున్నానని చేతులు కడిగి ఇంట్లో గ్యాస్ నూనె తీసుకువచ్చి ఆ బట్టలకు నిప్పు పెడుతుంది ఇంతటితో కథ ముగుస్తుంది.

**విశ్లేషణ:**

రచయిత్రి జూపాక సుభద్ర గారు నాటి సమాజంలో దళిత మహిళలు ఏ విధమైన అవమానాలను, కులవివక్షను, అంటరానితనాన్ని ఎదుర్కొన్నారో ఈ కథలో స్పష్టంగా తెలియజేశారు. కులవివక్ష అనేది దళిత మహిళలు పురుషులతో పాటు వారి బిడ్డలపై కూడా ఏ విధంగా ఉన్నదో వివిధ సామాజిక వర్గాల వారిచే వారు ఎటువంటి సూటిపోటి మాటలను ఎదుర్కొన్నారో కథలో మనం గమనించవచ్చు. నాటి సమాజంలో మొదటి తరం దళిత మహిళలు అనేక అవమానాలను ఎదుర్కొంటూ జీవనం కొనసాగించారు. తర్వాత తరంలో కూడా వారి పిల్లలను కులవివక్ష వెంటాడిందని కథ ద్వారా మనకు అవగతం అవుతుంది. శ్రీలతకు తన మనసులో "ఎరువు సొమ్ము పరువు సెటైతదని"(బల్లెనే దోస్తు వూల్లెగాదు:కథ:పుట:14) అనుకున్నప్పటికీ జరిగిన విషయాన్ని తెలుసుకొని బాధపడుతుంది. స్నేహబంధం కేవలం స్కూల్లో మాత్రమే ఉండాలి గ్రామంలో వచ్చిన తర్వాత ఎవరికి వారే తీరుగా ఉండి నడుచుకోవాలని ఉద్దేశంతో సువర్ణ తల్లి ప్రవర్తించిన తీరును గమనించవచ్చు ఎందుకంటే గ్రామస్థాయిలో వారి పిల్లలు బలహీనవర్గల పిల్లలతో కలిసిమెలిసి ఉంటే

కులం తక్కువ వారి పిల్లలతో ఉన్నారేంటనే భావన కలిగి తమ స్థాయి ఎక్కడ దిగజారి పోతుందని అనుకునే మనుషులు ఈ సమాజంలో అనేకమంది నేటికీ కూడా ఉన్నారు. ఇందులో ప్రధానంగా సువర్ణపై సామాజిక వర్గానికి చెందిన అమ్మాయి అయినప్పటికీ ఆమె మనసులో ఎలాంటి కల్మషం లేకుండా తన స్నేహితురాలికి సహాయం చేయాలని మంచిమానవత హృదయంతో ఆమె స్పందించి బట్టలు ఇస్తుంది. ఆ పసి హృదయాలను అర్థం చేసుకోకుండా సువర్ణ తల్లి బట్టలు వేసుకుంటేనే గ్యాస్ నూనెతో కాల్చి బట్టలను ముట్టుకున్నానని చేతులు కడుక్కొని ఆమెలో దాగిన కులవివక్షను వ్యక్తపరుస్తుంది. ఇలా ఈ ఆధునిక సమాజంలో కూడా దళిత మహిళలు అనేక చోట్ల పలు సందర్భాలలో ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. వాస్తవానికి బట్టలకు కాదు నిప్పు పెట్టడం అక్కడ కులం అనే భావనను నిప్పు పెట్టాలని రచయిత్రి చాలా స్పష్టంగా కథ ద్వారా సమాజానికి తెలియజేశారు.

### 2.4.2 షానిలబడాలె కథ – వస్తు విశ్లేషణ:

**ఇతివృత్తం**

ఈ కథలో ప్రధాన పాత్ర సాంబలక్ష్మి అనే ఒక దళిత మహిళ. ఆమె జీవితంలో తొలిసారిగా రాజకీయంగా ఎదుర్కొన్న మానసిక సంఘర్షణలను అనుభవాలను సమస్యలను నాటి భూస్వామ్య దొరలకు దళితులకు మధ్య జరిగిన సంఘర్షణను ప్రధాన ఇతివృత్తంగా కథలో పేర్కొనడం జరిగింది.

సాంబలక్ష్మి అనే దళిత మహిళను కాటారం మండల ప్రజలందరూ కలిసి ప్రెసిడెంట్ గా ఎన్నుకుంటారు. గ్రామంలోని భూస్వామ్య దొరలు సాంబలక్ష్మినీ ప్రెసిడెంట్ గా గెలిపించడానికి ముఖ్య కారణం ఆమెను కోవర్టుగా చేసుకుని రాజకీయంగా, ఆర్థికంగా తమ పరపతిని పెంచుకొని లబ్ధి పొందాలని ఉద్దేశంతో ఆమెను ఎన్నుకుంటారు. సాంబలక్ష్మికి అక్షర జ్ఞానం లేదు. తన చిన్నప్పటినుండి తమ సామాజిక వర్గ ప్రజలకు రాజకీయాలు విద్యా వ్యవస్థ పై సమాజంపై ఎక్కువ అవగాహన లేదు ఎందుకంటే వారు నిరంతరం శ్రమనే నమ్ముకొని బ్రతికేవారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత తన భర్త కొమురయ్యతో తన మనసులో కలిగే మానసిక స్థితిగతులను భయాలను తెలియజేస్తుంది. మండల ఆఫీస్ కు వెళ్లి మరుసటి రోజు బాధ్యతలను తీసుకోవాలని తెలంగాణ పార్టీ వారు చెప్పి వెళ్తారు. అప్పటికే భయపడుతున్న సాంబలక్ష్మికి ఆఫీసుకు వెళ్లి ఏం చేయాలి, ఎలా వెళ్లాలి అధికారుల ముందు ఎలా ఉండాలి అని తన మనసులో ఎన్నో ప్రశ్నలు మొదలవుతాయి. తన మానసిక స్థితిని భర్తతో తెలియజేస్తే ధైర్యంగా ఉండాలి అందరి ముందు మాట్లాడాలి అని ధైర్యాన్ని కల్పిస్తాడు. మరుసటి రోజు సాంబలక్ష్మి మండల్ ఆఫీస్ కు వెళ్లటానికి సిద్ధమవుతుంది. ఆ ఊరి దొరకారులో అందరూ కూర్చొని మండల ఆఫీసుకు వెళ్తారు. అప్పుడు ఆ కారులో కూర్చున్న సాంబలక్ష్మిని వాళ్లు చూసే చూపులకు సిగ్గుతో తలదించుకుంటుంది. మండల ఆఫీసులో ఆమెను చూసి అధికారులు నవ్వుకుంటారు ఎందుకంటే ఆమె వేషాధారణ చీర కట్టుకొని గోచి పెట్టుకొని ఉంటుంది. అధికారులు సాంబలక్ష్మి తో ప్రమాణం చేయించి బాధ్యతలను ఆమెకు చెప్తూ

సంతకాన్ని తీసుకుంటారు. అక్కడి నుండి తన భర్త కొమురయ్యతో కలిసి ఇంటికి వస్తుంది. ఇంటికి రాగానే సాంబలక్ష్మి తన భర్తతో "లందతోల్లు తినే జాతికి నెయ్యన్నం ఏం రుసి"(షానిలబడాలె కథ:పుట:18) అన్నట్టుగా మంది చూసే చూపులకు చావు బుద్ధి అయిందని చెప్తే భర్త కొమరయ్య నిదానంగా ఆమె ఆవేశాన్ని బాధను మానసిక స్థితిగతులను అర్థం చేసుకొని ధైర్యాన్ని కలిగిస్తాడు ఇంతటితో ఈ కథ ముగుస్తుంది.

**విశ్లేషణ:**

కథలో ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలల్లోని దళిత మహిళలు రాజకీయాలలో మొదటిసారిగా వచ్చిన తర్వాత ఎటువంటి మానసిక సంఘర్షణలను ఆనాడు ఎలా ఎదుర్కొన్నారో సాంబలక్ష్మి పాత్ర ద్వారా రచయిత్రి తెలియజేసే ప్రయత్నం చేశారు. ఈ కథకు ప్రధానంగా షా నిలబడాలే అనే పేరును పెట్టడానికి గల కారణం ఎన్నో సంవత్సరాల నుండి దళిత మహిళలు అనాదిగా తమ జీవనశైలిలో మాసిపోయిన బట్టలు గోచి కట్టుకొని ఉండటం, చెప్పులు వేసుకోకుండా దొరల ముందు నిలబడటం వంటి పరిస్థితులను నాటి నాగరికతను వీడనాడి ఇప్పటికైనా స్వేచ్ఛగా స్వతంత్రంగా అందంగా ఉండాలనే భావనతో రచయిత్రి ఆ పేరును పెట్టడం జరిగింది. దళిత మహిళ సాంబలక్ష్మి తమ కుటుంబంలో మొదటితరం మహిళగా రాజకీయాల్లోకి వస్తుంది. రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత ఆమె పడిన మానసిక సంఘర్షణ ఎలా ఉన్నదో కథలో స్పష్టంగా మనం చూడవచ్చు. కథలో పై సామాజిక వర్గానికి క్రిందివర్గాల ప్రజలకు ఎలాంటి సమానత్వం నాటి కాలంలో ఉన్నదో వారు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఏ విధంగా ఉన్నారో అనే విషయాలను మనం గమనించవచ్చు. పై సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు రాజకీయాలను అడ్డుగా పెట్టి తమకు లబ్ధి చేకూర్చుకునే వ్యక్తులను ఎన్నుకొని ఇంకా అభివృద్ధి చెందుతున్నారు కానీ దళితులను అభివృద్ధి పంథం వైపు రానివ్వకుండా చేసే పరిస్థితులను కథలో గ్రహించవచ్చు.

ఆనాటి సమాజంలో దళితులు ఎదుర్కొన్న ప్రధాన సమస్యల్లో ఎక్కువగా కులవివక్షతో పాటు విద్యా వ్యవస్థ పై వారికి పట్టులేకపోవడం వంటి విషయాలను తెలుసుకొని రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా వారిని ఎదగకుండా చేసిన దొరల తీరును రచయిత్రి తెలియజేశారు. నాటి వ్యవస్థలో దళిత మహిళలు చెప్పులు వేసుకోవడానికి, చీర కట్టుకొని దొరల ముందు నిలబడటానికి ఎంత భయభ్రాంతులకు గురవుతున్న విషయాలను కథ ద్వారా స్పష్టంగా తెలుసుకోవచ్చు. తొలిసారిగా ఎన్నికల్లో ఎన్నుకోబడిన తర్వాత ఆమె మానసిక సంఘర్షణ స్థితి వర్ణనాతీతం. ఎందుకంటే నిత్యం శ్రమనే నమ్ముకుని రాజకీయంగా ఓటు వేయడం తప్ప ప్రత్యక్ష రాజకీయాల్లో రాని వారి పరిస్థితిలను కథ ద్వారా గ్రహించవచ్చు. ఎందుకంటే కొన్ని తరాలుగా నిత్యం శ్రమపైనే ఆధారపడి బ్రతికే జీవితాలవి. నేటికీ కూడా దళిత మహిళలు పలు సందర్భాలలో ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొనే పరిస్థితులను మనం గమనించవచ్చు.

### 2.4.3. దేవిపోతల కారటి:

**ఇతివృత్తం:**

ఈ కథలో రచయిత్రి తన స్వీయానుభవాలను తెలియజేస్తూ నాటి కుటుంబవ్యవస్థలో జరిగే పరిణామాలను ప్రేమ బాంధవ్యాల గురించి కాలానుక్రమ జీవనశైలిలో సంభవించే ఆటుపోటులను ప్రధానంగా తెలియజేసే ప్రయత్నం చేశారు.

కథలో ప్రధాన పాత్ర సమ్మక్క. వారి కుటుంబంలో అన్నదమ్ములు అక్కచెల్లెళ్లు అందరూ కలిసి పన్నెండు మంది సోదరి సోదరులు ఉంటారు. అందులో చిన్న చెల్లి బాగా చదివి ఉద్యోగరీత్యా పట్నంలో భర్త పిల్లలతో కలిసి ఉంటుంది. దసరా పండుగ వస్తుందని చెల్లి భర్త బిడ్డలు అందరూ కలిసి పండుగనాడు ఇంటికి రావాలని సమ్మక్క ఉత్తరం రాస్తుంది. వాళ్ల నాన్నగారు బ్రతికున్నప్పుడు పండుగను అందరూ కలిసి ఒకచోట చాలా సంబరంగా జరుపుకునే వాళ్ళమని ఇప్పుడూ అందరూ పెళ్లిళ్లు చేసుకుని వెళ్లిపోయారని నాన్న మరణించిన తర్వాత పండుగను కలిసి చేసుకోలేదని ఈసారి పండుగకు మీరు తప్పనిసరిగా రావాలని ఉత్తరంలో పేర్కొంటుంది. అలాగే గ్రామంలో జరిగే విషయాలను తెలియజేస్తూ బ్రతుకుతెరువు కోసంచేసే వ్యవసాయ పనులు ఏమీ బాగోలేదని పంటంతా నష్టం వచ్చిందని కనీసం తిండిగింజలు కూడా ఈసారి వచ్చేటట్టుగా లేవని తమ దీనస్థితిగతులను ఉత్తరంలో పేర్కొంటుంది. అలా చెప్తూ "సెల్లే! గా పొద్దు నువ్వు తల్కాయ మెత్త తీసుకునేదానికి రాగడి మన్ను పంపమని జేసినావుగాని, మీకు గీ మన్నెందుకు సెల్లే? అన్ని షాంపూలు సబ్బులచ్చే గీ మన్ను నెవలు కాన్తంద్రు"(దేవిపోతల కారటి కథ:పుట:24) అని నేటి కాలంలో విపరీతంగా పంటపొలాలకు మందులు వాడకం ద్వారా భూసారమంతా కలిసితమైంది అందుకే పంపలేదు అనే విషయాన్ని తెలియజేస్తుంది. ఇంకా మన కుటుంబ సభ్యులు ఎవరు కూడా పండుగనాడు రావట్లేదని గ్రామీణ స్థాయిలో అంతా కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని మనం వెళ్లివాళ్లకు భారంగా అవ్వకూడదని నువ్వు కూడా ఇలా ఆలోచించకుండా రావాలని ఎంతో దయాప్రాప్త హృదయంతో తన భావాలను పంచుకుంటుంది. అ ఉత్తరాన్ని చదువుతూ తన చిన్ననాటి జ్ఞాపకాలను స్వయంగా తనఅక్క సమ్మక్కదగ్గర ఉన్నట్టుగా అన్నదమ్ములు అందరూ కలిసి పండుగ జరుపుతున్నట్లుగా అనిపించి చాలా సంబర సంతోషాలతో కళ్ళల్లో నీళ్ళు సుడులుగా తిరగి ఏదిఏమైనా ఈ పండుగకు సమ్మక్క ఇంటికి పోవాలని ఆశతో భర్త బిడ్డలను తీసుకోని పట్నం నుండి పల్లెటూరికి పయనం అవుతుంది.ఇంతటితో ఈ కథ ముగుస్తుంది.

**విశ్లేషణ:**

కథలో ప్రధానంగా సమాజంలో అంతరించిపోతున్న మానవవిలువలు గురించి ప్రపంచీకరణ ప్రభావం మనసులపై ఏ విధంగా ఉన్నదో రచయిత్రి స్పష్టంగా తెలియజేశారు. కుటుంబంలో అందరూ కలిసిమెలిసి జరుపుకునే పండుగ యొక్క వైశిష్యాన్ని తెలుపుతూ నేటి ఆధునిక సమాజంలో సెల్ ఫోన్ ప్రపంచమంతటా విస్తరించి నాటి సమాజంలో అత్యంత ప్రభావంతంగా పనిచేసిన ఉత్తర ప్రత్యుత్తరాల వ్యవస్థను నేడు ఏ విధంగా దెబ్బతీసిందో మనం గమనించవచ్చు.

రచయిత్రి ఆ ఉత్తరాన్ని చదువుతూ చిన్నతనంలో వారు పండగనాడు పాడుకునే బతుకమ్మ పాటలు,కోలాటం ఆటలు,కాముని పాటలు,పెండ్లి పాటలు మరియు పోచమ్మ కథలు,ఎల్లమ్మ కథలు,బీరన్న కథలు,మల్లన్న కథలు తదితర విషయాలను గుర్తు తెచ్చుకుంటూ నేటి సమాజంలో అవన్నీ కనుమరుగయ్యాయి. అనే విషయాన్ని గుర్తుచేస్తుంది. గ్రామీణ ప్రాంతాలలో చిన్నప్పుడు తలంటుకోవడానికి రేగడిమట్టినీ వాడుతారు తద్వారా జుట్టంతా నల్లగా నిగనిగలాడుతుందనే విషయాన్ని తెలియజేస్తూ నాటి రేగడిమట్టి యొక్క గొప్పతనాన్ని నేటి సమాజానికి తెలియజేసే ప్రయత్నం చేశారు. పండగపూట నాడు గ్రామాలలో ఆడిపాడే చిందు సంస్కృతి సాంప్రదాయాలను, గంగిరెద్దు కోలాటం ఆటలను గుర్తుచేస్తూ నేటి సమాజంలో పండుగ వాతావరణం నాడు అవి కనుమరుగయ్యాయని అందరూ సినిమా ప్రపంచంలోకి వెళ్తున్నారని నాటి సంస్కృతి, సాంప్రదాయాలను విస్మరిస్తున్నారని అనే విషయాలు తెలియజేసే ప్రయత్నం చేశారు. ఆధునిక ప్రపంచంలో మనిషి దినదినాభివృద్ధి చెందుతూ తమ ఆస్తిత్వాలను, నైతిక విలువలను విస్మరిస్తూ పూర్వపు సాంప్రదాయాలను కోసమేరగా అవలంబిస్తున్న తీరు తెన్నులను రచయిత్రి సమాజానికి తెలియజేసే ప్రయత్నం చేశారు.

### 2.4.4. షెవ్వా.. నెత్తురు :

**ఇతివృత్తం:**

ఈ కథంతా కూడా వరంగల్ టౌన్ లో ఉన్న బాలసముద్రం బాలికల హాస్టల్లో వార్డెన్ కు బాలికలకు మధ్య జరిగిన సంఘర్షణలను తెలియజేస్తుంది. ఒకరోజు హాస్టల్ ప్రాంగణంలో అందరూ గుంపులు గుంపులుగా విద్యార్థులు హాస్టల్లో పనిచేసే వర్కర్స్ అందరూ కలిసి ఎవరికో ప్రమాదం జరిగినట్టుగా చూస్తారు. అక్కడ హాస్టల్ బాత్రూంలో నెత్తురు కనిపిస్తుంది. అదిచూసి వర్కర్లు ఎవరికో ఒక అమ్మాయికి గర్భం వచ్చిందని వాళ్లే ఇలాంటి పని చేశారని అనుకోని వార్డెన్ కు ఫిర్యాదు చేస్తారు. ఆ హాస్టల్ వార్డెన్ మహాకోపిష్టి. వెంటనే హాస్టల్లో ఉన్న విద్యార్థులందరినీ పిలిచి ఆ నెత్తురుకు ఎవరూ కారణం చెప్పండి అని గట్టిగా అడుగుతుంది. విద్యార్థులు మాకు తెలియదని చెప్పినా కూడా వినకుండా అందరిని పక్కనే ఉన్న నర్సింగ్ హోమ్ హాస్పటల్ కి తీసుకెళ్లి రేపు ఉదయం పరీక్ష చేయించండని వర్కర్లతో చెప్పి వెళ్లిపోతుంది. మరుసటి రోజు విద్యార్థులందరూ వెళ్లడానికి సిద్ధమవుతారు కానీ ఒక అమ్మాయి నేను రానని వర్కర్లతో చెబుతుంది. ఆ విషయాన్ని వర్కర్లు వార్డెన్ కు చెబితే వెంటనే అమ్మాయిని తీసుకురండని చెప్తే వర్కర్లు అమ్మాయిని పిలుచుకొని వస్తారు. అప్పుడు ఆఫీసులో అందరిముందు ఆ విద్యార్థి నేను హాస్పిటల్ కూ వచ్చి టెస్ట్ చేయించుకోనని చెప్తుంది. అప్పుడు వార్డెన్ అమ్మాయి దగ్గరకు వచ్చి "ఓ తమరా చూడ్డానికి నంగనాచి తీరే ఉండి చేసేవి ఇంత కార్యాలు అన్నమాట"(షెవ్వా ....నెత్తురు కథ:పుట:33) అని ఆమెపై కోపంగా వ్యంగంగా అంటుంది. దానికి ఆ విద్యార్థి మేడం నేను రానంటే రాను మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి అనిచెప్పి వెళ్ళిపోతుంది. అప్పుడు వార్డెన్ నీ సంగతి రేపు చెప్తా అని మిగతా అమ్మాయిలను

హాస్పటల్ కు తీసుకెళ్లండని చెప్పి వెళ్ళిపోతుంది. రాత్రంతా హాస్టల్లో విద్యార్థులందరూ రేపు నిన్ను వార్డెన్ బయటికి పంపించేస్తుందని ఎన్నో భయానక మాటలను వార్డెన్ కోపాన్ని ఆమెతో పంచుకుంటారు. మరుసటి రోజు ఉదయం హాస్టల్ ప్రాంగణంలో ఉన్న బోరింగ్ దగ్గర కుక్కకు దెబ్బ తగిలి నెత్తురుతో ఉంటుంది. అప్పుడు వర్కర్లు కుక్క చేసిన పనికి అమ్మాయిలకు ఎంత గోస పెట్టినామని అనుకోని బాధపడతారు. ఆ మాటలు విన్న విద్యార్థికి ఎంతో సంతోషం కలిగి ఇక నా చదువుకి ఎలాంటి ఆటంకాలు లేవనీ అనుకుంటుంది ఇంతటితో కథ ముగుస్తుంది.

**విశ్లేషణ**:

రచయిత్రి ఈ కథలో కూడా తన స్వీయానుభవాలను తెలియజేస్తూ చిన్నప్పుడు వారు ఎదుర్కొన్న సమస్యలను నాటి ప్రభుత్వ హాస్టల్స్ పనితీరును తెలియజేసే ప్రయత్నం చేశారు. ఈ బాలికల హాస్టల్లోఎక్కువ భాగం దళిత బహుజన గిరిజన అమ్మాయిలు ఉండి విద్యను అభ్యసించేవారు. తరతరాలుగా తీవ్ర అణచివేతకు గురవుతు విద్యకు, విజ్ఞానానికి దూరం చేయబడ్డ వారు దళితసామాజిక వర్గీయులు. నాలుగు అక్షరాలు నేర్చుకుందామన్న తపనతో బడిలో చేరే వారికి ప్రభుత్వం నిర్వహించే సోషల్ వెల్ఫేర్ హాస్టల్ ఒకింత ఊరటైతే అందులో పని చేసే అధికారుల నిర్లక్ష్య వైఖరి ఏ విధంగా ఉన్నదో రచయిత్రి తెలియజేసే ప్రయత్నం చేశారు. గ్రామానికి దూరంగా నెలకొన్న పాఠశాలలో విద్యను అభ్యసించడానికి వసతి కోసం ప్రభుత్వ హాస్టల్లో ఉండే విద్యార్థులకు ఎదురయ్యే అమానవీయ స్థితిగతులను, నాటి ప్రభుత్వ హాస్టల్లో ఉండే తీరును తెలియజేస్తూ " వెంటిలేషన్లు లేని చిన్నచిన్న పంది గుడిసెలసొంటి గదులు, సాలీసాలని టాయిలెట్లు, రోజు నీళ్ల కోసం, బాత్రూం కోసం, అన్నం కోసం జరిగే కొట్లాటలను తెలిపే ప్రయత్నం చేశారు. బాగా ఉన్నతంగా చదువుకోవాలని ఉద్దేశంతో హాస్టల్లో సీటు సంపాదిస్తే అక్కడ వార్డెన్ అవలంబించిన తీరు జరిగిన విషయాన్ని పూర్తిగా తెలుసుకోకుండా అమ్మాయిల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన విధానం తద్వారా అమ్మాయిలు ఎదుర్కొన్న మానసిక సంఘర్షణను తెలిపే ప్రయత్నం చేశారు. వార్డెన్ వారిపట్ల ఒకానొక సందర్భంలో "నెయ్యన్నం దినే కుక్క అంటే అది లంద తోళ్ళకాడి కురికిందంట"(షెవ్వా ....నెత్తురు కథ: పుట:30) అని విద్యార్థులను కులం పరంగా దూషించిన తీరును గమనించవచ్చు. ఇలా నేటికి కూడా అనేక ప్రభుత్వ హాస్టల్లో దళిత బహుజన గిరిజన కుటుంబాలకు చెందిన అనేకమంది విద్యార్థులు వార్డెన్ రూపంలో సమస్యలను ఎదుర్కొనే సందర్భాలను మనం చూస్తున్నాం.

ప్రభుత్వ హాస్టల్లో చదివే విద్యార్థుల పట్లశ్రద్ధ తీసుకున్నప్పటికీ పలుచోట్ల భయానక సంఘటనలు నేటి సమాజంలో కనిపిస్తున్నాయి. ఆ విద్యార్థులను ఉద్దేశించి వార్డెన్ "గొడ్డుకారాలక్కూడా గతిలేని బతుకుల్నించొచ్చి యిక్కడ కూరలకు డిమాండ్ చేస్తారు. కూరల్దిన్న మొకలైతె బాగుండు. గవర్నమెంట్ సొమ్ము బాగా అచ్చొచ్చింది"(షెవ్వా ....నెత్తురు కథ:పుట:31) అని ఆ విద్యార్థులను తనకిష్టం వచ్చినట్లుగా తిట్టిన తీరును రచయిత్రి తెలియజేసే ప్రయత్నం చేశారు. వార్డెన్ అయిన ఆమె ఒక స్త్రీగా మరిచి అంతమంది విద్యార్థులు మానసిక స్థితిగతులను దెబ్బతీసే ప్రయత్నం చేశారు. విద్యార్థుల పట్ల మానవత్వాన్ని చూపించి తన బిడ్డల వలె చూసుకోవాల్సిన వార్డెన్ ఎంత కర్కశంగా ప్రవర్తించిందో కథ ద్వారా మనం

తెలుసుకోవచ్చు. ఆనాటి అధ్వాన పరిస్థితులను అనుభవించిన రచయిత్రి నాటి సమాజంలోని క్రింది కులాల అమ్మాయిలు ఎదుర్కొన్న అవమానకరమైన పరిస్థితులను తెలియజేసే ప్రయత్నం చేశారు.

## 2.4.5. మా అయ్య :

**ఇతివృత్తం:**

ఈ కథలో ప్రధానంగా వరంగల్ పట్టణానికి దగ్గరలో ఉన్న దామరంచపల్లె గ్రామానికి చెందిన ఒక దళిత కుటుంబం యొక్క జీవనస్థితిగతులను, కుటుంబ పరిస్థితులను తెలియజేశారు. రచయిత్రి తన స్వీయానుభావంతో తన జీవితంలో తమ కుటుంబంలో వాళ్ళ నాన్నగారు మరణించిన తర్వాత ఎదుర్కొన్న సమస్యలను వారి ఆచార సంప్రదాయాలను చనిపోయిన తర్వాత కర్మకాండ విధానాలను తెలియజేశారు. వాళ్లది ఉమ్మడి కుటుంబం చిన్నప్పటినుండి శ్రమనే ఆయుధంగా చేసుకొని వాళ్ళ నాన్నగారు కొంతమేరకు వ్యవసాయ భూములను సంపాదిస్తాడు. కాలక్రమంలో బ్రతకటమే కష్టంగా ఉండి తమ భూములను కోల్పోతాడు. కొంత భూమిని భూస్వాములు ఆక్రమించుకుంటారు. తనుకు కలిగిన సంతానంలోని పిల్లలందరికీ పెళ్లిళ్లు చేసి ఎవరి ఇంటికి వాళ్ళను పంపించేస్తాడు. అతనికి వృద్ధాప్య ఛాయలు దగ్గర వస్తున్న కూడా పండుగనాడు అందరిని ఇంటికి పిలిచి పండగ వాతావరణాన్ని ఆస్వాదిస్తాడు కొన్ని రోజులకు ఆయన మరణిస్తాడు. ఆ విషయాన్ని తన తమ్ముడు ఉద్యోగరీత్యా హైదరాబాదు నగరంలో ఉంటున్న తమ చెల్లికి ఫోన్ ద్వారా తెలియజేస్తే వెంటనే నగరం నుండి గ్రామానికి వచ్చేసరికి వాళ్ళ నాన్నగారిని ఖననం చేసేస్తారు. అప్పుడు చివరి చూపు కూడా నేను చూడలేదని తమ అక్కలు అన్నలతో చెప్పుకుంటూ వాళ్ల నాన్నగారిని గుర్తు తెచ్చుకొని బాగా ఏడుస్తుంది. ఇంటి దగ్గర ఉన్న బంధువులు వాళ్ళ నాన్నగారి గురించి చాలా గొప్పగా చెప్పుకుంటారు చిన్నప్పుడు అతను చేసిన కష్టం పెద్దయిన తర్వాత కష్టసుఖాలను మాట్లాడుకుని అక్కడినుండి వెళ్ళిపోతారు. తర్వాత జరిగే కార్యక్రమాలను వాళ్ళు మాట్లాడుకొని పెద్దకర్మ నాడు అందరూ వచ్చి మీ అయ్యకు తునకల కూరంటే చాలా ఇష్టం అదివండి బొంద కాడికి వెళ్లి కల్లుకుండ, చుట్ట, అగ్గిపెట్టె, తంగేడుపూలు, గునుగుపూలు పెట్టిన తర్వాత దండం పెట్టుకొని వచ్చేస్తారు ఇంటిదగ్గర అందరూ మరోసారి శోకాలు తీసుకొని ఎవరి ఇంటికి వారు వెళ్ళిపోతారు ఇంతటితో కథ ముగిస్తుంది.

**విశ్లేషణ:**

ఈ కథలో రచయిత్రి సామాన్య దళిత శ్రామిక కుటుంబాలలో జరుగుతున్న అనేక ఆందోళనకరమైన సమస్యలను వివరించారు. దళిత గుడిసెలలో వారు అనుభవించే సమస్యలను జీవన స్థితిగతులను, కుటుంబం పెద్దదిక్కుని కోల్పోయిన తర్వాత ఏర్పడే పరిస్థితులను తెలియపరచారు. దళితులు భూస్వామ్య వ్యక్తులకు బానిసలుగా జీతం ఉండి వారి

కుటుంబాన్ని నడపాల్సిన రోజులవి. ఎందుకంటే నాటి చరిత్ర నుండి నేటి వరకు దళితులు భూస్వాములుగ ఎక్కడాలేరని కేవలం దళితులే కాకుండా అట్టడుగు వర్గాల ప్రజలు గిరిజనులు ఆదివాసులు కూడా భూస్వాములుగా ఉన్న దాఖలాలు లేవు. తమ కుటుంబాన్ని పోషించు కోవాలని భూస్వాములకు దొరలకు వెట్టి చాకిరీ చేస్తూ వచ్చిన కొద్దో గొప్పో సంపదను దాచుకునేవారు. ఇలా వాళ్ళ జీవితం మొత్తం వెట్టి చాకిరికే పరిమితమైపోయింది. రచయిత్రి చాలా స్పష్టంగా దళిత గుడిసెల నిర్మాణాన్ని వారి ఆహారపు అలవాట్లను చనిపోయినప్పుడు వారి కర్మ విధానాలను సామాన్య భాష రీతిలో అందరికీ అర్థం అయ్యేట్టు వారి ప్రేమానురాగాలను బంధుప్రీతిను కులం కట్టుబాట్లను చాలా స్పష్టంగా తెలియపరిచారు.

అలాగే ఆనాటి రజాకారుల రోజులలో వాళ్లకు కనీసం తినటానికి తిండి కూడా దొరకనప్పుడు వాళ్లు "రేగడి మన్నుల పెరుగు బోసుకోని తిన్నాం, తాటిపండ్లు సీకినం, కంచల్లో బిళ్ళల్లో దొరికే కొర్రలు, సామలు, వొడిపిలి, తోడంగలు దంచుకొని తిన్నాము"(మాఅయ్య కథ:పుట:39) అని ఆనాటి కాలంలోనే బలహీన వర్గ ప్రజల అవసరాలను తీర్చే ఈ ఆహార ధాన్యాలు గురించి తెలియజేశారు. ఇప్పటి కాలంలో అవేమీ లేవని ఆ కుటుంబ పరిస్థితులను తెలియజేశారు. అలా ఆనాటి సమాజంలో వారు అనేక సందర్భాలలో ఎదుర్కొన్న సమస్యలను తెలియజేస్తూ నేటి సమాజంలో కూడా గ్రామీణ ప్రాంతాలలో కుటుంబ సభ్యులు పెద్దదిక్కును కోల్పోతే ఏర్పడే పరిస్థితులు ఎలా ఉంటాయో అట్లాంటి పరిస్థితులను తెలిపే ప్రయత్నం చేశారు.

### 2.4.6. గద్దెత్కపోయిన బత్కమ్మ :

**ఇతివృత్తం:**

రచయిత్రి ఈ కథలో ప్రధానంగా తెలంగాణ ప్రాంత ప్రజల అస్తిత్వపు సంస్కృతి సంప్రదాయాలను తెలియజేశారు. ఈ కథలో ముఖ్య పాత్ర దేవక్క. ఆమె ఒక మాదిగ కులస్తురాలు. ఆమె భర్త గ్యాస్ నూనె డీలరు. భారత రాజ్యాంగ రిజర్వేషన్ ప్రకారం దేవక్కకు సర్పంచ్ గా నిలబడే అవకాశం వస్తుంది. దేవక్కను తెలంగాణ ఇంటి పార్టీ వారు సర్పంచ్ గా గెలిపిస్తారు. సర్పంచ్ గా గెలిచిన దేవక్క తమ గ్రామ అభివృద్ధి కొరకు నిరంతరం శ్రమించి గ్రామంలో రోడ్లు, లైట్లు, వృద్ధులకు పెన్షన్ మరియు ఇతర కార్యక్రమాలు పలు రకాల అభివృద్ధి పనులు చేయిస్తుంది. దేవక్క సర్పంచ్ గా ఉన్నప్పుడే తెలంగాణ ప్రాంతంలో బతుకమ్మ పండుగ వాతావరణం మొదలవుతుంది. ఆ పండుగను రాష్ట్ర ప్రజానీకం గ్రామ గ్రామంలో ఎంతో వైభవంగా జరుపుకుంటారు. అ గ్రామంలో కూడా పండుగ చాలా సంబరంగా అన్ని కులాల వారు జరుపుకుంటారు. ఆ రాత్రి దేవక్క గ్రామంలో జరుగుతున్న బతుకమ్మ పండుగ వేడుకలను చూడటానికి వెళ్తుంది. గ్రామంలో పెద్ద ఎత్తున సుదరోల్లు గ్రామం మొదట్లో పండగ చేస్తుంటే దేవక్క సర్పంచ్ గా వెళ్లి బతుకమ్మ ఆడదామని అనుకుంటుంది. అప్పుడే అక్కడ ఉన్న బి.సి వర్గానికి చెందిన వ్యక్తి "మీరు మాదిగోళ్ళు ఈ బతుకమ్మ పండుగ ఆడొద్దు మీరు ఈ పండుగ ఆడుతుంటే దానివల్ల చెరువులు అంత ఎండిపోయి కుంటలు కూడా ఎండిపోతున్నాయి"(గద్దెత్కపోయిన

బత్కమ్మ కథ: పుట:43)అని రాయపోశయ్య అనే వ్యక్తి అంటాడు. అక్కడ దళితులకు బీ.సీలకు గొడవ జరుగుతున్నప్పుడు కాపోల్ల బాలకృష్ణ అనే వ్యక్తి దళితులను తిట్టుకుంటూ సర్పంచ్ ను ఉద్దేశించి

"నీయ్యావ్వా సర్కారుకు సిగ్గుండాలే గొడ్డు తునకల్దినే మాల మాదిగుల్ని మా తల్కాయల మీద గుసోబెట్టి తమాషా జుస్తోంది"(గద్దెత్కపోయిన బత్కమ్మ కథ: పుట:44) అని అంటాడు. తర్వాత పెద్దెత్తున గొడవ చేస్తారు.

అక్కడినుండి దేవక్క తమగూడెం ప్రజల కాడికి వెళ్లి బతుకమ్మను ఆడిపాడి చెరువులో వేసి అక్కడి నుండి వచ్చేస్తారు. దేవక్క తన కూతుర్ని వాళ్ళ నాయనమ్మతో కలిసి ఇంటికి వెళ్ళమని చెప్పి ఊర్లోకి వెళుతుంది. దేవక్క కూతురు నాయనమ్మ తో ఎందుకు గొడవ జరుగుతుంది అమ్మ అని అడిగేసరికి జరిగిన విషయం ఆ పాపకు చెబుతుంది. పూర్వం ఊరువాడ తేడా లేకుండా బతుకమ్మ అందరూ ఆడేటోళ్ళు. తర్వాత కొన్ని రోజులకి గుడేపాడమే దొరసానికి బతుకమ్మకు పూలు తీసుకొచ్చి ఇంటికి చేరేసరికి ఆలస్యం అవుతుంది అప్పటికే సమయం ఎక్కువైందని అందరూ వెళ్లిపోయారని దబదబ తన దగ్గర ఉన్న పూలతో బతుకమ్మ పేర్చి బతుకమ్మ ఆడినంక పంచటానికి ఏమీ లేకపోవడంతో దండం మీద ఆరేసిన దొబ్బతున్కను తీసి కాల్చి బత్కమ్మలో పెట్టి చెరువు కాడికి వెళ్తున్న క్రమంలో గద్ద వచ్చి ఆ దోబ్బ ముక్కను నోట్లో వేసుకొని వెళ్లి పోతుంది. ఈ దృశ్యాన్ని అందరూ చూసి అక్కడ గద్ద దోబ్బ ముక్కను కాదు ఎత్కపోయింది మీ బత్కమ్మను అని చెప్పి ఇకపై మీరు బత్కమ్మ ఆట ఆడొద్దు అని ఖరాఖండిగా తీర్మానం చేశారని అందుకే ఆ బతుకమ్మను మనం ఆడట్లేదని చెప్తుంది. ఇంత చిన్న విషయానికి బతుకమ్మ ఎందుకు ఆడొద్దు ఇకనుంచి మేము ఆడి పాడుతాం అని చెప్తుంది. ఇంతటితో ఈ కథ ముగుస్తుంది.

**విశ్లేషణ:**

రచయిత్రి ఈ కథలో ప్రధానంగా తెలంగాణ ప్రాంత ప్రజల అస్తిత్వపు సంస్కృతి సంప్రదాయాలను తెలియజేస్తూ తెలంగాణ ప్రజల ముఖ్య పండుగల్లో ఒకటైన బతుకమ్మ పండుగ గురించి అదే పండుగ దళితవాడలో ఏ విధంగా కనుమరుగైందో అనే విషయాన్ని తెలియజేశారు. నాటి సమాజంలో వివిధ వర్గాల వారు దళితుల పట్ల అమానుషంగా ప్రవర్తించి వారి ఆహారపు అలవాట్ల పై వారి కుల కట్టుబాట్ల పై సంస్కృతి సంప్రదాయాలపై ఏ విధమైన ఆంక్షలు విధించారో పలు విషయాలను ఈ కథలో ప్రస్తావించారు.

అణగారిన జీవితాలను వారి సంస్కృతి, సంప్రదాయాలను సామాన్య జీవనం గురించి రాసినప్పుడే ఆ రచయిత రచనకైనా సార్థకత అన్నట్టు రచయిత్రి జూపాక సుభద్రగారు ఈ కథ ద్వారా తెలంగాణ ప్రాంత సమాజంలో అణిచివేయబడిన దగాపడ్డ ఊరిలో స్మశానానికి దగ్గరగా ఉన్న దళితవాడల గుడిసెల దిన స్థితిగతులను వారి కులం కట్టుబాట్లపై ఏవిధమైన అధికారం ఉన్నదో వివిధ వర్గాలవారు వారి సంస్కృతి సంప్రదాయాలు, ఆహారపు అలవాట్లపై ఏవిధంగా ప్రవర్తించారో పలు విషయాలను కథలో తెలియజేసే ప్రయత్నం చేశారు. సర్పంచ్ గా గ్రామాభివృద్ధికి తోడ్పడిన

దళిత మహిళ దేవక్క అభివృద్ధిని గ్రామస్తులు ఆదరించారు గానీ ఆమె కింది కులుస్తురాలని తమతో సమానంగా బతుకమ్మ ఆటలు ఆడొద్దని వారు చూపించిన వివక్షను కథలో మనం గ్రహించవచ్చు. వాస్తవానికి సమాజంలో మొదటిసారిగా బతుకమ్మ పండుగను జరిపిన వారు దళిత మహిళలు. గ్రామీణ ప్రాంతాలలో ఎవరు ఉపయోగించని ఊరికి దూరంగా ఉండే తంగేడు పూలు, గూనుగు పూలు తీసుకొచ్చి మంచిగా పేర్చి బతుకమ్మ పండుగ జరుపుకునేవారు. క్రమక్రమంగా పండుగ వారి నుండి చేజారి వివిధ సామాజిక వర్గాల వారికి దగ్గరయింది. నేటి ఆధునిక సమాజంలో కొన్ని సందర్భాలలో స్పష్టంగా ఈ విషయాలను మనం చూడవచ్చు. ఈ కథలో "గుదుపున్నోనికే గుర్రమైనట్లుగా" ఆర్థికంగా, రాజకీయంగా పై సామాజిక వర్గ ప్రజలు ఉన్నారు కాబట్టి వారు ఏం చెబితే అది వినాలి అని అనుకుంటారు. కానీ దళిత యూత్ పిల్లలు వారిని ప్రతిఘటించి వారికి అందని స్థాయిలో బతుకమ్మ పండుగ సంబరాలు చేసుకుంటారు. ఇలా ఎక్కడ చూసినా దళితులపై పాశవికంగా ప్రవర్తించే తీరును రచయిత్రి చాలా ప్రస్ఫుటంగా తెలియజేశారు. ప్రకృతి పరంగా జరుపుకునే పండుగను కూడా మీరు జరుపుకోవద్దు దాని ద్వారా ఊరికి నష్టం పంటలు పండవు వర్షాలు రావని దళితులను అవహేళన చేసి నాటి సమాజంలో ఎంత అవమానాలను గురి చేశారో ఈ కథ ద్వారా అవగతం అవుతుంది.

### 2.4.7. శుద్ధి చెయ్యాలె :

**ఇతివృత్తం:**

ఈ కథలో రచయిత్రి తన జీవితంలో ఎదుర్కొన్న సంఘటనలను ప్రధాన వస్తువుగాచేసి నాటి సమాజంలో దళిత మహిళలు ఎదుర్కొన్న కులవివక్ష, అంటరానితనం, వర్ణవివక్షతోపాటు సమాజంలో వారు వివిధ సామాజిక వర్గ ప్రజలతో పలు సందర్భాలలో ఎలాంటి అవమానాలను, సమస్యలను, ఎదుర్కొన్నారో తెలిపే ప్రయత్నం చేశారు.ఈ కథంతా కూడా ఉత్తమపురుష లో కొనసాగుతుంది.

కథలో ప్రధాన కథకురాలు దళిత మహిళ. చిన్నప్పటినుండి ఎంతో కష్టనష్టాలను ఎదుర్కొని చదువే ఆయుధంగా మలుచుకొని క్లర్క్ ఉద్యోగం సంపాదిస్తుంది. కాలక్రమంలో క్లర్క్ఉద్యోగం వచ్చిన తర్వాత ఏదైనా ప్రభుత్వ ఉద్యోగమే అనుకోని జాయినింగ్ అవుతుంది. కొన్ని రోజులకు మళ్ళీ ఆమెకు "కాలేజ్ సర్వీస్ కమిషన్ నుండి లెటర్ వస్తుంది అందులో శివదేవపూర్ జూనియర్ కాలేజీలో లెక్చరర్ పోస్ట్ వచ్చినట్టుగా ఉంటుంది"ఆ విషయాన్ని తన కుటుంబ సభ్యులతో పాటు ఆఫీసులో అందరితో పంచుకుంటుంది. ఒకనాడు బస్సులో ఆఫీసుకు వెళ్తున్న క్రమంలో ఆమె మిత్రురాలు పద్మజా కనిపిస్తే తనకు లెక్చరర్ పోస్టు వచ్చిందని చెప్పగా అయితే నువ్వు వెంటనే క్లర్క్ ఉద్యోగం మానేసి అక్కడికి వెళ్ళిపో చాలా మంచి ఉద్యోగం అని చెప్పి నాకు కూడా ఉద్యోగరీత్యా ఖమ్మం జిల్లా మానేపల్లి గ్రామంలో ఉద్యోగం వస్తే నేను అక్కడికి వెళ్లి ఉద్యోగం చేశాను అందరూ నన్ను చాలా గౌరవంగా చూశారు. నీకు పల్లెటూరి వాతావరణం అలాంటి గౌరవ మర్యాదలు దక్కుతాయని చెప్తే వెళ్లాలి అని నిర్ణయించుకొని కరీంనగర్ కు తన తమ్ముడి సహాయంతో వెళ్లి శివదేవపూర్ జూనియర్

కాలేజీలో జాయినింగ్ అవుతుంది. ప్రిన్సిపల్ మిగతా లెక్చరర్స్ ను పరిచయం చేస్తాడు. అక్కడ హిస్టరీ మేడం సరోజా పరిచయంతో వారు తమ విషయాలను పంచుకొని ఉండటానికి అద్దె గృహం కోసం వెతుకుతారు. ఆ గ్రామంలో వారికి ఉండటానికి ఎక్కడ కూడా ఇల్లు దొరకదు. అప్పుడు ఆమె " మంది మాటలిని మార్మానం బోతే మల్లచ్చెటాలకు ఇల్లు గాలిందంట"(శుద్ధి చెయ్యాలె కథ:పుట.53)అన్నట్లు ఉంది మా పరిస్థితి అని అనుకుంటుంది.

చివరికి ఒక వ్యక్తి మీరు కోమటోళ్ల ఇంటి వైపు వెళ్ళండి మీకు అద్దె గృహం దొరుకుతుందని అంటాడు అప్పుడు వారు అటువెళ్లిన తర్వాత ఒక ఇల్లు కనిపిస్తుంది అక్కడికి వెళ్లి మేము ఇలా కాలేజీ లెక్చరర్స్ మాకు మీ ఇంట్లో ఉండటానికి ఏదైనా రూమ్ ఉన్నాయ అని అడిగితే వాళ్ళింట్లో మాట్లాడుకుని ఒకరూమ్ ఉందని చెప్పి కిరాయికి ఇస్తారు. ఒక ఐదు రోజుల తర్వాత కాలేజీకి వాళ్ళ చెప్రాసి వచ్చి మీరు కడజాతోలంట కదా వెంటనే మీ సామాన్లు తీసుకెళ్లండి వారు ఇల్లు శుద్ధిచేయాలంటని చెప్పి పంపించారు అని చెప్తాడు. రచయిత్రికి ఆ మాటలువిని "ఎన్నోయేళ్ళ కిందట జరిగిన అవమానాలు మా చెవుల్లో సీసం నింపుతునట్లుగా, నాలిక చిరుతున్నట్లు గా, వేళ్ళు నరుకుతున్నట్లుగా మేం పగలగొట్టిన ముంతలు మళ్లీ మా మూతులకు కదుతున్నట్లుగా గుండె భారమైంది.(శుద్ధి చెయ్యాలె కథ:పుట.56) వెంటనే వాళ్లు బాధపడుతూ ఇంకా వాళ్ళ మోకాలు మేము చూడం నువ్వే మా సామాన్లు తీసుకుని రా అని చెప్తారు."శుద్ధి చేయాల్సింది యిల్లును కాదు, మిమ్మల్ని మీరు శుద్ధి చేసుకోండి"(శుద్ది చెయ్యాలె కథ:పుట.56) అని తమ మనసులో అనుకుంటారు ఇంతటితో కథ ముగుస్తుంది.

**విశ్లేషణ:**

కథలో ప్రధానంగా సమాజంలో దళిత మహిళలు ఉద్యోగంలో గౌరవప్రదమైన బాధ్యతలను నిర్వహిస్తున్నప్పటికీ కుల వివక్షను వారు నేటికి ఎదుర్కొంటున్నారనే విషయం స్పష్టంగా అర్థమవుతుంది. సమాజంలో విద్య, వైద్యం, వ్యాపార రంగాలలో కూడా దళిత మహిళలు అనేక ఇక్కట్లను ఎదుర్కొనే సందర్భాలను మనం చూస్తుంటాం. కథలో తన మిత్రురాలు సామాజికంగా పైవర్గానికి చెందిన ఆమె కాబట్టి ఆమెకు అన్నిరకాల గౌరవాలు దక్కాయి. కానీ ఈమె దళితమహిళా కాబట్టి ఉండటానికి ఇల్లు అద్దెకు ఇచ్చి కూడా దళితులు అనే ఒక కారణంతో ఇల్లును ఖాళీ చేయిస్తారు. సమాజం అభివృద్ధిచెందిన కూడా పైసామాజిక వర్గ ప్రజలు కులం మతం అనే భావనను తమ మనసులో నింపుకొని నేటికీ క్రింది కులాపైన తీవ్ర అన్యాయాలను అవమానాలను గురి చేస్తూ వారి మనోవేదనకు కారకులుగా నిలుస్తున్నారు. ఆనాటి కాలంలో బలహీన వర్గ ప్రజల పట్ల పై సామాజిక వర్గ ప్రజలు ఎంతటి వర్ణ వివక్షతను చూపించారో అలాగే వారి మనసుపై మానవియని గాయాలను కలిగిస్తూ తీవ్రమైన భావజాలాన్ని ప్రదర్శించిన వైనాన్ని మనం గమనించవచ్చు. సమాజం అభివృద్ధిలో ఉన్నప్పటికీ కూడా నేటి కాలంలో కూడా ఇలాంటి వ్యక్తులు పలు సందర్భాలలో కనిపిస్తూ బలహీన వర్గ

ప్రజలకు ఇంటిని అద్దెకు ఇవ్వడానికి నిరాకరించే పరిస్థితులను కులం, తక్కువ జాతివాళ్లు మీరని భేదాభిప్రాయాలను వ్యత్యాస భావాలను చూపిస్తూ వారిని అవమానించే పరిస్థితులను మనం గమనించవచ్చు. ప్రపంచంలో ఏ దేశంలోనూ ఏ మతంలోనూ లేని కులవ్యవస్థ భారతదేశంలో నానాటి ప్రాచీన కాలం నుండి నేటివరకు పాతుకుపోయింది. దళితులు ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలలో రాజకీయాలలో వ్యాపారాలలో రాణిస్తున్నప్పటికీ సామాజికంగా ఆర్థికంగా వారి ఎదుగుదలను అణగదొక్కటానికి తీవ్ర ప్రయత్నాలు వివిధ సామాజిక వర్గాల వారు చేస్తూనే ఉన్నారు. ఇట్లాంటి పరిస్థితులు నేటి సమాజంలో స్పష్టంగా కనిపిస్తుంది. భారతరాజ్యాంగం ఆర్టికల్ 17 అస్పృశ్యతను నిషేధించింది. అంటరానితనం చట్టరీత్యా నేరం. అంటరానితనాన్ని అవలంబించిన వాళ్ళు శిక్షార్హులు. ఇటువంటి మాటలు నీటి మీద రాతలు గానే మిగిలిపోతున్నాయి అనే విషయాన్ని మనం కథ ద్వారా గమనించవచ్చు.

ప్రపంచీకరణ నేటి కాలగమనంలో ఈ స్థాయిలో ఉన్నప్పటికీ కులం అనే అడ్డుకట్ట దళితుల బలహీన వర్గాల ప్రజల ఎదుగుదలకు అడ్డుపడుతుందనే విషయాలు స్పష్టంగా మనకు అర్థమవుతుంది.

### 2.4.8. రాజీపడ్డ రాత

**ఇతివృత్తం:**

రాజీపడ్డ రాత కథలో రచయిత్రి ముందుగా ఆమె చిన్ననాటి జ్ఞాపకాలను తెలియపరుస్తూ తన జీవితంలో ఎదుర్కొన్న పరిస్థితులను స్వీయానుభవంతో తెలిపే ప్రయత్నం చేశారు. వారిది ఉమ్మడి కుటుంబం అందులో రచయిత్రి మాత్రమే విద్యాభ్యాసం చేశారు. వాళ్లది సింగరేణి కాలనీ ఏరియా. ఆ ప్రాంతంలో సూర్యుడు వేడి ఉష్ణోగ్రత అనేది చాలా ఎక్కువగా ఉంటాయి. కథలో ఆ విద్యార్థికి సంవత్సరానికి సరిపడా వస్తు సామాగ్రి అనగా పుస్తకాలు,పెన్నులు, బ్యాగ్, బట్టలు, చెప్పులు, ఇతరత్రా వస్తువులన్నీ ఒకేసారి పట్నంలో తీసుకుంటారు. ఎందుకంటే వాళ్లది వ్యవసాయ కుటుంబం. ఎవరి పనులు వారికే ఉంటాయి కనుక ఒకేసారి అన్ని వస్తువులను కొనిస్తారు కాలగమనంలో విద్యార్థి తరచూ బడికి వెళ్లివస్తూ ఉంటుంది కొన్ని రోజులకు బడిలో పరీక్షలు ప్రారంభమవుతాయి. అయితే ఆమె తన పెన్నును ఎక్కడో పోగొట్టుకుంటుంది.

పరీక్షలు దగ్గర పడ్డాయి పెన్ను లేకపోతే ఎలా అని భయంగా గుబులుగా ఉంటుంది తన మిత్రులు రవి,రమేష్,లీలా,సరిత,శ్రీను అందరినీ ఉదయకాలం వేళ కలిసి మీ దగ్గర రెండు పెన్నులు ఉంటే ఒక పెన్ను నాకు ఇవ్వండని అడుగుతుంది అప్పుడు వాళ్లు లేవనే సమాధానం చెప్తారు ఇంట్లో విషయం చెప్తే కొడతారని భయపడి చెప్పకుండా మిగతా క్లాస్ మిత్రులు జనార్ధన్, శంకర్, జమున, యాదమ్మ వీళ్లను అడుగుతుంది. అందులో యాదమ్మ ఇల్లు పక్కనే ఉండటంతో వెళ్లి కూర్చొని బాగున్నవా అని పలకరించి మనకు రేపు పరీక్ష ఉన్నది నీ దగ్గర చాలా పెన్నులు ఉన్నాయి

కదా నాకుఒక పెన్ను ఇవ్వని అడుగుతుంది. దానికి యాదమ్మ పెన్ను ఇస్తే నాకేంది అంటుంది అప్పుడు పరీక్ష రాసి తిరిగి నీకు పెన్ను ఇస్తాను అంటుంది. పరీక్ష రాసి నా పెన్ను ఇస్తావు కానీ రాసేటప్పుడు నాకేంటని అడుగుతుంది. అప్పుడు ఏం కావాలో నువ్వే చెప్పు అంటే నువ్వు పరీక్ష రాసేటప్పుడు నాకు చూపియ్యాలి అంటుంది సరేనని ఒప్పుకొని పెన్ను తీసుకుని ఇంటికి వచ్చేస్తుంది. ఒప్పందం ప్రకారం పరీక్షలు జరుగుతున్నాయి. యాదమ్మకు అన్ని పరీక్షల్లో చూపిస్తూ చివరి పరీక్షల్లో చూపించకుండా పేపర్ అడ్డం పెడుతుంది. యాదమ్మ వెనుక వైపు నుండి చప్పుడు చేస్తూ చూపించకుండా పేపర్ ఎందుకు అడ్డు పెడుతున్నావ్ అంటే, సమాధానం ఇవ్వదు అప్పుడు యాదమ్మ కోపంతో నా పెన్ను ఇవు అంటుంది కొంచెం గట్టిగా, ఆ మాటకు దిమ్మతిరిగి పెన్నిస్తే ఏం రాస్తా అని అడ్డం పెట్టిన పేపరు తీసేస్తుంది. ఇంతటితో ఈ కథ ముగుస్తుంది.

**విశ్లేషణ:**

నాటి సమాజంలో కుటుంబ పరిస్థితులలో రచయిత్రి ఎదుర్కొన్న సంఘటనలను ప్రధానంగా కథలో చూపించడం చేశారు. కేవలం పెన్ను కొరకు తన ఆత్మఅభిమానాన్ని, తన మనో సంకల్పాన్ని, తన విద్య ఏ విధంగా మరొకరికి లాభం చేకూర్చిందనే విషయాలను తెలియజేశారు.

ఇలా ఈ కథలో రచయిత్రి ఎంతో కష్టపడి రాత్రి పగలు అని చూడకుండా చదివి, అన్ని పుస్తకాలలో ఉన్న విషయాలను చాలా ఓర్పుతో నేర్పుతో నేర్చుకొని చివరాకరికి ఏం కష్టపడకుండా ఉన్న యాదమ్మను పరీక్షలలో తనతో సమానంగా అన్ని పరీక్షల్లో చూపిస్తూ కేవలం పెన్ను కొరకు రాజీ కుదుర్చుకున్న తన పరిస్థితినీ మనం గమనించవచ్చు.

ఆమె ఆ పరిస్థితుల్లో ఎదుర్కొన్న మానసిక ఆవేదన కేవలం పెన్ను గురించి ఏమీ చదువు రాని యాదమ్మను తన విద్యనంత చూపిస్తూ తమతో పాటు అన్ని పరీక్షలలో ఉత్తీర్ణత సాధించడానికి దోహదం చేసిన పరిస్థితులను వారి ఆర్థిక దుస్థితిలను తెలుసుకుంటూ వారి జీవితాలు ఏ విధంగా ఉన్నాయో ఆ పరిస్థితులను మనం అర్థం చేసుకోవచ్చు. యాదమ్మ స్కూలుకు వచ్చేటప్పుడు చేతులు నిండా గాజులు, తలనిండా పూలు, అన్ని రకాల పుస్తకాలు తీసుకొని వస్తే రచయిత్రి తనకు అలాంటి ఏమీ లేవని బాధపడే సందర్భాలను, అవన్నీ చూసి వాళ్ల సారు"బ్యాగు నిండా పుస్తకాలు, బాక్స్ నిండాపెన్నులు కాదు తల నిండా అక్షరాలుండాలే"(రాజీపడ్డ రాత కథ: పుట:61) అని యాదమ్మను ఉద్దేశించి అంటాడు. సాధారణంగా పేదరికం వల్ల రచయిత్రి దగ్గర సరైన పుస్తకాలు సదుపాయాలు లేకున్న కూడా చదువుకోవాలని ఆకాంక్ష బలంగా ఉంటుంది. తన అవసరాన్ని ఆసరాగా తీసుకొని యాదమ్మ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన తీరును తాను కష్టపడి కడుపునిండా తింటే నిద్ర వస్తుందని కడుపు చంపుకొని కొంచెం తిని నిద్ర గాసి బలవంతంగా చదివిన తన చదవు పెన్ను లేదనే కారణంతోనే తన విద్యా యాదమ్మకు లబ్ధి చేకూర్చుచున్నానని రచయిత్రి ఎంత మానసికంగా బాధపడిందో కథ ద్వారా మనం తెలుసుకోవచ్చు. ఇలా తన బాల్యంలో సంభవించిన అనేక వాడిదోడుగులను తెలియజేసే ప్రయత్నం చేశారు. నేటి సమాజంలో కూడా గ్రామీణ ప్రాంతాలల్లో పేదరికం వలన అనేక మంది విద్యార్థులు తమ అవసరాలకు అనుగుణంగా

సమస్యలను పరిష్కరించుకుంటూ విద్యా అవకాశాలు పొందుతూ నాటి పరిస్థితులలో ఏర్పడిన దుస్థితిని పాలద్రోలి నూతన విద్యావ్యవస్థలోకి బలహీనవర్గ విద్యార్థులు తమ అస్తిత్వాలను నిలుపుకోవటానికి బలంగా విద్యను అభ్యసిస్తున్నారు అనే విషయాన్ని గమనించాలి.

## 2.4.9. రాయక్క మాన్యమ్:

**ఇతివృత్తం:**

రాయక్క మాన్యమ్ కథలో ప్రధాన పాత్ర రాయక్క. రాజక్క రాయక్క గా పిలువబడుతుంది. రాయక్క ఒక దక్కలి కులస్తురాలు చూడటానికి గంభీరంగా పొడవుగా చాలా బలంగా ఉంటుంది. ఊర్లో అందరితోనూ ముఖ్యంగా మాదిగోల్లతోనూ మంచిగా కలిసిమెలిసి ఉంటుంది. పటమేసి కులం కథ చెప్తాది. అట్లాంటి రాయక్క ఒక మన్నేపైనను పెళ్లి చేసుకుంటుంది. రచయిత్రి రాయక్కను ఉద్దేశించి ఇలా అంటుంది"డొక్కల్ల బుట్టిన దక్కలోల్లతోని కంచం పొత్తేగాని,మంచంపొత్తు లేదు"(రాయక్క మాన్యమ్ కథ:పుట:65). రాయక్క పెళ్లి చేసుకున్న కూడా వాళ్ల తండ్రిగారు ఆమె భర్తను ఉద్దేశించి బిడ్డ మంచోచెడో మీ ఇద్దరూ పెళ్లి చేసుకున్నారు కానీ నిన్ను వాళ్ళ కులం లోకి కలుపుకోరు అందుకే నువ్వు నీ భర్తతో ఇక్కడే ఉండి జీవించు బ్రతకడానికి మార్గంగా నాకున్న నలభై ఊర్లల్లో సగంవురు పంచిస్తా బిచ్చమెత్తుకోవడానికి కట్నంగా ఇస్తానని చెప్తాడు.

ఇలా రాయక్కకు పంచి ఇచ్చిన ఊరే దామరంచపల్లె గ్రామం. ఆ రాత్రి గ్రామంలో అక్కడక్కడ భిక్షాటన చేసి వచ్చిన కూడుతో అందరూ కలిసి తల కొద్దిగా తిని పడుకుంటారు. పొద్దుగాలనే తమ కార్యక్రమాలు ముగించుకొని సాయంత్రానికి మాన్యం అడగటానికి కల్లాల దగ్గరికి పోయి వరికట్టలు అడగటం మొదలుపెడతారు. ఇక్కడ "మాన్నెం అంటే మాదిగ ఆశ్రిత కులం చిందు, దక్కలి ఉమ్మడి భూమి".(రాయక్క మాన్యమ్ కథ:పుట:68). మాన్నెం అడుగుతూ పోషమ్మ కళ్లం కాడికి వెళ్లి పోషమ్మ భర్తతో ముత్తన్న మాన్నెం అడగటానికి వచ్చిన ముత్తన్న అంటే మన్యంలేదుపో అని గదిమినట్లు అంటాడు. ఆమాటకు రాయక్కకు కోపం వస్తుంది కానీ కోపాన్ని దిగమింగుకొని ముత్తన్నను ఎలాగైనా పంచాయతీలో పిలిచి నలుగురు ముందు నిలబెట్టాలి అనుకొని అక్కడి నుండి వేరే కల్లానికి వెళ్ళిపోతుంది. మరుసటి రోజు పెద్ద మాదిగ సహాయంతో ముత్తన్నను పంచాయతీకి పిలిచి జరిగిన విషయాన్ని పంచాయతీలో చెబుతుంది.పెద్దమనుషులు ముత్తన్నను ఎందుకు మాన్నెం గింజలు ఇవ్వలేదు అని అడగగా మాన్నెంభూమి మా అన్న మైసన్న మాత్రమే చేస్తుండు నన్ను రానివ్వట్లేదు ఆ భూముల్లో అని చెప్తాడు. జరిగిన విషయం తెలుసుకోవాలని మైసయ్యను పంచాయతీకి పిలిపించి అడగటంతో మైసయ్య పొలంలో తుమ్మలు కొట్టిన డబ్బులు అంతా తీసుకుండు ముత్తన్న మాకు ఇవ్వలేదు అని చెప్తాడు. అప్పుడు ముత్తన్న నా బిడ్డకు జ్వరంవచ్చి ఆ డబ్బులు అయిపోయాయి అందుకే ఇవ్వలేదని అంటాడు ఇలా జరిగిన విషయాన్ని పంచాయతీలో చెబుతారు. పంచాయతీ తీర్పుగా రాయక్క అందరిలో ఇలా అంటుంది తుమ్మలు కొట్టిన

డబ్బులు ఈ ఏడు వడ్లు అమ్మిన తర్వాత ఇచ్చేయాలి. మైసయ్య డబ్బులు తీసుకున్న తర్వాత ముత్తన్నకు మాన్నెం పై సర్వాధికారాలు కల్పించాలి. అని పంచాయతీ తీర్పుగా వెల్లడిస్తుంది. తర్వాత పంచాయతీకి వచ్చిన పెద్దమనుషులకు తాటికల్లు తెప్పించి తాగిస్తుంది అక్కడితో కథ ముగుస్తుంది.

**విశ్లేషణ:**

రాయక్క మాన్యమ్ అనే కథలో రచయిత్రి ప్రధాన వస్తువుగా తరాలు మారిన తలరాతలు మారని దళిత ఆశ్రిత కులమైన చిందు, దక్కలి కులం కట్టుబాట్లను, సంస్కృతి ఆచారాలను, గ్రామీణ ప్రాంతలో వీరు కొనసాగించే జీవన విధివిధానాలను, సమాజంలో బ్రతుకుతెరువు కోసం బిక్షాటన చేసే వారి వృత్తి రివాజును స్పష్టంగా ఈ కథలో తెలియజేశారు.

రచయిత్రి దళిత ప్రజల జీవన విధానంలో జరిగే సంఘటనలను యదార్ధంగా కథలో చూపించారు. రాయక్కలాంటి దక్కలి కులస్తులు కూడా సమాజంలో ఇరువైపు వర్గాల ప్రజల సమస్యలను పరిష్కరించే స్థాయికి ఆ కులం వారు ఉన్నట్లు కథలో స్పష్టంగా చూపించారు."దక్కలోల్లు వూర్లు తిరుగుతూ దళితవాడలో మాదిగోళ్ళు ఇచ్చే మాన్యం గింజలు కొలుసుకొని, రోజువారి తిండి అడుక్కొని పటమేసి 'జాంబపురాణం' చెప్పి పైసలు తీసుకోవాలి. వాళ్లకు భూములు జాగాలు ఉండొద్దు వ్యవసాయం చేయొద్దు ఇది దక్కలి కులం రీతి రివాజు"(రాయక్క మాన్యమ్ కథ:పుట:65). అనే విషయాన్ని స్పష్టంగా తెలియజేశారు. గ్రామీణ ప్రాంత జీవన విధానంలో క్రింది స్థాయి వర్గాలలో అశ్రీత కులాలు వేదన భరితమైన జీవనాన్ని ఆనాటి కాలం నుండి నేటి కాలం వరకు వారిజీవన విధానంలో నోచుకునే మార్పులను ఈ కథ ద్వారా మనం గ్రహించవచ్చు.

నేటి సమాజంలో దక్కలి, చిందు కులస్తులు అనేక వైరుధ్య పరిస్థితుల నడుమ బిక్కుబిక్కు మనుకుంటూ ఊరు వూరు తిరుగుతూ కడుపు నింపుకోవటానికి అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. క్రింది స్థాయి కులస్తుల జీవన విధానంలో ఏర్పడిన పరిస్థితులను అభివృద్ధి నోచుకోని వారి జీవితాలను నిరంతరం శ్రమనే ఆయుగా చేసుకొని జీవించే విధానాలను యధాతధంగా సమాజానికి తెలియజేశారు. ఈ కథలో దళిత మహిళల చైతన్యాన్ని తెగువను పోరాట తత్వాన్ని చాలా స్పష్టంగా తెలియజేశారు. నేటి సమాజంలో కూడా దళితులలో మాల మాదిగ కులస్తులు మాత్రమే కొంతవరకు అభివృద్ధిని సాధించారు కానీ వాళ్ల ఆశ్రిత కులాలైనా దక్కలోల్లు, చిందులు, రెల్లి కులస్తులు వీరి జీవితాలు అగమ్య గోచరంగామారి ఈ సమాజంలో వారు వర్ణనాతీతమైన జీవితాన్ని అనుభవిస్తున్నారు. అభివృద్ధిని అందుకోలేక దుర్భిక్షమైన జీవితాన్ని గడుపుతున్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ రిజర్వేషన్లు తమకు వర్తించవా మమ్మల్ని అంబేద్కర్ భవనంలోకి రానివ్వరా అని ఆ కులస్తులు ప్రశ్నిస్తున్నారు ఈ సమాజంలోని దళిత మేధావులను ఉద్దేశించి.... అనే విషయాలను మనం గమనించాలి. ఈ దోపిడీ వ్యవస్థలో రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా బలవంతులు తమ

ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తుంటే క్రింది కులాలైన దక్కలోల్లు,చిందులు, రెల్లి కులస్తుల జీవితాలు ఎక్కడో మారుమూల ఊర్లలో ఒక చిన్న పరదాకట్టుకొని జీవించే పరిస్థితులల్లో ఉన్నారు నేటికీ. వారికి విద్యా అవకాశాలు ఉన్నాకూడా అసలు బ్రతకటానికి ఎదగటానికి కావలసిన మనోధైర్యం లేకుండా వివిధ ప్రభుత్వ పథకాలు నోచుకోకుండా తరతరాలుగా తమ బానిసత్వాన్ని కొనసాగిస్తూ దుర్భిక్షమైన జీవితాన్ని నేటికీ ఆ కులస్తులు ఎదుర్కొంటున్నారు. అందుకే దళిత వర్గీకరణం జరిగితేనే ఆ కులస్తులకు న్యాయం జరుగుతుంది వారికి గౌరవ విద్యావకాశాలు ఈ సమాజంలో లభిస్తాయి.ఈ విషయాలను పరిగణంలో తీసుకున్న పై సామాజిక వర్గ ప్రభుత్వాలు వర్గీకరణకు చట్టబద్ధత కాకుండా చేస్తున్నాయి అనే విషయాలను కూడా మనం గమనించాలి. ఆశ్రిత కులాలైన వీళ్లు రాజకీయంగా,ఆర్థికంగా,సామాజికంగా ఈ ఆధునిక సమాజంలో తమ ఆస్తిత్వాలను నిలుపుకోవడానికి ఎన్నో పోరాటాల మధ్య జీవించే పరిస్థితులను సందర్భాలను మనం గమనించవచ్చు.

## 2.4.10. మీరెట్ల వెజ్జులు ?:

**ఇతివృత్తం:**

ఈ కథలో రచయిత్రి చిన్నప్పటినుండి ఎంతో ఉన్నతంగా డిగ్రీ, పీజీ వంటి ఉన్నత విద్యలను చదివి సమాజంలో ఉద్యోగానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తించి ఉద్యోగ అన్వేషణలో భాగంగా గ్రూప్-2 అగ్రికల్చర్ ఆఫీసర్ గా ఉద్యోగానికి ఎన్నికైన తర్వాత ఉద్యోగరీత్యా హైదరాబాద్ వచ్చి స్థిరపడిపోతారు. ఉద్యోగంలో చేరి ఏడాదిన్నర అవుతున్న కూడా ఆమెకు ఎవరూ మంచి సహఉద్యోగ మిత్రులు దొరకలేదని బాధపడుతుంది. ఆమెతో పాటుగా చేరిన మిగతా మహిళా ఉద్యోగులందరికీ మంచి స్నేహితులు కలిశారు. ఆఫీసులో అందరూ భోజనాలు ఎవరి సెక్షన్లో వారు కలిసి తింటారు. అయితే రచయిత్రికి కూడా సహపంక్తి భోజనం చేయడం చాలా ఇష్టం. కానీ ఇక్కడ ఎవరి గుంపు వాళ్ళదేనని కొన్ని రోజులకు వేరే సెక్షన్లో పనిచేసే నలుగురు మహిళలు మంచిగా మాట్లాడటం రోజు పలకరింపులు ఆఫీసు ఎలా ఉందనీ ఎలా వస్తున్నావని అడిగితే సంతోషంగా నన్ను కూడా పలకరించే వారు ఉన్నారనే ధైర్యం ఆమెకు కలుగుతుంది. అప్పుడు అందులో ఒక ఆమె సీతాలక్ష్మి నీ చదువుకొద్ది లక్ష్మీ గారు మీరు లంచ్ చేసేటప్పుడు నన్ను కూడా పిలవండని అడుగుతుంది.

మరుసటి రోజువాళ్లు భోజనం చేసేటప్పుడు అక్కడికి వెళ్లి బాక్స్ తీసి మీతో పాటుగా నేనుతింటానని అనగానే లక్ష్మికాంతం,మీనాక్షి,సీతలక్ష్మి వాళ్లు అందరూ నవ్వుకుంటారు వ్యంగ్యంగా. వాళ్ల బాక్సులు తెరచి తెరచనట్టుగా తీస్తారు. మాటవరసకి ఏంటి స్పెషల్ అని అడిగితే "ఆ ...మాకేం స్పెషల్... నా మోహం గడ్డి తిండి దప్ప. స్పెషల్ అంతా మీకే ఉంటుంది"(మీరెట్ల వెజ్జులు? కథ:పుట:76)అని ముఖం కళ్ళు అటు ఇటు తిప్పుతూ అంటారు. భోజనం చేసేటప్పుడు మాట్లాడుకుంటూ ఉండంగా మీరు వెజిటేరియన్ లా అని అడిగితే దానికి మేం ప్యూర్ వెజిటేరియన్ పాలు, పెరుగు, నెయ్యి మాత్రమే తింటాము అంటే అవి కూడా నాన్ వెజ్ కదా వెజిటేరియన్ ఎట్లా అవుతాయని అవి కూడా "ఆవు, బర్రె రక్త

మాంసాల నుండి వచ్చినవే కదా!"(మీరెట్ల వెజ్జులు? కథ:పుట:77)వెంటనే ఇంకో ఆమె భలే చెప్తున్నావు జంతువు నుంచి వచ్చే పాలు, మాంసం ఒక్కటేలా అవుతాయి. అంటుంది వికారంగా....జంతు శరీరం నుండి తీసుకునేది ఏదైనా మాంసాహారమే. రక్తం మరో రూపమే పాలు అందులో నుండి పెరుగు, నెయ్యి, వెన్న వస్తాయి. అలా చెప్పి మీరుమేము తినేది జంతువుల్ని కానీ మీరు మాంసం లోని కొవ్వును తింటారు మేం మాంసాన్ని తింటాము అని చెబుతుంది. అప్పుడు మీరల చెప్తే ఎలా మాది సాంప్రదాయాల తిండని అంటుంది సీతలక్ష్మి. దానికి రచయిత్రి "మరి యాగాల పేరు మీద మీ తాత ముత్తాతలు తిన్న ఆవు మాంసాలు, ఎద్దు మాంసాలే గదా! మీ సాంప్రదాయాలు తిండి అని అంటుంది"(మీరెట్ల వెజ్జులు? కథ:పుట:78) ఉద్యోగులంతా సమానమేనని ఒక్కటేనంటే నిజమనుకున్న ఇంత వ్యతిరేకత ఉంటుందని తెలియక మీతో భోజనానికి కూర్చున్నానని చెప్పి వాళ్లు ఆమె టిఫిన్ మూతలో వేసిన కూరల్ని వాళ్ళు చూస్తుండగానే పడేసి వెళ్ళిపోతుంది కథ ఇంతటితో ముగుస్తుంది.

**విశ్లేషణ:**

కథలో రచయిత్రి తన జీవితంలో ఎదుర్కొన్న సంఘటనలను స్వీయానుభవాలను ఆమె ఎదుర్కొన్న కులవివక్షతను,అస్పృశ్యతను,ప్రధాన వస్తువుగా చేసుకొని కథను రచించారు. ఈ కథంతా కూడా ఉత్తమ పురుషలో కొనసాగుతుంది.దళితుల ఆహారపు అలవాట్లను విమర్శించే వారికి సమాధానం చెప్పే కథ మీరెట్ల వెజ్జులు కథ.. "లోకో భిన్నరుచి అన్నట్లు" ఒకరికి నచ్చింది మరొకరికి నచ్చకపోవచ్చు. ఎవరి ఇష్టం వారివి. ఎవరి అభిప్రాయాలు వారివి అయినప్పటికీ సమాజంలో అన్ని విషయాలతో పాటు దళితుల ఆహారపు అలవాట్లపై తీవ్రవాద వివాదాలు చోటు చేసుకుంటున్నాయి. రచయిత్రి స్పష్టంగా ఈ కథ ద్వారా సమాజానికి మాంసం తినేవారు తక్కువ ఎలా అవుతారు మాంసంలోని కొవ్వు తినేవారు ఎక్కువ ఎలా అవుతారని సూటిగా ప్రశ్నిస్తుంది. ఇంకా"ఆవు వుచ్చను కూడా అమృతంగా తాగేమీకు,ఆవు మాంసం తినే మనషులు అపవిత్రమెట్లయింద్రు ఓసారి ఆలోచించండి"(మీరెట్ల వెజ్జులు? కథ:పుట:78) అని ప్రశ్నిస్తుంది. అలాగే రచయిత్రి చెట్లు కూడా జీవులే వాటి ఆకుల నుంచి వేర్లు దాకా కోసుకొని తినుడు వెజిటేరియనా? అని"మానవజాతి పశుపక్ష్యాదుల పచ్చి మాంసం తినే బతికింది. మనిషి తినీ బతికినయే తిండయినా అపురూపమే,గుడ్లు తింటూ వాటిని విభూతి పండ్లటారు చేపలు తిని జలపుష్పాలని అని అంటారు అవి వెజిటేరియన్ క్రిందకు ఎలా వస్తాయి అని ప్రశ్నిస్తుంది"(మీరెట్ల వెజ్జులు? కథ:పుట:78).

ప్రభుత్వ ఆధీనంలో పనిచేసే ఉద్యోగస్తులు ఎలాంటి భేషజాలు లేకుండా కులం మతం అనే ప్రభావం ఇవ్వకుండా సమాన హక్కులు ఐక్యంగా కలిసి ఉండాలి అనే విషయాన్ని అక్కడ ఉన్న కొందరు మరిచి ఒక దళిత సామాజిక వర్గానికి చెందిన ఈమెను ఆహారం విషయంలో అవమానించడం ఇట్లాంటి పరిస్థితులు నేటి సమాజంలో కూడా పలు సందర్భాలలో మనం చూడవచ్చు. ఇలా ఒక ఉన్నత స్థానంలో ఉన్న దళితమహిళ ప్రభుత్వ ఉద్యోగికి ఇట్లాంటి పరిస్థితులు ఎదురైతే సామాన్య ప్రజల పరిస్థితులు నేటి సమాజంలో ఎంత దుర్భరంగా ఉన్నాయో వారు ఎలాంటి ఇక్కట్లను అనుభవిస్తున్నారో,

ఎటువంటి అసమానతలను ఎదుర్కొంటున్నారో మనం ఆలోచించుకోవచ్చు. ఈ దేశాభివృద్ధిలో ఎక్కువగా పని చేస్తున్న కార్మికులు, కర్షకులు, సైనికులు, వివిధ రంగాలల్లో పనిచేసే బలహీనవర్గాల వారు ఎక్కువగా క్రిందిస్థాయి కులస్తులే అట్లాంటి తరుణంలో తమ శరీరాన్ని అన్ని విధాలుగా దృఢపరుచుకొని కష్టం చేసుకుని బ్రతుకుతున్న వారు తమకు నచ్చిన ఆహారాన్ని స్వీకరించవచ్చు కానీ వారి శ్రమను గుర్తించకపోగా వారు తినేతిండి పైనే దృష్టి పెట్టుకొని వాళ్లను అణచటానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న పరిస్థితులను మనం నేటి సమాజంలో చూడవచ్చు.

ఇలా రచయిత్రి తన జీవితంలో అనుభవించిన అనేక అవమాన సంఘటనలను సమస్యలను. క్రింది వర్గాల వాళ్లను తక్కువ స్థానంలో చూసే ఈ సమాజ పరిస్థితులను తెలియజేసే ప్రయత్నం చేశారు.

## 2.4.11. మా మాట గిట్లనే :

**ఇతివృత్తం:**

ఈ కథలో ముఖ్యపాత్ర అటెండర్ ఎల్లయ్య. అతనిది కరీంనగర్. ఎల్లయ్య కరీంనగర్ జిల్లాలో ఇరిగేషన్ కార్పొరేషన్ ఆఫీసులో పనిచేస్తున్న క్రమంలో అక్కడ ఉన్న ఉద్యోగులందరినీ తీసివేస్తారు. అందులో భాగంగా ఎల్లయ్యకు అటెండర్ జాబ్ ఇచ్చి హైదరాబాదులో ఒక ప్రభుత్వ ఆఫీసులో పోస్ట్ కల్పిస్తారు. ఆఫీస్ లో ఎల్లయ్య మాట్లాడే భాషను చూసి అందరూ ఎగతాళి చేస్తారు. ఆఫీసర్ కూడా పలుమార్లు తిడుతుంటాడు. ఎల్లయ్య కమ్మటి కరీంనగర్ తెలుగు భాషను తెలంగాణ యాసను కలిపి మాట్లాడుతాడు. రచయిత్రి ఎల్లయ్య భాష గురించి ఇలా అంటుంది."నీల్లతో కూడుకున్న మట్టిమాట ఎల్లయ్యది. నా మట్టి పొరల తరాల భాష ఎల్లయ్యభాష.ఎల్లయ్య మాట్లాడితే ... నిద్రపోయిన నా నరాలన్నీ వానబడిన నేలమ్మోలే పచ్చగా నవ్వినట్లుంటాది."(మా మాట గిట్లనే కథ: పుట:80)అని రచయిత్రి భాషా విశిష్టతను పేర్కొంటుంది. వాళ్ల ఆఫీసులో పనిచేసే వాళ్ళల్లో ఎక్కువగా తెలంగాణ ప్రాంతానికి చెందినవారు అటెండర్లుగా, నాలుగో తరగతి ఉద్యోగులుగా ఉండి ఆఫీసర్లు అందరూ ఆంధ్ర ప్రాంతానికి చెందిన వారే ఉంటారు.

ఒకరోజు ఎల్లయ్య వాళ్ళ ఆఫీసర్ తో "సారు.. పొద్దుగాల నీతోటి మాట్లాడినోళ్ళు మల్ల వచ్చింద్రు నిన్ను కలిసేదానికి తోల్కరంమంటారా సారు"(మా మాట గిట్లనే కథ: పుట:82) అని తన అంటాడు. అప్పుడు ఆఫీసర్ సార్ ఎల్లయ్యతో ఏం మాట్లాడుతున్నావ్, ఏం భాష నీది, నువ్వు అని మాట్లాడుతావేంది ఏకవచనంగా..అని ఎల్లయ్యను తిడతాడు అప్పుడు ఎల్లయ్య మీరు ఒక్కరే ఉన్నారు కదా నువ్వు అనకుండా మీరని ఎలా అనాలి అని అంటాడు. "చత్ డోంటాక్. ఎవడ్రా నీకు ఉద్యోగం ఇచ్చింది తోల్కరావడం ఏంటి పశువుల్ని తోల్కకొచ్చినట్లు గెటవుట్"(మా మాట గిట్లనే కథ: పుట:82) అని గట్టిగా తిట్టి ఎల్లయ్యకు మెమో జారీ చేస్తాడు. ఎల్లయ్య మేము పేపర్ తీసుకొని వాళ్ళ ఆఫీసులో పనిచేసే

రచయిత్రి దగ్గరికి అలాగే నాలుగో తరగతి ఉద్యోగ సంఘంలో ఫిర్యాదు చేసి జరిగిన విషయాన్ని చెప్పి ఉద్యోగులంతా ఎల్లయ్యకు జరిగిన పరిస్థితిని గమనించి అతనికి న్యాయం చేయటానికి ప్రయత్నిస్తారు ఇంతటితో ఈ కథ ముగుస్తుంది.

**విశ్లేషణ:**

ఈ కథలో రచయిత్రి భాషాపరంగా, ప్రాంతీయ పరంగా తెలంగాణ ప్రజలు ఉద్యోగులు వివిధ ప్రాంతాలలో ఎదుర్కొన్న సమస్యలను అవమానాలను భాషాపరమైన ఇబ్బందులను తెలియజేసే ప్రయత్నం చేశారు. కథ ద్వారా రచయిత్రి ఉద్యోగంలో చేరినప్పుడు ఆమెకు ఎదురైన అనుభవాలను గుర్తు చేసుకుంటూ ఎల్లయ్యకు నాలుగోతరగతి ఉద్యోగులైన అండగా ఉన్నారు కానీ నాకు ఎన్జీవో లో ఎవరు అండగా లేరని ఇట్లాంటి అనేక సమస్యలను ఎదుర్కొన్నానని తెలిపే ప్రయత్నం చేశారు. అలాగే ఆమె వేష, భాష, కట్టుబొట్టును చూసి అందరూ ఎగతాళి చేసే వారిని ఆ చూపులకు ఉద్యోగం వదిలిపోవాలని అనిపించేదని సమాజంలో నేటికీ కూడా అక్కడక్కడ ఇలాంటి పరిస్థితులు ఉన్నాయని కథ ద్వారా తెలిపే ప్రయత్నం చేశారు. ఆఫీసులో ఎల్లయ్యకు జరిగిన విషయాన్ని గూర్చి పూర్తిగా తెలుసుకొని ధైర్యంగా ఉండమని తనకు న్యాయం జరిగే వరకు అతని వెంటఉండి ఎల్లయ్యకు మనోధైర్యాన్ని కల్పించే ఆమె పట్టుదలను మనం గమనించవచ్చు. తెలంగాణ ప్రాంతానికి చెందిన వారు కాబట్టి వారు పక్కాగా తెలంగాణ యాస భాష ఉపయోగించి మాట్లాడుతారు. ఇక్కడ ఉద్యోగం ముఖ్యం కానీ భాషదేముంది ప్రాంతాలను బట్టి భాషా యాస మారుతూ ఉంటుంది ఇలా ఉన్నత చదువులు చదువుకున్న వారే క్రింది ఉద్యోగులపై భాషా పట్ల వ్యతిరేకతను చూపిస్తే ఇంకా చదువుకోని అజ్ఞానులు రాజకీయాలలో ఉన్న వారు ఎలాంటి దౌర్జన్యాన్ని చేస్తున్నారో వారి సమస్యలకు ఎంతమంది సతమతమయి బతుకుతున్నరో సమాజంలో మనం గమనించవచ్చు.

ఏళ్ల కాలం నుండి వస్తున్న భాష అది. ఆంధ్ర ప్రభుత్వ ఉద్యోగులు కోస్తాంధ్ర భాషను ప్రధానంగా చేసుకొని మాట్లాడి తెలంగాణలో కూడా వారి భాషకే ఎక్కువగా ప్రాధాన్యతను ఇవ్వాలని తమ భాషను ఇక్కడి ప్రజలపై ఎక్కువగా ప్రభావం చూపించేటట్లు మాట్లాడి నాటి కాలంలో తెలంగాణ ప్రజల గ్రామీణ భాషను అవహేళన చేసే పరిస్థితులను కథ ద్వారా మనం తెలుసుకోవచ్చు. గ్రామీణ ప్రాంతంలో పుట్టి పెరిగిన ఎల్లయ్య తమ పూర్వీకులు మాట్లాడే భాషనే ప్రధానంగా నేర్చుకొని మాట్లాడితే ఆఫీసర్ తన పట్ల ప్రవర్తించిన తీరు చాలా సిగ్గుచేటు గా ఉంటుంది. ప్రభుత్వ ఉద్యోగులలో అందరూ సమానం అనే విషయం ఈ కథలో పొసగదు. నాటి సమాజంలో ఉద్యోగుల స్థాయిలో వ్యత్యాసాలు ఏ విధంగా ఉన్నాయో పై స్థాయి అధికారుల పెత్తనం క్రింది స్థాయి ఉద్యోగులపై ఎలా ఉన్నదో ఈ కథ ద్వారా మనం తెలుసుకోవచ్చు. ఎల్లయ్య అలా తన బాధను చెప్పుకుంటూ "ఆఫీసులో పని చేయాలి వాళ్ళ ఇంటికాడ నల్లాబిల్లు, కరెంట్ బిల్లు, ఇంటిబిల్లు, ఆపన్నులు, ఈపన్నులు కట్టాలిమేమే పదిసార్లు చాయ్ తెవలే, కప్పులు కడగలే ఆఫీసులో ఎంగిలికంచాలు కడగాలి మాకంటే వాళ్ళింటికాడ కుక్కలు రాజబత్కు బత్కుతయి".(మా మాట గిట్లనే కథ:పుట:81) అనితన బాధను చెప్పుకుంటాడు. వాస్తవానికి నేటి సమాజంలో ఇట్లాంటి పరిస్థితులు అనేక ప్రభుత్వ ఆఫీసులల్లో ఇతరత్రా రంగాలలో కూడా

ఉన్నాయి. వాళ్లు కూడా ఉద్యోగస్తులే అని మరిచి వారిపై చిన్న చూపుచూసి వారి వయసును కూడా దృష్టిలో పెట్టుకోకుండా అవమానించే పరిస్థితులను చూడవచ్చు.

తెలంగాణ ప్రాంత ప్రజలు ఒక్కరే ఉంటే 'నిన్ను' అని ఇద్దరు లేక ఎక్కువ మంది ఉంటే 'మీరు' అని అంటారు ఇది వాస్తవం. కానీ కొంతమంది అలా జీర్ణించుకోలేరు ఎందుకంటే వాళ్ల మనోభావాలు దెబ్బతింటాయని ఈ సమాజంలో అట్లాంటి వ్యక్తులు చాలా వరకు ఉన్నారు. ఇలా రచయిత్రి ప్రతి చిన్న విషయాలను తనకు జరిగిన,తను చూసిన పరిస్థితులను విషయాలను సమాజంలోని క్రింది వర్గాలల్లో జరిగే అవమానాలను, అసమానతలను తెలియజేసే ప్రయత్నం చేశారు.

## 2.4.12. ఆదర్శ విధ్వంసం:

**ఇతివృత్తం:**

ఈ కథలో రచయిత్రి సమాజంలో నెలకొల్పబడిన ఆదర్శ వివాహం అనే కొత్త ముసుగులోని లోపాలను తెలియజేసే ప్రయత్నం చేశారు. కథలో ప్రధానపాత్ర జ్యోతిరాణి. ఆమెొక దళితమహిళ. చిన్నప్పటినుండి ఎంతో కష్టపడి చదివి ప్రభుత్వ లెక్చరర్ ఉద్యోగాన్ని సంపాదిస్తుంది వాళ్లది విశాఖపట్నం దగ్గర చిన్న మారుమూల గ్రామం. రచయిత్రి తన స్నేహితురాలు జ్యోతిరాణికి జరిగిన పరిస్థితులను ప్రధానంగా చేసుకొని కథనం రాయడం జరిగింది. వారిద్దరి పరిచయం ఒకసారి దళిత రచయిత్రుల సమావేశంలో జరుగుతుంది. అక్కడ వచ్చిన జ్యోతిరాణి తన ప్రసంగం ద్వారా తనకు జరిగిన అన్యాయాన్ని తెలియజేస్తూ ఆమెకు ఉద్యోగం వచ్చిన తర్వాత ఆదర్శ వివాహం చేసుకొని నిన్ను బాగా చూసుకుంటానని ప్రమాణం చేసి పెళ్లి చేసుకుంటాడు ఒకపెద్ద సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కొన్నిరోజులకు ఆమెను రంగురంగుల అభ్యుదయ ఆదర్శాల్లో ముంచి నమ్మించి ఒకరోజు తన పెట్టేబేడాతో పాటు తన ఆనవాళ్లను కూడా పగడ్బందీగా సర్దుకొని వెళ్ళిపోతాడు. అప్పుడు రచయిత్రి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే బాగుండేది కదా అని సలహా ఇస్తే అప్పుడు ఆమె"తప్పిపోతే వెతుకోవచ్చు,తప్పించుకొని పోతే ఎక్కడ వెతకాలి,ఎట్లా వెతకాలి,వెతికినా ప్రయోజనం ఏంటి, నన్ను భార్యగా స్వీకరించాలని లేని ఆ మనిషిని ఎతికినా ప్రయోజనం లేదు"(ఆదర్శ విధ్వంసం కథ:85) అని చెప్తుంది.

తర్వాత రచయిత్రి కొన్ని రోజులకు విశాఖపట్నం వెళ్లి జ్యోతిరాణిని పలకరించి రావాలని అనుకుంటుంది. అంతలోనే తన వేరే మిత్రురాలు శాంతి ఫోన్ చేసి మన మిత్రురాలు జ్యోతిరాణి తన ఇంట్లో ఆత్మహత్య చేసుకుందట.ఆ ఆత్మహత్య చేసుకుని కూడా మూడునెలలు అయిందంట మనకు ఎవరూ చెప్పలేదు మా ఆఫీసులో ఒక అతను చెప్పాడు అని చెప్పి ఫోన్ పెట్టేస్తుంది. రచయిత్రి ఆమాటలు విని చాలా బాధపడి జ్యోతిరాణి చివరి కోరికగా తన రచనలను దగ్గర చేసుకొని ఒక సంకలనంగా తీసుకురావడానికి ప్రయత్నం చేస్తుంది. ఇంతటితో ఈ కథ ముగుస్తుంది.

**విశ్లేషణ:**

ఈ కథ ద్వారా సమాజంలో క్రిందిస్థాయి దళిత మహిళలు ఆదర్శ వివాహ ముసుగులో ఏవిధంగా అన్యాయాలకు గురవుతున్నారన్న విషయం మనం స్పష్టంగా అర్థం చేసుకోవచ్చు. ప్రధానంగా ఆదర్శ కులాంతర వివాహాల్లోని ఆధిపత్య కుల పితృస్వామ్యమే జ్యోతిరాణి ప్రాణాన్ని గుట్టు చప్పుడు కాకుండా గుటుక్కున మింగుతుందనే విషయం స్పష్టంగా అవగతం చేసుకోవచ్చు. ఈ సమాజంలో ఒక జ్యోతిరాణి మాత్రమే కాకుండా అనేక మంది మహిళలు ఈ పరిస్థితులను ఎదుర్కొంటున్నారు."కిందికులం మగవాళ్ళను పెళ్లి చేసుకున్న పెద్దకులం ఆడవాళ్లు సుఖంగానే ఉంటారు కానీ పెద్దకులం మగవాళ్ళను పెళ్లి చేసుకున్న క్రింది కులం మహిళలు అనేక ఇక్కట్లు భరిస్తూ అనేక అవమానాలను సూటిపోటి మాటలను కొన్ని కొన్ని సందర్భాలలో ఆత్మహత్యే బాగుంటుందని బలవంతంగా మరణించిన పరిస్థితులను మనం నేటి సమాజంలో కూడా చూడవచ్చు". ఇలా తమ ప్రాణాలను మధ్యలోనే వదిలి వెళ్ళిన వారిలో జ్యోతిరాణి కూడా ఒకటిగా నిలిచిపోయింది. తన జీవితంలో ఎందుకు వచ్చాడో తెలియదు వచ్చి కూడా ఆమెతో ఎన్ని రోజులు ఉన్నాడు ఆమెను నయవంచనకు గురిచేసి మారు మాట్లాడకుండానే వెళ్ళిపోయినా అలాంటి మృగాలు ఎన్నో ఈ సమాజంలో ఉన్నాయి. ఇలా చరిత్రలో ఎన్నో మంది మహిళలు తమ తనువును చాలించారు. సమాజ అభ్యున్నతిలో ప్రధానపాత్ర దళిత మహిళలది.

ఇలా క్రిందిస్థాయి మహిళల జీవితాల్లో సంభవించే పరిస్థితులను చాలా ప్రస్ఫుటంగా రచయిత్రి తెలియజేశారు. జ్యోతిరాణి ఎంతటి మనోవేదనకు గురైందో ఎంత నరకం అనుభవించిందో మానసికంగా, శారీరకంగా ఆమె పడిన రోదనను మనం కథ ద్వారా తెలుసుకోవచ్చు. ఆత్మహత్యలే అన్ని సమస్యలకు పరిష్కారం కాదు పోరాడే తత్వాన్ని మహిళలు అలవర్చుకోవాలని సమాజంలో అందరిలాగానే చైతన్యవంతంగా ఉంటూ తమ హక్కుల సాధనకై పోరాడుతూ జీవించాలి అని రచయిత్రి తన భావాన్ని తెలుపుతు జ్యోతిరానికి తీవ్ర అన్యాయాన్ని మిగిల్చిన ఆ మృగాన్ని శిక్షించాలి అప్పుడే ఆమెకు న్యాయం జరుగుతుందని భావిస్తుంది. సమాజంలో కుల,మత, ప్రాంతీయ బేధాలను విడిచి అన్ని వర్గాల ప్రజలు సమానంగా ఉన్నప్పుడే సమాజం అభివృద్ధిని అందుకుంటుందనే విషయం మనకు కథ ద్వారా తెలుస్తుంది. ఈ సమాజంలో కులం అనే భావన స్పష్టంగా ఉంది. అలాంటప్పుడు అణగారిన క్రింది వర్గాలైన ప్రజలను సహజంగా తమ ఇండ్లలోకి రానివ్వని పై సామాజిక వర్గానికి చెందినవారు సమాజంలోని విచ్ఛిన్న వర్గాలుగా పిలవబడే దళిత గిరిజన బలహీనవర్గాల మహిళల పట్ల అసహ్యంగా ఎందుకు ప్రవర్తించాలి వారి మానప్రాణాలను ఎందుకు హరించాలి. ఆ మహిళలు దగ్గరకు రాగానే కులంఅనే భావన స్పష్టంగా చూపించి ఆ మహిళలతో సహజీవనం చేసేటప్పుడు ఆ భేదం ఎందుకు వాళ్లలో కన్పించదు. క్రిందిస్థాయి స్త్రీలపట్ల వారు ఎలాంటి అభిప్రాయాలను కలిగి ఉన్నారో కథలో జరిగిన మానసిక సంఘర్షణలను దృష్టిలో పెట్టుకొని మనం స్పష్టంగా అర్థం చేసుకోవచ్చు.

### 2.4.13. రోట్లెబడ్డ తల్కాయలు:

**ఇతివృత్తం:**

ఈ కథలో ముఖ్యపాత్రలుగా మల్ రెడ్డి,రాధమ్మ ఇద్దరు భార్య భర్తలు వీరు రెడ్డికులస్తులు. బక్కన్న, సారక్కల కూతురు కమల వీరు మాదిగకులస్తులు. గ్రామంలో మల్ రెడ్డి పెద్ద భూస్వామి. కులబలం, రాజకీయబలం, ఆర్థికంగా చాలా స్థిరంగా బలంగా ఉంటాడు. అతనికి ఇద్దరు అమ్మాయిలు ఒక అబ్బాయి ఉంటారు. అందరూ పెళ్లిళ్లు చేసుకునే స్థిరపడిపోతారు అయితే పట్నంలో ఉంటున్న మల్ రెడ్డి బిడ్డకు ఒక అమ్మాయి జన్మిస్తుంది. ఆ అమ్మాయి ఆలనాపాలనా చూసుకోవడానికి ఒక పని పిల్ల కావాలని వాళ్ళ నాన్నగారితో చెప్తుంది. కొన్ని రోజులకు మళ్ళీ ఆ విషయాన్ని మల్ రెడ్డి భార్య గుర్తు చేయగా ఈరోజు ఎలాగైనా ఈ విషయం తేలిపోవాలని అనుకోని ఊరిలో వెళ్లి పది నుండి పన్నెండు సంవత్సరాల అమ్మాయి ఎవరికి ఉందని ఆరా తీస్తాడు. సాకలి,మంగలి,గొల్లవారిని అడిగితే మా అమ్మాయికి ఈ సంవత్సరం పెళ్లి చేస్తున్నాం అని అందరూ ఏదో ఒక కారణం చెప్పి తప్పించుకుంటారు. తర్వాత మాదిగ బక్కన్న కూతురు ఉందని ఎవరో చెబితే బక్కనను పిలిచి అడుగుతాడు. అయితే బక్కన్న మల్ రెడ్డికి మూడువేలరూపాయల బాకీ ఉంటాడు. బక్కన్న వచ్చిన తర్వాత మల్ రెడ్డి ఈ సంవత్సరం కూడా బాకీ తీరుస్తావా ఏంటని అడిగితే వచ్చే సంవత్సరం పంట మీద ఇస్తా పటేలా అని అంటాడు. సరే కానీ నీ బిడ్డ ఏం చేస్తున్నది అంటే చదువుకుంటుందని ఈ సంవత్సరం ఏడో తరగతని చెప్తాడు బక్కన్న. మీరు బాగానే తెలివితేటలతో చదువుకుంటున్నారు కానీ నా బాకీ మాత్రం తీర్చవ్ అని చెప్పి రెండు సంవత్సరాలు నీ బిడ్డను మా అమ్మాయి ఇంటికి పంపిస్తే నీకునాకు బాకీ ఉండదని చెప్తాడు. అప్పుడు బక్కన్న చదువుకుంటున్న నా బిడ్డను ఎలా పంపాలి పటేలా అని అడగగా మీ అమ్మాయినీ ఎలాగైనా పంపు లేదా నా బాకీ డబ్బులు మొత్తం ఇవ్వు ఏదో ఒకటి రెండుమూడు రోజుల్లో ప్రయాణం కావాలి అనిచెప్పి వెళ్ళిపోతాడు. జరిగిన విషయాన్ని మాదిగ బక్కన్న ఇంట్లో తన భార్య సారక్కతో చెప్తాడు.

బక్కన్న కూతురు చాలా తెలివిగలది స్కూల్లో బాగా చదువుతుంది. అందుకనే పక్క గ్రామంలో పాఠశాలలకు పంపించి చదివిస్తున్నారు వారు. ఇప్పుడు ఏంచేయాలని భార్యాభర్తలిద్దరూ ఊరంతా ఒక మూడు వేలరూపాయల అప్పుకోసం వెతికినా కూడా ఎవరు ఇవ్వరు. జరిగిన విషయాన్ని తెలుసుకున్న బక్కన్న కూతురు కమల ఎంతో బాధపడి తన విద్యను త్యాగం చేయడానికి సిద్ధమయి పట్నం పోవడానికి సిద్ధమవుతుంది ఇంతటితో కథ ముగుస్తుంది.

**విశ్లేషణ:**

ఈ కథలో ప్రధానంగా ఆనాటి భూస్వామ్య వ్యవస్థలో దొర, పటేల్ అని పిలవబడే ఆ సమాజంలో కింది కులాలైన దళిత ప్రజలు వారికి బానిసలుగా ఉంటూ తమ బిడ్డలను కూడా పటేల్ దొరల బిడ్డలకు వెట్టిచాకిరి చేయడానికి ఏర్పడిన పరిస్థితులను ప్రధానంగా చూపించడం చేశారు.

కథలో మాదిగ బక్కన్న తన కూతురు బాగా చదివి ఉద్యోగం సంపాదించి బ్రతికితే తనకు కూడా చాలా ఆసరాగా ఉంటుందని అనుకుంటాడు కానీ అతని ఆశలు అడియాశలుగా మిగిలిపోతాయి. ఎలాగైనా మల్ రెడ్డి బాకీ తీర్చి కూతురిని చదివించాలి అనుకుని ఏమైనా అమ్ముదామంటే శరీరం మీద ఒక నల్లపూస రాయి కూడా లేదు ఇట్లాంటి బతుకులు మనవని బక్కన్న భార్యాభర్తలు బాధపడతారు. నేటికీ కూడా ఇట్లాంటి పరిస్థితులు కొన్ని కుటుంబాల్లో మనకు కనిపిస్తాయి. దేశానికి స్వాతంత్ర్యం రాకముందు బానిసలుగా ఎట్టిచాకిరి జీవితాన్ని అనుభవిస్తూ అనేక అవమానాలను, సమస్యలను ఎదుర్కొంటూ జీవితమంతా దళితులు నాటి పైసామాజిక వర్గానికి చెందిన ప్రజలకు వారి జీవితాన్ని ధారాదత్తం చేస్తే స్వతంత్రం వచ్చిన తర్వాత కూడా నేటి వరకు దళితుల జీవితాల్లో నేను మార్పులు సంభవించలేదు. గ్రామీణ స్థాయిలో కుల వివక్ష, ఇట్లాంటి మల్ రెడ్డి పెత్తనం అనేది నేటికీ కొన్ని కుటుంబాలు ఎదుర్కొంటున్నాయి. ప్రధానంగా దళితులు ఎక్కువగా చదువుకోవద్దు వారికి జ్ఞానం వస్తే మనం ప్రభుత్వాలను గ్రామాలను పాలించలేమని స్వార్థంగా ఆలోచించే మల్ రెడ్డి లాంటోళ్లు ఉన్నంతకాలం కమల లాంటి ఆణిముత్యాలు కనుమరుగు అవుతుంటాయి అనే విషయం స్పష్టంగా అర్థం అవుతుంది. మాదిగ బక్కన్న భార్యకు గ్రామంలో ఎవరు అప్పు ఇవ్వలేదు ఇక పరిస్థితి చేయి దాటిపోయిందని ఇలా అంటుంది "రోట్లే తలపెట్టి రోకండ్లకు మారు మగ్గితేమున్నది ఎక్కడ దొరక్కపాయే బిడ్డను పంపుదా రోండెండ్లేనాయో "(రోట్లెబద్ద తల్కాయలు కథ: పుట:92). ఇలా అన్ని విషయాలలో పరిస్థితులలో దళితులు తగ్గుతూ తమ ఆస్తిత్వాలను చంపుకుంటూ జీవిస్తున్నారనే విషయం మనకు అర్థమవుతుంది. తమ అవసరాన్ని ఆసరాగా తీసుకొని బక్కన్న పై బలవంతంగా తన అజమాయిషిని చెలాయించిన మల్ రెడ్డి వ్యక్తిత్వం ఎలా ఉన్నదో మనం తెలుసుకోవచ్చు. మల్ రెడ్డి లాంటి పెద్ద మనసులు తమ కులంలోని అమ్మాయిలను వారి బిడ్డ దగ్గరకు పంపొచ్చు కానీ క్రింది కులాల వారే తమకు బానిసలుగా ఉండి తమ పనులు చేయాలి అని స్వార్థంగా ఆలోచిస్తున్నారు.మాదిగ బక్కన్న కూతురు కమల యొక్క పరిస్థితిని తెలుసుకొని వాళ్ళ స్కూల్ మాస్టారు "అయ్యో మల్లో వజ్రం తునక సదువు సట్టబండలైపాయే గదా"(రోట్లెబద్ద తల్కాయలు కథ: పుట:93) అని తల్కాయ పట్టుకుంటాడు. ఇట్లాంటి పరిస్థితులను దళితులే కాకుండా క్రింది కులాలలో గిరిజన బహుజన కులాలు కూడా ఈ సమస్యను అనేక సందర్భాలలో ఎదుర్కొన్నారు.

సమాజం అభివృద్ధి చెందుతున్నప్పటికీ క్రింది కులాల వారు అనేక ఇక్కట్లను ఎదుర్కొంటూ జీవితం నిత్య పోరాటమని భావించుకుంటూ తమకున్నంతలోనే కాలాన్ని గడుపుతూ కొన్ని సంవత్సరాలుగా వెనుకబాటుతనాన్ని అనుభవిస్తున్నారు. సామాజికంగా, రాజకీయంగా, విద్యా వ్యాపార రంగాలలో కూడా నేడు దేశంలో విపత్కర పరిస్థితులను క్రింది కులాల ప్రజలు ఎదుర్కొనే సందర్భాలను మనం స్పష్టంగా చూస్తున్నాం. దేశ పురోగతిలో దళిత శ్రామిక మహిళల పాత్ర ఎంతగానో ఉంది కానీ నానాటికి వాటిని గుర్తించకపోగా ఇలా వారి జీవితాలు మధ్యలోనే మధ్యస్థంగా ముగిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితులు మారినప్పుడే అందరికీ విద్యా అవకాశాలు అంది వారి ఎదుగుదలకు తోడ్పడే అవకాశాలు ఉంటాయి.

### 2.4.14. మొండి వైదిగం:

**ఇతివృత్తం:**

ఈ కథలో ప్రధాన పాత్రగా సుశీల. ఆమె మలక్ పేట గ్రామపంచాయతీలో సపాయి కార్మికురాలు. ఆమెకు ఆ ఉద్యోగం తన భర్త రాత్రిపూట పొలానికి నీళ్లు పెట్టబోయి కరెంటు తగిలి చనిపోతే ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగం కింద వస్తుంది. సుశీలకు ఒక అమ్మాయి అబ్బాయి ఉంటారు. గ్రామంలో తడి పొడి చెత్తను తీసి ఊరిబయట వేయడం ఆమెపని. ఇలా ఆరోజు పని ముగించుకొని ఇంటికి వస్తుంది. వచ్చిన కాసేపటికి పక్కింటి నక్కల మల్లయ్య అనే వ్యక్తి వచ్చి సుశీల నీ బిడ్డ రమేష్ కు దెబ్బ తగిలిందని మండల ఆఫీసులోనీ హాస్పటల్ కు తీసుకెళ్లారని చెబుతాడు. తర్వాత సుశీల కూతురు కూడా పరిగెత్తుకుంటూ వచ్చి అన్నకు దెబ్బ తగిలిందని చెప్తే వెంటనే సుశీల ఇరుగుపొరుగు వాళ్లను ఒక ఐదువేల రూపాయలు అడిగి వెళ్తుంది. హాస్పటల్ లో ఉన్న రమేష్ కాళ్లకు దెబ్బగట్టిగా తగిలి రక్తంకారుతూ ఉంటుంది. వారు జిల్లా ఆసుపత్రికి తీసుకెళ్లండి అని చెబితే అంబులెన్స్ లో అక్కడికి తీసుకెళ్తారు అక్కడ డాక్టర్ రమేష్ పరిస్థితిని చూసి చాలా పెద్ద దెబ్బ తగిలింది ఆపరేషన్ చేయడానికి సరైన సదుపాయాలు ఇక్కడ లేవు మీరు వెంటనే పెద్ద ఆసుపత్రికి వెళ్ళండి లేదంటే కాలు తీసేస్తామని చెప్తాడు. ఆ మాటలకు సుశీల బోరున ఏడుస్తూ ఎలాగైనా మీరే చూడండని చెప్తుంది. ప్రవేట్ హాస్పటల్ కు పంపిస్తే అక్కడ డబ్బులు చాలా ఖర్చుతో కూడుకొని ఉంటుంది. బిడ్డకాలు కావాలంటే వెళ్ళండి అంటాడు. చేసేదేమీలేక సరే అని సుశీలతోపాటు వచ్చిన రమేష్ మిత్రులు పోవడానికి సిద్ధమై డాక్టర్ కృష్ణమూర్తి వాళ్లకు రామ్ మెడికల్ ఇన్స్టిట్యూట్ కు వెళ్ళండి అక్కడ డాక్టర్ కేశవరెడ్డి ఉంటాడు అతనికి ఈ లెటర్ చూపియండి అని చెప్పి ఆసుపత్రికి పంపిస్తాడు.

డాక్టర్ కేశవరెడ్డి పేషెంట్ పరిస్థితిని చూసి వెంటనే ఆపరేషన్ చేయాలి లేకపోతే కాలు తీసేయాలి ఆపరేషన్ కు యాభైవేల రూపాయలు అవుతాయని వెంటనే కట్టండని చెప్తే ఇప్పటికిప్పుడు మేము కట్టలేమని సుశీల కన్నీటి పర్యంతం అయ్యి డాక్టర్ తో చెబుతుంది. డబ్బులు కడితేనే ఆపరేషన్ చేస్తారు ఇక మీ ఇష్టమని చెప్పి వెళ్ళిపోతాడు. సుశీల బ్రతిమాలిన వినకుండా వెళ్ళిపోతాడు డాక్టర్. రాత్రికిరాత్రి సుశీల ఇంటికి చేరుకొని ఎలాగోలా యాభైవేల రూపాయలు సంపాదించుకొని ఆస్పత్రిలో కట్టిన తర్వాత ఆపరేషన్ చేస్తారు. కాలు సెప్టిక్ అయిందని కాలు తీసేస్తారు. రమేష్ మొండి కాలును చూసి గుండెనిండా కన్నీటితో ఏడుస్తూ హాస్పటల్ మోసాన్ని గ్రహించి రమేష్ మిత్రులు హాస్పటల్ అద్దాలను పగలగొడతారు ఇంతటితో కథ ముగిస్తుంది.

**విశ్లేషణ:**

నేటి సమాజంలో జరుగుతున్న వాస్తవ పరిస్థితులను జరిగిన విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ కథలో తెలిపే ప్రయత్నం చేశారు. ప్రధానంగా సమాజంలో పేద, మధ్యతరగతి, క్రిందిస్థాయి ప్రజలు ఏ స్థాయిలో దోపిడీకి

గురవుతున్నారో, కార్పొరేట్ హాస్పటల్ యాజమాన్యం వారిని దోచుకుంటున్న తీరును తెలియజేశారు. సుశీల సపాయి కార్మికురాలు అయినప్పటికీ బిడ్డ కాలును ఎలాగైనా కాపాడుకోవాలని తన స్థాయికి మించి అప్పుచేసి డబ్బులు ఇచ్చిన కూడా ఆమెకు న్యాయం దక్కదు. డబ్బులు ఇస్తేనే ఆపరేషన్ చేస్తాం లేకపోతే లేదని కర్కశంగా డాక్టర్ ప్రవర్తన సమాజంలో కొంతమంది డాక్టర్ల వ్యక్తిత్వాలు ఎలా ఉంటాయో మనం అర్థం చేసుకోవచ్చు. అప్పటికప్పుడు ఆపరేషన్ చేస్తే కాలు సెట్ అయ్యేది. సెప్టిక్ అయిన తర్వాత చేస్తే ఏం లాభం. రమేష్ మొండి కాలును చూసి సుశీల "హయ్యో కొడుకా కాలు కొట్టేసే దానికి కెందుకత్తిమీర అందరూ గల్సి నిన్ను కుంట్టోన్ని చేసేగదరా గి పవేటు దావకాండ్లు మునిగిపోను"(మొండి వైదిగం కథ:పుట:102) అని తిట్టుకుంటుంది. కాళ్లకు పెద్ద దెబ్బ తగిలిన ఆరుగంటల లోపే ఆపరేషన్ జరగాలి లేకుంటే పాదమంతా సెప్టిక్ అయ్యి కాలు తీసేసే పరిస్థితి ఏర్పడుతుందన్న విషయం డాక్టర్లు సుశీలకు చెప్పకుండా డబ్బు కొరకే ఆశపడి వారి నిర్లక్ష్యం వల్ల చివరకు రమేష్ కాలు పోగొట్టుకుంటాడు. ఇలా అనేకమంది ప్రైవేట్ హాస్పటల్స్ లో చికిత్సకు నోచుకోకుండా తమ ప్రాణాలను కూడా వదిలిన వారు ఈ సమాజంలో ముఖ్యంగా బలహీన వర్గాలలో ఎక్కువగానే ఉన్నారనే విషయం కథ ద్వారా మనం గ్రహించవచ్చు.

ఈ సమాజంలో వైద్య వృత్తిలో అవినీతి ఎక్కువగా పేరుకుపోయి బడుగు బలహీన వర్గాల ప్రజలకు సరైన సమయంలో చికిత్సలు అందక వారు ప్రవేట్ హాస్పటల్లో చూపించుకోలేక వర్ణనాతీతమైన బాధలను అనుభవించే పరిస్థితులను ఈ సమాజంలో చూడవచ్చు మనం. ఈ వ్యవస్థలో పేరుకుపోయిన ఈ విధానాలు సమూలంగా మార్పు చెందితేనే ప్రతి బలహీన వర్గ ప్రజలకు న్యాయం దక్కుతుందనే విషయాన్ని స్పష్టంగా మనకు కనిపిస్తుంది.ప్రభుత్వ హాస్పిటల్లో సదుపాయాలు ఉన్నా కూడా డబ్బులకు ఆశపడి కమిషన్ కొరకు డాక్టర్ కృష్ణమూర్తి ప్రవర్తనను కథలో మనం తెలుసుకుంటూ నేటి సమాజంలో కూడా ఇట్లాంటి డాక్టర్స్ చాలామంది ఉన్నారని వైద్య వృత్తిని వ్యాపారం చేసుకుని పేద ప్రజల పట్ల దయా, కరుణ లేకుండా చూపించేవారు అనేకమంది సమాజంలో ఉన్నారన్న విషయాన్ని తెలుసుకోవచ్చు.

ఈ దేశం ఎంత అభివృద్ధి చెందుతున్న కూడా దేశంలో పనిచేసే దళిత బహుజన బడుగు బలహీన వర్గాల ప్రజల పరిస్థితి ఎలా ఉందంటే ఎక్కడైనా ప్రమాదం జరిగినప్పుడు ప్రభుత్వ హాస్పటల్ కు తీసుకెళ్లిన తర్వాత ఆపరేషన్ చేస్తే ఫలితం దక్కుతుందని తెలిసినా కూడా కొంతమంది డాక్టర్లు నేటి సమాజంలో కేవలం డబ్బు కొరకే ప్రైవేట్ యాజమాన్యంతో ఒప్పందం కుదుర్చుకొని వారి శరీర భాగాలు అమ్ముకునే పరిస్థితులను కూడా చూడవచ్చు నేడు. ఇలా రచయిత్రి తాను చూసిన సంఘటనలను పరిస్థితులను నాటి డాక్టర్ల నిర్లక్ష్యం, ప్రైవేట్ ఆస్పత్రి యాజమాన్యం మోసం ద్వారా సుశీల అనుభవించిన బాధను సమాజానికి తెలియజేసే ప్రయత్నం చేశారు.

### 2.4.15. పాయిదేర్లతనం:

**ఇతివృత్తం:**

సమకాలీన సామాజిక వ్యవస్థలో బలవంతులకు, బలహీనులకు మధ్య స్పష్టమైన తేడాలు చూపించే కథ ఇది.

ఈ కథలో ప్రధాన పాత్ర కరుణ. ఆమె హైదరాబాద్ డి.జి.పి.ఆఫీసులో అటెండర్ గా పనిచేస్తుంది. రచయిత్రి తరచుగా ఆఫీసుకు వెళ్లి వస్తున్న క్రమంలో ఒకరోజు బస్సులో కరుణతో పరిచయం ఏర్పడుతుంది. మరొకసారి కలిసినప్పుడు కరుణని పలకరించి ఏ ఉద్యోగం చేస్తున్నారు మీరు ఎక్కడ ఉంటారని అడిగితే మేము అంబేద్కర్ కాలనీలో ఉంటాము నాకు ఇద్దరు అమ్మాయిలు ఒక అబ్బాయి చిన్నప్పుడే వివాహం జరిగిందని చెప్తూ తన భర్త ఒక పోలీసు ఉన్నతాధికారి దగ్గర డ్రైవర్ గా పనిచేస్తూ ఇటీవల కాలంలో ఆ పోలీస్ అధికారిని చంపడానికి నక్సలైట్లు బాంబులు పెడితే ఆ ప్రమాదంలో అ పోలీస్అధికారితో పాటు గన్ మెన్, నా భర్త డ్రైవర్ చనిపోయారని చెప్తుంది. తర్వాత ప్రభుత్వం వెంటనే స్పందించి ఎక్స్గ్రేషియా ప్రకటించి ఉండటానికి బంజారాహిల్స్ లో ఇంటిస్థలం, ఉద్యోగ సదుపాయం కల్పించి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారని అవి ఆచరణకు సాధ్యం కాలేదని చెప్తుంది. అదే ప్రమాదంలో మరణించిన పోలీస్ ఉన్నతాధికారి భార్యకు డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగం, ఉండటానికి ఇల్లు హైదరాబాదులో స్థలం అన్ని ఆమె చెంతనే వచ్చి చేరాయి కానీ నాకు మాత్రం ఉద్యోగం కోసం అధికారులు చుట్టూ తిరగంగా ఈ ఉద్యోగం ఇచ్చారని ఇంటిస్థలం అడిగితే నీ ఫైలు సెక్రటేరియట్లో ఉందని నా పట్ల చిన్నచూపు డ్రైవర్ భార్యని నేపంతో నన్ను పట్టించుకోవట్లేదని తన బాధను చెప్పుకుంటుంది. ఇలా జరిగిన ప్రతి విషయాలను తెలియజేసిన తర్వాత రచయిత్రి ఆమెను ఉద్దేశించి మా ఆఫీస్ యూనియన్ వాళ్ళతో మాట్లాడి నీకు న్యాయం చేస్తానని చెప్పి భరోసా కల్పించి రచయిత్రి ఆఫీస్ కు వెళ్తుంది ఇంతటితో కథ ముగుస్తుంది.

**విశ్లేషణ:**

ఈ కథలో ప్రధానంగా ప్రభుత్వ పరిధిలో పనిచేసే ఉద్యోగులకు ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు పై స్థాయి అధికారులకు క్రిందిస్థాయి ఉద్యోగులకు ఎలాంటి వ్యత్యాస భావాలను చూపిస్తూ నష్ట నివారణ చర్యలలో భాగంగా వారికి అందే ప్రభుత్వ పరిహారాలలో వ్యత్యాసాలను ప్రధాన వస్తువుగా చూపిస్తూ రచయిత్రి తనకు ఎదురైన సంఘటనను తెలియజేసే ప్రయత్నం చేశారు. ఈ కథ సమాజంలోని బలహీనుడి స్థానాన్ని ఎత్తిచూపుతుంది. పోలీస్ ఆఫీసర్ను హతమార్చేందుకు నక్సలైట్లు పోలీస్ జీప్ పై జరిపిన బాంబు దాడిలో పోలీస్ ఆఫీసర్ తో పాటు డ్రైవర్ కూడా చనిపోతాడు. కానీ త్వరగా న్యాయం పోలీస్ భార్యకు దక్కితే అదే న్యాయం కోసం డ్రైవర్ భార్య పోరాటం చేయాల్సిన పరిస్థితులు రావడం ఎంత వరకు సమంజసం అనే ప్రశ్న ఉదయిస్తుంది. సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు ఉన్నప్పటికీ ఆ హక్కులు ఎవరికి మేలు చేస్తున్నాయి ఎవరికి అన్యాయాన్ని చేస్తున్నాయో మనకు కథ ద్వారా కూడా అవగతం అవుతుంది.

ప్రమాదంలో భర్తను పోగొట్టుకొని చిన్నపిల్లలతో జీవనం కొనసాగిస్తూ ఉద్యోగం కోసం అధికారులు కాళ్లు పట్టుకుంటే అటెండర్ ఉద్యోగం ఇచ్చారని అదే ఇంటిస్థలం కోసం కొన్ని సంవత్సరాలుగా తిరుగుతున్న కూడా అధికారులు తన బాధను అర్థం చేసుకోలేదని ఎంతగానో బాధపడుతుంది. తన పట్ల వ్యత్యాస భావాన్ని ప్రభుత్వాధికారులు ఏ విధంగా చూపించారరో నాటి ప్రభుత్వ, రాజకీయ పరిస్థితులను నాయకుల విధివిధానాలను మనం గమనించవచ్చు. కరుణపట్ల కులవివక్ష అనేది స్పష్టంగా ఎలా ఉన్నదో పై వర్గానికి చెందిన ఆమె అందులోనూ ఉన్నతాధికారి భార్యకు న్యాయం సకాలంలోనే దొరుకుతుంది కానీ క్రింది కులస్తురాలు కాబట్టి న్యాయం దక్కదు అనే విషయాలను కూడా కథ ద్వారా సంగ్రహించవచ్చు. దేశంలో బలహీన వర్గ ప్రజలకు న్యాయం ఏనాడు అందలేదు అనే విషయం గమనించవచ్చు. కరుణ ఒక సందర్భంలో ఇలా ఉంటుంది"పెద్ద పెద్ద పోలీసు సార్లు చానా భరోసాగా మాట్లాడింద్రు.. మీకేం పరవాలేదు మేమున్నామని పీనుగ ముందు బాసాలు చేసింద్రు"(పాయిదేర్లతనం కథ:పుట:105) ఇప్పుడు తనను ఎవరు పట్టించుకోవట్లేదని తమకు న్యాయం జరిగేలా చూడాలని తన బాధను పంచుకుంటుంది. తనపట్ల చూపించిన పాయిదేర్లతనాన్ని కరుణాత్మకంగా తెలియజేస్తుంది కరుణ. సమాజంలో భర్తను పోగొట్టుకొని చిన్న పిల్లలతో అనేక మానసిక సంఘర్షణస్థితిగతులను అనుభవించే ఆమె బాధను హృదయం ద్రవించేటటువంటి ఆమె పరిస్థితులను మనం అర్థం చేసుకుంటూ ఇట్లాంటి పరిస్థితులను నేటి సంఘటిత సమాజంలో కూడా అనేకమంది క్రింది కులాల స్త్రీలతో పాటు ఇతర బలహీన వర్గాలు ఎదుర్కొంటున్నాయి అనే విషయం స్పష్టంగా అర్థమవుతుంది. సమాజంలో ఉన్నతంగా ప్రభుత్వ ఉద్యోగం చేసుకుంటూ బ్రతికే ప్రజలకే ఇలాంటి కష్టాలు వస్తే సామాన్యుడికి  ఆ పరిస్థితులు ఏర్పడితే ప్రభుత్వం వారి పట్ల స్పందించే తీరు ఎలా ఉంటుందో, అలాగే వారికి న్యాయం చేయటానికి ఎంత సమయం పడుతుందో తద్వారా వారి పరిస్థితులు ఎంత దుర్భిక్షంగా మారుతాయో, వారు ఎంతమంది అధికారులు కాళ్లు పట్టుకునే స్థితిగతులు ఏర్పడతాయో ఈ సమాజంలోని వ్యవస్థలను లోపాలను నిర్ణయాలను బట్టి వారికి దక్కే న్యాయ ప్రతిఫలాలకు ఎంత సమయం పడుతుందనే విషయాన్ని అవగతం చేసుకుంటూ ఇట్లాంటి వ్యవస్థలోని లోపాలను సరిదిద్దే ప్రయత్నం చేయాలి. అప్పుడే సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం దక్కుతుందని విషయాన్ని మనం తెలుసుకోవచ్చు.

### 2.4.16. అమాస కన్నుల పున్నమి  :

**ఇతివృత్తం:**

ఈ కథలో ప్రధానంగా ఈ సమాజంలో కళ్ళు లేని వ్యక్తుల పరిస్థితులను, సమస్యలను వారు ఎదుర్కొనే విపత్కర సంఘటనలను ప్రధాన వస్తువుగా రచయిత్రి తెలియజేసారు. అమాస కన్నుల పున్నమి  కథలో సంతోష పుట్టుకతోనే దివ్యాంగురాలు. తల్లిదండ్రుల నుండి కుటుంబ సభ్యులవారందరి వరకు అనేక వివక్షను ఎదుర్కొని బతుకు నిత్యపోరాటమైన ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతుంది. చిన్నప్పుడు ఆమెను చంపటానికి వాళ్ల నాన్నగారు రెండుసార్లు ప్రయత్నిస్తాడు. అప్పుడు సంతోషవాళ్ళ అమ్మ అడ్డుపడి కాపాడుతుంది. కాలాను క్రమంలో సంతోష పెరిగి పెద్దయిన

తర్వాత పుష్పవతి అవుతుంది. భగవంతుడు సంతోషకు కళ్ళు ఇవ్వకపోయినా చక్కని స్వరాన్ని కల్పిస్తాడు. అందరిమాదిరిగానే సంతోష వాళ్ళ అమ్మ ఆమెకు పెళ్లి చేస్తే ఆమె కడుపులో బిడ్డ పుడితే మంచిగా చూసుకుంటాడని సంతోషకు పెళ్లి చేయాలని అనుకుంటుంది. దానికోసం వికలాంగుల ఆఫీసులో పనిచేసే భూమయ్యకు ఇచ్చి పెళ్లి చేయటానికి వారు నిర్ణయం తీసుకుంటారు. అప్పుడు సంతోష వాళ్ళతో కన్నతల్లిదండ్రులు మీరే నన్ను మంచిగా చూసుకోలే అతనేల ఉంటాడో అని చెప్పినా కూడా వినకుండా బలవంతంగా పెళ్లి చేస్తారు. భూమయ్యకు సంతోష అనే స్త్రీతో రెండో పెళ్లి జరుగుతుంది. కాలానుక్రమంలో సంతోష గర్భం దాల్చుతుంది. పుట్టిన బిడ్డ పురిటిలోనే చనిపోతాడు. ఇలా ఒకటి రెండు సార్లు అలాగే జరుగుతుంది. దానితో భూమయ్యకు సంతోషపట్ల ప్రేమానురాగాలు తగ్గి ఆమెను చిత్రహింసలకు గురి చేస్తాడు. అతనితోపాటు భూమయ్య మొదటి భార్య కూడా సంతోషకు పెను సవాళ్లుగా మారుతుంది. అలా చిత్ర విచిత్ర సమస్యలకు గురిచేస్తూ పుట్టింటికి పంపిస్తాడు. పుట్టింటి వారు కూడా సంతోషపట్ల కపట ప్రేమను చూపిస్తూ పెళ్లయిన తర్వాత భర్తతోనే ఉండాలి ఇక్కడ ఉండొద్దని తిరిగి అక్కడికే పంపిస్తారు. అలా పుట్టింటి వారి ప్రేమను మెట్టింటి వారి ప్రేమను నోచుకోకుండా సంతోష ఎన్నో సమస్యలను ఎదుర్కొని చివరికి వికలాంగుల యూనియన్ వాళ్లతో కలిసి మరో కొత్త ప్రపంచంలోకి వెళ్లి పాటలు పాడుతూ హాయిగా జీవిస్తుంది ఇంతటితో కథ ముగుస్తుంది.

**విశ్లేషణ:**

ఈ కథలో ప్రధానంగా పుట్టుకతోనే కంటి చూపు లేని దివ్యాంగురాలు సంతోష అనే అమ్మాయి గురించి రచయిత్రి తెలియజేస్తూ కాలాను క్రమంలో ఆమె అనుభవించిన సమస్యలను రచయిత్రితో సంతోషకు ఏర్పడిన స్నేహాన్ని సమాజంలో ఆమె ఎదుర్కొన్న విపత్కర పరిస్థితులను తెలియజేసే ప్రయత్నం చేశారు. కథలో ప్రధానంగా సంతోషపట్ల సమాజంలోని వ్యక్తులు కుటుంబ సభ్యుల ప్రవర్తన, కపట ప్రేమను చూపించే భూమయ్య వంటి పలువిషయాలు చాలా దీనంగా ఉంటాయి. సంతోష బాల్యమంతా వర్ణనాతీతం. ఆమె యవ్వనం ఆగమ్యగోచరంగా ఉంటుంది. సమాజంలో కళ్ళు ఉన్న వారే బ్రతకుట కష్టంగా మారుతున్న రోజులలో అలాంటిది సంతోషకు పెళ్లిచేసి కుటుంబ సభ్యులు ఆమెకు తీవ్ర అన్యాయాన్ని గురిచేస్తారు. కళ్ళు లేని సంతోషను పెళ్లి చేసుకున్న భూమయ్య ఆమెను ఎంతో అపురూపంగా చూసుకోవాల్సింది పోయి ఆమెకు అనేక సమస్యలను గురిచేస్తాడు. అప్పుడు సంతోష "నాకు ఈ లోకం ఎట్లుంటదోతెల్వదు. యీ ప్రపంచం మేట్లుంటదో తెల్వది. ఏం బతుకాయే దేవుడా...యిన్ని వెట్టినవు... కాళ్లు బెట్టినవ్,సేతులు బెట్టినవ్, కండ్లోక్కటి పెట్టగూడదా లోకాన్ని జూస్నీకి. గీ సెవులెందుకు లోకం మాట లిన నీకా!"(అమాస కన్నులపున్నమి కథ:పుట:110) అనే భగవంతుని తిట్టుకునే సందర్భాలు అనేకం ఉంటాయి. భూమయ్య పెద్ద భార్య సంతోష పట్ల కోసమేరకు జాలి కూడా చూపించకుండా ఆమెకు తినటానికి అన్నం కూర ఇచ్చే సందర్భంలో కూడా అనేక మాటలు చెప్పి ఇస్తుంది. ఇట్లాంటి వ్యక్తులను మన నిత్య జీవితంలో అనేక సందర్భాలలో నేటి సమాజంలో చూస్తూఉంటాం. చాలాసార్లు భూమయ్యను పంచాయితీకి పిలిపించి అడిగిన కూడా

అక్కడ అందరి ముందు మంచిగా చూసుకుంటాను అని చెప్పి ఇంటికి రాగానే ఆమె పట్ల కర్కశంగా ప్రవర్తించే భూమయ్య మనస్తత్వం ఎలాంటిదో మనం అర్థం చేసుకోవచ్చు. సంతోషను దగ్గరికి తీసుకోడు సూటిపోటి మాటలతో ఆమె మనసును గాయపరుస్తూ ఉంటాడు. ఒకానొక సందర్భంలో సంతోష"నేను ముసలిదాన్ని గాదు, మూడిగదాన్ని గాదు. మొగని సుకం తెల్వకుంటే వేరే మొగని సుకం నేర్పించి యిప్పుడు వేరుగా పండబెడ్తండు."(అమాస కన్నుల పున్నమి కథ:పుట:111) అని ఎవరికి చెప్పుకోలేని తన బాధను తన మనసులోనే పెట్టుకుంటూ అనేక మానసికస్థితి సంఘర్షణలకు లోనయ్యే పరిస్థితులను కథలో గమనించవచ్చు. సమాజంలో కళ్ళులేని వారి పరిస్థితి ఎంత అంధకారంగా ఉంటుందో ఈ కథలో మనం తెలుసుకోవచ్చు. కళ్ళు లేని సంతోషకు సమాజమే రెండు కళ్ళుగా ఉండాల్సింది పోయి ఆమెను అనేక సందర్భాలలో ఎగతాళి చేస్తుంది. సంతోష కష్ట సమస్యల ముందు రచయిత్రి తన సమస్యలు ఒక సమస్యే కాదని కొంతమేరకు స్వాంతన పొంది ఆమె పాటలను ఆనందంగా వినేది. సంతోషకు న్యాయం చేయాలని ప్రయత్నిస్తుంది. చివరిగా సంతోష ఎలాంటి కల్మషం లేని వికలాంగుల యూనియన్ వాళ్ళతో కలిసి ఎలాంటి వివక్షను, సూటి పోటీ మాటలను వినకుండా తన జీవితాన్ని మరో కోణంలోకి తీసుకెళ్తుంది. ఆమె చీకటి సామ్రాజ్యంలో వెలుగులు నింపే వ్యక్తులే కరువయ్యారని వికలాంగుల జీవితాల్లోని చీకటి కోణాలను తెలియజేస్తూ ఆమెకు ఆత్మవిశ్వాసాన్ని ధైర్యాన్ని కలిగిస్తుంది రచయిత్రి. నేడు సమాజంలో కళ్ళు లేని వ్యక్తుల ఆత్మశైర్యాన్ని దెబ్బతీసేవాళ్లను కఠినంగా శిక్షించి అలాంటి సంతోషలకు ఎన్నో అవకాశాలను ప్రభుత్వాలు కల్పించాలని వారి చీకటి జీవితాలను వెలుగు పరచాలని సంతోష లాగా ఆత్మగౌరవంగా బ్రతికే అవకాశాలు కల్పించాలని రచయిత్రి తన భావాలను వ్యక్తపరిచారు.

## 2.4.17. నల్లజెండా :

**ఇతివృత్తం:**

ఈ కథలో ప్రధానంగా సమాజంలోని భూస్వాములకు నక్సలైట్లకు మధ్య జరిగిన పోరులో దళిత వర్గానికి చెందిన పోషన్న హత్య ప్రధాన వస్తువుగా కథ కొనసాగుతుంది. కథలో ప్రధాన పాత్ర పోషన్న. ఇతను మాదిగ కులస్తుడు గొప్ప విద్యావంతుడు. ఆ రోజుల్లోనే ఎంఏ ఇంగ్లీష్,ఎంఈడి, వంటి ఉన్నత చదువులు చదివిన బండారుపల్లి గ్రామానికి చెందిన మేధావి. గ్రామంలో భూస్వామ్య వ్యక్తులు దళిత బలహీన వర్గాల కులాల వారికి ఏ విధమైన అన్యాయాన్ని గురిచేస్తున్నారో వారి శ్రమను ఎలా దోచుకుంటున్నారనే విషయాలను గ్రామస్థాయిలో ప్రజలకు అర్థమయ్యేట్టుగా వివరిస్తూ వారిలో చైతన్యం తీసుకురావాలని తాపత్రయం పడేవాడు. ఇలా ప్రజలను చైతన్య పరుస్తున్న పోషన్నను ఎలాగైనా చంపేయాలని ఊరి దొరలు మల్ రెడ్డి రాజీరెడ్డిలు కుట్రపన్ని ఆ హత్యను మనం కాకుండా నక్సలైట్లచే జరపాలని పోషన్నపై పోలీస్ ఇన్ ఫార్మర్ అనే ముద్రను వేస్తారు. ఊరిలో పోలీసులు వస్తే పోషన్న నక్సలైట్ల గురించి సమాచారం చెబుతుండని మల్ రెడ్డి

నక్సలైట్లకు తప్పుడు సమాచారం ఇచ్చి పథకం ప్రకారం నక్సలైట్లచే ఒకరోజు తెల్లారి ఊరిలో పోషన్నను హత్యచేయించి అతని చేతిలో "ప్రజాఉద్యమ ద్రోహం చేశాడు అందుకే ప్రజల కోరిక మేరకు శిక్షించినం.విప్లవం వర్ధిల్లాలి"(నల్లజెండా కథ: పుట:116) అని ఉత్తరాన్ని పెట్టి పోతారు. ఊరిలో ప్రజా సంఘాలు ప్రజలు అందరూ కలిసి ఈ హత్యను తీవ్రంగా వ్యతిరేకించి ప్రజల పక్షాన ఉండాల్సిన అన్నలు పోషన్నను దారుణంగా హత్య చేశారు కనుక వాళ్ళను ఊరిలోకి రానివ్వద్దు అని తీర్మానం చేసుకుంటారు. నక్సలైట్లు జరిగిన పొరపాటును విషయంను తెలుసుకుని జిల్లా కమిటీ నిర్ణయం తీసుకోకుండానే పోషన్నను హత్య చేశామని భావించి అందుకు కారకులైన మల్ రెడ్డి రాజిరెడ్డిలను చంపేస్తారు అంతటితో కథ ముగుస్తుంది.

**విశ్లేషణ:**

ఈ కథలో ప్రధానంగా సమాజంలోని పై సామాజికవర్గా ప్రజల ఆధిపత్యపోరుకు, సమాజంలో జరుగుతున్న రాజకీయ దోపిడీ విధానాలకు, అన్యాయంగా ప్రజలను బానిసలుగా చేసిన భూస్వామ్య వ్యక్తులకు మరియు అడవుల్లో వెళ్లి నక్సలైట్లుగా మారిన అన్నలకు మధ్య జరిగిన పోరులో దళిత వర్గానికి చెందిన పోషన్న హత్య గావించబడతారు. ఇక్కడ ప్రధానంగా ఉద్దేశపూర్వకంగానే పై సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు అన్నలల్లో కలిసి పోషన్నను హత్య చేస్తారు అనే విషయం మనకు స్పష్టంగా అర్థం అవుతుంది.

పోషన్న హత్య పోరాట కమిటీ కన్వీనర్ గా దళిత మహిళ శాంతా నాయకత్వం వహించి అతనికి న్యాయం చేయాలని తీవ్ర ప్రయత్నాలు చేస్తుంది. పోసన్న హత్యతో సమాజంలో దళితులు అందరూ ఏకతాటిపై వచ్చి తమకు న్యాయం జరిగే వరకు పోరాటతత్వాన్ని ఆపరు. గ్రామస్థాయిలో పోషన్న భారత రాజ్యాంగంలో అంబేద్కర్ గారు అన్ని కులాల వ్యక్తులు సమానమేనని విద్యా ఉపాధి అవకాశాలు అందరికీ సమాన హక్కులు పొందుపరిచారని దళితవాడలలో గుడిసెలలో కనువిప్పు కలిగిస్తాడు. వారిలో చైతన్య మార్గాన్ని నింపిన పోషన్న హత్యను జీర్ణించుకోలేక ప్రజలందరూ ఎంతగానో బాధపడి అతనికి తగిన నివాళులు ఘటించి పోషన్నకు న్యాయం దక్కేవరకు పోరాటం చేస్తారు. ఇలా ఉద్యమాన్ని శాంతా నేతృత్వంలో అనేక సభలల్లో సమావేశాలలో పోషన్న హత్య గురించి చర్చించుకుంటూ న్యాయం దక్కేవరకు పోరాడుతూనే ఉండాలని తెలియజేసే దళిత మహిళ యొక్క మనోధైర్యాన్ని మనం గమనించవచ్చు. ఇలా సమాజంలో అనేకమంది పోషన్నలు దొరల ఆధిపత్య పోరులో అసువులు బారిన పరిస్థితులను మనం చూడవచ్చు. కథలో దళితులు తెలివిగా స్వాతంత్రంగా ఉంటే ఊర్లో చేతబడి చేస్తున్నారని నేపథంతో చంపుతారు అనే విషయాన్ని తెలుసుకుంటూ నాటి సమాజంలో వారు ఎంత దుర్భర పరిస్థితులను గడిపారో తెలుసుకోవచ్చు. అలాగే విద్య అవకాశాలు లేకుండా పైవర్గ ప్రజలు వారికి దక్కే అన్ని అవకాశాలను తమకు అనుకూలంగా మలుచుకొని వారికి నేటికీ నాటికి తీవ్ర అన్యాయాలకు గురిచేసే పరిస్థితులను నేటి సమాజంలో పలు సందర్భాలలో గమనించవచ్చు. బడుగు బలహీన వర్గాల తరపున గొంతు విప్పిన అన్నల పార్టీలో క్రమంగా దొరలు, పెత్తందారులు చేరి బలహీన వర్గాల ప్రజలను తమ గుప్పిట్లో

పెట్టుకోవాలని పై సామాజిక వర్గ ప్రజలు ఎంతటి పనికైన సాహసిస్తారనే విషయం మనం కథలో గమనించవచ్చు. ఏది ఏమైనా బలహీన వర్గ ప్రజలను స్వతంత్రులుగా ఉండనీయకూడదనే ఉద్దేశంతో వారి అస్తిత్వాలను సమూలంగా నాశనం గావించి ఆ ప్రజలు మనకు ఎల్లప్పుడూ బానిసలుగానే ఉండాలి అని నాటి నిరంకుశ సమాజంలోని భూస్వాముల ఆలోచన విధానాలను రచయిత్రి స్పష్టంగా తెలియజేసే ప్రయత్నం చేశారు.

"నూతన ప్రజాస్వామిక విప్లవంలో పనిముట్లలాంటి కింది కులాల విశ్వాసం కోల్పోతే విప్లవానికి పుట్టగతులుండవని అనుకోని అన్నలు వారిని హత్య చేస్తారు"(నల్లజెండా కథ: పుట:117) ఆ రోజులలో నక్సలైట్లు ఇట్లాంటి మల్ రెడ్డి రాజిరెడ్డి హత్యలను ఆ కాలంలో అనేక స్థాయిలో జరిపి ఉంటే నేటి కాలంలో క్రింది కులాల ప్రజలు ఉన్నత విద్యను అవలంబించి దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషించేవారు. నాటి కాలంలో కింది కులాల ప్రజలను చదువుకు దూరం చేయడం ద్వారా వారి మేధాసంపతి విచ్ఛిన్నంగా మారి అనేక అవకాశాలను కోల్పోయారు. ఇప్పటి కాలంలో బడుగు బలహీన వర్గాల ప్రజలకు విద్య అందుతున్న తరుణంలో దేశ సర్వోన్నత పీఠంపై తమ అస్తిత్వాన్ని నిలుపుకునే స్థాయికి వచ్చారనే విషయాన్ని మనం అవగతం చేసుకోవచ్చు.

## అధ్యాయం – 3

## రాయక్క మాన్యమ్ కతలు – స్త్రీల జీవన చిత్రణ

ఈ అధ్యాయంలో రాయక్కమాన్యమ్ కతలల్లో కనిపించే స్త్రీ జీవన విధానం, స్త్రీలు ఎదుర్కొన్న సామాజికాంశాలు, మరియు ఆర్థికాంశాలు, రాజకీయాంశాలు, సాంస్కృతికాంశాలు, దళిత స్త్రీ అస్తిత్వం వివిధ అంశాలను గుర్తించి, వాటి గురించి పరిశీలించాను.

### 3.1. దళిత స్త్రీవాదం – సామాజిక భూమిక :

ఏ భాషా సాహిత్యంలోను, కవితా రంగంలోను, రచనా రంగంలోను స్త్రీలు అరుదుగానే కనిపిస్తున్నారు. దానికి కారణం వారి మేధా సంపత్తిలో గాని, హృదయానుభూతులలో గాని, సృజనాత్మక శక్తి, ప్రతిభలో కానీ ఉన్న లోపం కాదు.సామాజిక, చారిత్రక, సాంస్కృతిక పరిస్థితులే చాలా వరకు కారణం గా ఉంటాయి.

మానవ పరిణామ దశలో స్త్రీలు ప్రత్యేకమైన బరువు బాధ్యతలతో ఎదుగుతూ వచ్చారు. ప్రాకృతికమైన పరిమితులే కాక, సామాజికమైన నియమ నిబంధనలు స్త్రీల ఆలోచనాసరళిని తీర్చిదిద్దాయి. దానితో స్త్రీలు ప్రత్యేకమైన లక్షణాలను పొంది 'పురుషుల'వి అనబడే విధులు బాధ్యతలకు దూరంగా పెరుగుతూ వచ్చారు. పురుషులు లోకసంచారం చేసి కొంత లోకజ్ఞానాన్ని పొందినంతగా స్త్రీలు పొందలేకపోయారు.

ఎందుకంటే స్త్రీలు వైవాహిక జీవనం, సంతానం, కుటుంబ బాధ్యతలు ఆమె కాలాన్ని, మానసిక శక్తిని ఆక్రమించేవి. సామాజికమైన కట్టుబాట్ల నడుమ వ్యక్తిత్వం, అనుభూతులు, ఆశయాలు వికసించలేకపోయేవి. వికసించిన వాటికి గుర్తింపు వచ్చే అవకాశం లేదు. ఎవరైతే సహజమైన కవితావేశాన్ని , రచనా విధానాన్ని అనుచుకోలేకపోయారో, ఇతరత్రా కొంత అవకాశం పొందగలిగారో వారు కొంత భాషా సాహిత్య జ్ఞానాన్ని అలవర్చుకొని రచనా విధానం చేసినట్లు కనిపిస్తుంది. అందుకే ప్రాచీన కాలంలో కవిత్వం కథలు రాసిన స్త్రీల సంఖ్య తక్కువగా కనిపిస్తుంది.

మధ్యయుగంలో వచ్చిన భక్తి ఉద్యమం, సమాజంలోని అట్టడుగున అణచబడ్డ వారికి ఒక భావవేష వ్యక్తీకరణకు అవకాశం కల్పించింది. నిమ్న వర్గాల్లోంచి యోగులు, సన్యాసులు ఉద్భవించి సామాజికమైన వేదనతో భగవంతుడు అందరికీ సమానమే అని చెప్పడం మొదలైంది.

సమాజంలో అసమానతలు, పక్షపాతాలు, దుర్మార్గాలను చవిచూసిన స్త్రీలు సంఘంగా ఏర్పడ్డారు. సమాజంలోని దళిత స్త్రీలకు ఉద్యమ ప్రభావం వల్ల సామాజిక అవగాహన ఏర్పడింది. పితృస్వామ్యపు భావజాలంతో, పురుషాధిక్యంతో

ఎన్నోయేళ్లుగా సామాజికంగా చతికిలబడుతూ, సంఘర్షణకు లోనై వారి సాహిత్యపు విలువలను మానవీయ కోణంలో చీకటి మార్గంలోనే అన్వేషిస్తూ సమాజం వైపుకు నడవడం ప్రారంభించారు.

వేయ్యేళ్ల సాహిత్య చరిత్రను పరిశీలిస్తే ఆనాటి నుండి ఈనాటి వరకు స్త్రీలు పడుతున్న సంఘర్షణే కనిపిస్తుంది. కాలం ఎప్పటికప్పుడు నూరేళ్ల కొత్త వస్త్రాన్ని ధరిస్తూనే ఉంది కానీ. జీవితాల్ని జీవనగమనాన్ని ధరించడం లేదు. తెలుగు గడ్డమీద అనేక పోరాటాలు జరిగినాయి. కమ్యూనిస్టు, విప్లవ, దళిత స్త్రీల ఉద్యమాల్లో కూడా దళిత మహిళల పాత్ర ప్రధానంగా మనం గమనించవచ్చు.

ఆధునిక సాహిత్యంలో రచనలు పెరిగాయి సంస్కరణలు జాతీయ ఉద్యమాల స్ఫూర్తితో రచించారు. స్త్రీలకు రాజకీయరంగ ప్రవేశం చేయడం. రచనలు, కవితలు, కవిత్వాలు, సాంస్కృతికాంశాలు, ఆచార వ్యవహార విషయాల్లో మార్పులు, ఉద్యోగ, వర్తక ,వ్యాపారాధి విషయాల్లో పోరాడటం ఆరంభమైంది. స్త్రీలను కొంతైనా ప్రాముఖ్యం ఇవ్వక తప్పని పరిస్థితి సమాజానికి కలిగింది.

సమాజంలో దళిత ధిక్కార స్వరం బలంగా వినిపించాలనే ఉద్దేశంతో దళిత రచయిత్రుల్లో జూపాక సుభద్ర గారు తనదైన శైలి, విశిష్టతలతో అనేక రచనలు గావించడం చేశారు. సమాజపు అవహేళన, విధివిధానాలను, అణిచివేతలను, అసమానతలను తన రచనా విధానం ద్వారా దళిత సమాజానికి పీడిత సమాజానికి పరిచయం చేశారు.

సంఘ పరమైన సమస్యల పట్ల జవాబుదారితనం కలిగి ఉండడం పౌరులుగా ప్రతి ఒక్కరి మౌలికమైన బాధ్యత. కాని సమాజంలో ఉన్న ప్రజలందరూ ఈ బాధ్యతను విస్మరించడం జరుగుతుంది. కాబట్టి సాహిత్యం ఆయా సామాజిక అంశాలను జోడించి రచనలలో ప్రతిబింబిస్తుంది.

### 3.2. దళిత స్త్రీ అస్తిత్వం :

మనదేశంలో పెల్లుబికిన అస్తిత్వ ఉద్యమాలలో స్త్రీవాదం. దళితవాదం ప్రధానమైనవి. సామాజికంగా స్త్రీలకు పురుషులతో పాటు సమాన హోదాను, స్థాయిని ఆకాంక్షిస్తూ సాగిన స్త్రీవాద ఉద్యమం స్త్రీలకు ప్రగతిని సాధించిందనే చెప్పాలి. అదే విధంగా స్త్రీవాద ఉద్యమానికి కాస్త ఆలస్యంగా ప్రారంభమైన దళిత ఉద్యమం కూడా ఈ దేశంలోని కుల వ్యవస్థను, నిచ్చెన మెట్ల సమాజాన్ని చీల్చి దళితుల అణిచివేత పై అనేక ప్రశ్నలు కురిపించింది.

అయితే స్త్రీపరమైన అణచివేతను నిలదీసిన స్త్రీవాదం, దళిత స్త్రీలపై దుర్మార్గమైన కులవివక్షను ఎండ కట్టడంలో విఫలమైంది. అణగారిన వర్గాల స్త్రీల బాధలు మెయిన్ స్ట్రీమ్ స్త్రీవాద పరిధిలోకి రావు అని రచయిత్రి జూపాక సుభద్ర గారు ఎంతగానో ఆవేదనను వ్యక్తం చేశారు.

అస్తిత్వ పరంగా దళిత స్త్రీ అగ్రకుల స్త్రీల కంటే, దళిత పురుషుడి కంటే కింది స్థాయిలో ఉంది. తమకు రావాల్సిన సమాన హక్కుల హోదాను తమను సమాజంలో అందరి వలె గౌరవ మర్యాదలు ఇవ్వాలని ఆ స్త్రీ కోరుకుంటుందనే విషయాన్ని చాలా స్పష్టంగా తెలిపారు రచయిత్రి జూపాక సుభద్ర గారు. రాయక్కమాన్యమ్ కతలలో గ్రామీణ భూస్వామ్య వ్యవస్థలో దళిత శ్రామిక స్త్రీలపై, పై వర్గాల ప్రజల పెత్తందారితనం, పై వర్గాల పురుషుల చేతిలో అనేక అవమానాలు కొనసాగాయి. భూమిలేని ఈ పేద స్త్రీలు తెల్లవారింది మొదలు దొరల ఇండ్లలో పాచి పనులు, పొలంలో పనులు కూలి పనులు తమ సొంత ఇంటి అవసరాల కోసం కట్టెలు ఏరుకు రావడం, చెరువులలో నీళ్లు మోసుకురావడం, మొదలైన పనుల కోసం బయటికి వెళ్ళినప్పుడు కూడా అనేక అవాంఛనీయ దాడులకు వివక్షతలకు గురవుతున్నారు. అనేక ఇబ్బందులను పక్కనపెట్టి విద్యాభ్యాసం కొరకు వారు తమ పిల్లలను సాంఘిక సంక్షేమ హాస్టల్స్ లో చేరుస్తారు. అక్కడ యువతులు వార్డెన్లు ఇతరుల ద్వారా కూడా అనేక ఇక్కట్లకు గురవుతారు. రకరకాల అడ్డంకులను అధిగమించి ప్రభుత్వ, ప్రవేట్ ఉద్యోగాలలో వివిధ స్థాయిలోకి వచ్చిన కూడా దళిత స్త్రీలపై కులం ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఏదో విధంగా తన ప్రభావాన్ని చూపుతుంది. ఆర్థికంగానూ, సాంస్కృతికంగానూ, సమాజ అభివృద్ధిలోనూ వెనుకబడ్డ తెలంగాణప్రాంత ప్రజలు అందులోను ముఖ్యంగా దళిత స్త్రీలను మూఢనమ్మకాలు, సంప్రదాయాలు ప్రధాన వస్తువుగా చేసి వారికి కనీసపు మానవీయ విలువలు లేకుండా చేస్తుంది ఈ సమాజం అని రచయిత్రి జూపాక సుభద్ర గారు తమ కథల ద్వారా తెలియజేశారు.

3.2.1. షానిలబడాలె కథలో కూడా మాదిగా స్త్రీ అయినా సాంబలక్ష్మి కాటారం మండలానికి ప్రెసిడెంట్ గా గెలిచిన తర్వాత ఎం.పి.టి.సి.గా ఆపై ఎం.పి.పి. ఆఊరి పై వర్గాల వారు ఆమెను ఎంచుకుంటారు. ఎందుకంటే రాజ్యాంగబద్ధంగా ప్రభుత్వ రిజర్వేషన్ ప్రకారం మాదిగ స్త్రీలకు అవకాశం వస్తుంది. కనుక ఆమెను నిలబేడితే మనం చెప్పినట్టుగా నడుచుకుంటుంది అని నిర్ణయించుకొని పేరుకే ఎం.పి.పి.గా ఆపై అధికారం అంతావాళ్లు చెలాయిస్తారు. ఎన్నో సంవత్సరాల నుండి ఇదే జరుగుతుంది తమ ఆస్తిత్వాన్ని బలంగా నిలబెట్టుకోవడానికి ప్రభుత్వం అవకాశం ఇస్తున్న కూడా మధ్యవర్తుల, పై వర్గాల ప్రజలు తమను బానిసలుగా చేసుకుంటూ అవమానకరమైన పరిస్థితులను సమాజంలో తమ స్థానాన్ని దౌర్జన్యంగా ఆక్రమించుకోవాలని చూస్తున్నారు అని సాంబలక్ష్మి పాత్ర ద్వారా రచయిత్రి జూపాక సుభద్ర గారు సమాజానికి తెలియజేశారు.

3.2.2. రాయక్క మాన్యమ్ కతలో కూడా మాదిగ ఉప కులానికి చెందిన డక్కలి రాయక్క తమ హక్కుల కొరకు ఏ విధంగా పోరాడి తమకు రావలసిన ధాన్యపు గింజలను ఎలా కొలుచుకున్నదో అలాగే ప్రతి దళిత బహుజన మహిళలు

తమ అస్తిత్వం కొరకు పాటు పడాలి. ఎన్నో సంవత్సరాలుగా బానిసలుగా ఉన్నా కూడా ఈ దేశం ఆ మహిళలని గౌరవించలేదు మరియు తగిన న్యాయం చేయలేదు. దేశంలో సంఘటిత ప్రజలు సమన్యాయం కోసం ఎదురుచూస్తున్నప్పుడు ఈ దేశం వాళ్ల పరిస్థితిలను దృష్టిలో పెట్టుకొని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని అన్ని రకాలుగా ఆయా వర్గాల వారికి అందేటట్టుగా చూడాలి. అప్పుడే ఆ మహిళలు తమ అస్తిత్వాలను స్థిరంగా నిలుపుకొని సమాజంలో తమ మనుగడను కొనసాగిస్తారు. అందరికీ సమాన హక్కులు రావాలి అనే ఉద్దేశంతో రాయక్కమాన్యమ్ కత ద్వారా కూడా రచయిత్రి జూపాక సుభద్ర గారు తెలిపే ప్రయత్నం చేశారు.

3.2.3. ఆదర్శ విధ్వంసం కథలో కూడా దళిత మహిళ ఏ విధంగా బలైపోయిందో కుటుంబంలో , సమాజంలో, గౌరవ మర్యాదలు కనీసం కట్టుకున్న వాడు కూడా గౌరవించక నిర్దాక్షిణ్యంగా ఆమెను వదిలేసి వెళ్లిపోయిన తర్వాత ఆమె తీవ్రమైన విపత్కర పరిస్థితులను ఎదుర్కొని సమాజం ఆమెను హేళనగా చూడడం మానసిక ఆవేదన అనుభవించి చివరకు ఆమె మరణం చెందడం పలు విషయాలను ఈ కథలో చూడవచ్చు. ఇక్కడ సమాజంలో తమ కులస్తులకు సమాన హక్కులు ఉన్నట్లయితే తమ అస్తిత్వం స్థిరంగా ఉంటే ఆమె బలైపోయేది కాదని జ్యోతిరాణి పాత్ర ద్వారా రచయిత్రి జూపాక సుభద్ర గారు స్పష్టంగా చెప్పారు.

3.2.4. పాయిదేర్లతనం కథలో కూడా అంబేద్కర్ బస్తివాసి అయిన కరుణ పట్ల ఈ నిరంకుశ ప్రభుత్వం మరియు విచ్చిన్న పై వర్గాల అధికారుల వ్యవస్థలోని లోపాలు ద్వారా భర్తను పోగొట్టుకొని తమకు రావలసిన ప్రభుత్వ ఫలాలు అందుకోవడానికి కొన్ని సంవత్సరాలుగా పడిగాపులు గాయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. అదే ప్రమాదంలో మరణించిన ఉన్నత అధికారి భార్యకు అన్ని సౌకర్యాలు నెల రోజుల వ్యవధిలోనే సమకూరినాయి. ఆమెకు మాత్రం ఇన్ని సంవత్సరాలు పడుతుంది. ఎందుకంటే తమ కులం తక్కువ అని ఆమె తరుపున మాట్లాడేవాళ్లు తక్కువ స్థాయిలో ఉన్నారు కనుక ఆమెకు తగిన న్యాయం జరగటానికి అన్ని సంవత్సరాలు పడుతుంది అనే విషయాన్ని కరుణ పాత్ర ద్వారా కూడా దళిత బహుజన శ్రామిక మహిళల కష్టాలను తెలియపరిచారు .

3.2.5. నల్లజెండా కథలో కూడా దళితుల్ని కోవర్టులుగా బద్నాం చేస్తూ పై వర్గాల ప్రజలు అన్నల ముసుగులో కలిసి దళితుల్ని కిరాతకంగా హత్య చేస్తారు. అందులో మరణించిన పోషన్న ఒక విద్యావేత్త సామాజిక స్పృహ కలిగిన దళిత మేధావి. అటువంటి వాళ్లు సంఘంలో ఉంటే పై వర్గాల ఆధిపత్యం క్రింది కులాలపై ఉండదని అతన్ని చంపి వేస్తారు. ఈ కథలో కూడా సమాజంలో ఏ రకమైన వ్యవస్థ నడుస్తుందో, ప్రశ్నించే తత్వాన్ని పై వర్గాల వారు జీర్ణించుకోలేక దళిత

మేధావి అయిన పోషన్న హత్యను పథకం ప్రకారం చేసి ఆ వర్గాల ప్రజలకు న్యాయాన్ని దక్కకుండా ఎలా చేశారనే విషయాన్ని రచయిత్రి జూపాక సుభద్ర గారు చాలా స్పష్టంగా తెలిపారు.

రాయక్కమాన్యమ్ కతల్లో కనిపించే వివిధ అంశాలను గురించి ఈ విధంగా విభజించాను.

1. దళిత స్త్రీల జీవన విధానం – సామాజికాంశాలు
2. దళిత స్త్రీల జీవన విధానం – ఆర్థికాంశాలు
3. దళిత స్త్రీల జీవన విధానం – రాజకీయాంశాలు
4. దళిత స్త్రీల జీవన విధానం – సంస్కృతికాంశాలు

### 3.3. దళిత స్త్రీల జీవన విధానం సామాజికాంశాలు :

మానవుడు సంఘజీవి. రచయితలు సాధారణంగా తాము తీసుకునే వస్తువులన్నీ ఎప్పుడు సంఘానికి సంబంధించింది గానే ఉంటాయి. తన చుట్టూ జరుగుతున్న సామాజిక, వాస్తవిక సంఘటనలకు కొంత కల్పనలను జోడించి తాను కోరుకునే చైతన్య మార్గాన్ని చూపిస్తూ కల్పన సాహిత్యాన్ని నిర్మించడం జరుగుతుంది.

సామాజిక చైతన్యం అనే అంశాన్ని రచయిత దృష్టిలో ఉంచుకొని వాస్తవ సంఘటనల పరంగా రచన సాగిస్తాడు.కల్పన విషయంలో వాస్తవికత దెబ్బతినకుండా రాయడం రచయిత నైపుణ్యం మీద ఆధారపడి ఉంటుంది వాస్తవికత అన్న అంశాన్నే రియలిజం అనే పదానికి సమానార్థకంగా వాడుతారు సమాజంలో ఉన్న వాస్తవిక జీవితాన్ని ఉన్నది ఉన్నట్లుగా చిత్రించడమే రియలిజం

సామాజిక సమస్యలు తీసుకుని రచనలు చేసిన కథకులు చాలామంది ఉన్నారు. అలాంటి వారి జాబితాలో రచయిత్రి జూపాక సుభద్ర గారు నేటి కాలపు సమాజ స్థితిగతులను నాటి చరిత్ర కొలమానంలో సమాజంలో క్షీణించబడిన దళితుల దీనస్థితిని దృష్టిలో ఉంచుకొని వారి పరిస్థితిలను యాథార్థంగా సమాజానికి పరిచయం చేశారు.

రచయిత్రి జూపాక సుభద్ర గారు రాసిన కథలన్నీ సమాజంలో అణచబడ్డ అణగారిన అడుగడుగునా కుల వివక్షకు గురవుతున్న దళిత వర్గ ప్రజలు మరియు పీడిత కులాల ప్రజలు కింది కులాల ప్రజల సమస్యలను దృష్టిలో

ఉంచుకొని మానవత దృక్పథంతో వారి స్వచ్ఛమైన మనస్సును కలగలుపుకొని కథలు రాయడం చేశారు. సామాజికపరంగా, ఆర్థికపరంగా ఎన్నో యేళ్ళ నుండి సమాజానికి దూరంగా ఉంటూ అనేక అసమానతలు, సమస్యలు, మానసిక క్షోభకు దారి తీసిన పరిస్థితులు వారి బ్రతుకుతెరువు పలు విషయాలను మానవీయ కోణంలో ఆలోచించి కథ రచన గావించారు. ఈసమాజానికి, దేశానికి వెన్నుముక వంటి పీడిత దళిత వర్గ ప్రజలు ఏ విధంగా మోసపోతున్నారో ఈ కథల ద్వారా సమాజానికి తెలియపరిచారు. పేదరికం, అంటరానితనం, కులవివక్షత, మూఢనమ్మకాలు, సామాజిక దోపిడీ,రాజకీయ దోపిడీ, లైంగికంగా వారు అణచబడ్డ సమస్యలు, కులాంతర వివాహాలు, వెట్టి చాకిరి, దొరలకి బానిసత్వం, ఆత్మగౌరవ పోరాటాల కోసం సమాజంలో చైతన్యం కావాలనే వారు సంఘాలుగా ఏర్పడిన తీరు ఇలా పలు విషయాలను దృష్టిలో ఉంచుకొని సామాజికంగా తమ స్వరాన్ని బలంగా వినిపించారు. కిందిస్థాయి వర్గాల ప్రజలు శ్రామికంగా ఎలా దోపిడీకి గురవుతున్నారో అదేవిధంగా వారు మరణానంతరం కూడా చెరిగిపోని కులం కట్టుబాట్లు, ఆహారపు అలవాట్లు, వాటిపై అగ్రవర్ణ కులాల ప్రభావం ఎలా ఉన్నదో అనేక కోణాలలో రచయిత్రి ఈ కథలను నిశితంగా పరిచయం చేశారు. ఈ కథలన్నీ దళిత వర్గ ప్రజల సమస్యల్ని తెలియజేస్తాయి.

భారతీయ సమాజం రాజ్యాంగం లోని అన్ని ప్రాంతాలకు, జాతులకు, పౌరసత్వం కలిగిన ప్రతి పౌరునికి సమాన అవకాశాలు కల్పించాయి. కానీ అవి అందుబాటులోకి రావడం లేదు. వాటిని అందుకోవటానికి పోరాటం తప్పడం లేదు. ఈ నేపథ్యంలో జరిగిన జరుగుతున్న దళిత ఉద్యమాలకు మద్దతుగా ఈనాటికీ సమాజంలో దళిత వర్గ మేధావుల ఆలోచనలు ప్రతీకలు వారి రచనలుగా చెప్పవచ్చు.

బల్లెనే దోస్తు వూల్లె గాదు కథలో సువర్ణ కుటుంబం ఈ సమాజంలో ఏ విధంగా సామాజికంగా, చతికిలబడిందో మనం స్పష్టంగా గమనించవచ్చు. సువర్ణ తల్లిదండ్రులు కూలీనాలీ చేసుకుని బ్రతికేకుటుంబం అలాంటి వారి ఇంట పుట్టిన సువర్ణకు చదువుకోవాలని ఆకాంక్షం మెండుగా ఉన్నప్పటికీ కుటుంబ పరిస్థితులు సువర్ణ పాలిట శాపంగా మారినాయి. సువర్ణ చదువుకునే స్కూల్ టీచర్ వచ్చి "మీ బిడ్డ చాలా తెల్వికలది. గంత మంచిగా చదివే పిల్లను పోయి కుండలపాలు జేసి, ఆమె బతుకు తేర్లు జెయ్యకండ్రి" (పుట :12) అని చెప్తాడు. అప్పుడే మనం అర్థం చేసుకోవచ్చు వారి దీన దుస్థితిని అవకాశాలు ఉన్నప్పటికి కుటుంబ పరిస్థితులు ఆమెకు అనుకూలించవు.

షానిలబడాలె కథలో కూడా సాంబలక్ష్మి పాత్ర ద్వారా నాటి సంఘంలో ఏ విధమైన వర్ణ వ్యవస్థ ఉందో మనం స్పష్టంగా గమనించవచ్చు. సాంబలక్ష్మి కాటారం మండలానికి ప్రెసిడెంటు. మాదిగ స్త్రీ అయినా సాంబలక్ష్మి పట్ల ఏ విధమైన వివక్ష చూపించారో మరియు సాంబలక్ష్మి ఎదుర్కొన్న అవమానాలు, పరిస్థితులు, అసమానతలు, సామాజిక అంశాలను షా నిలబడాలే కథలో రచయిత్రి జూపాక సుభద్ర గారు చూపించారు. సమాజంలో అందరూ సమానమే. స్త్రీ పురుష భేదాభిప్రాయాలు ఉన్నప్పటికీ రాజ్యాంగబద్ధమైన హక్కులు, గౌరవాలు, హోదాలు, పొందడం అందరికీ సరిసమానమే. దళిత స్త్రీ అయిన సాంబలక్ష్మి నాటి సామాజిక దృష్టి ఏ విధంగా ఉన్నదో కథలో మనం చూడవచ్చు.

దేవిపోతల కారటి కథ లో కుటుంబానికి సంబంధించిన అనేక సంబంధాలను నాటి సమాజ పరిస్థితుల్లోనే వారి ఆచారాది వ్యవహారాలను , కుటుంబం స్థితిగతులను వివిధ కోణంలో చాలా చక్కగా తెలిపారు. కుటుంబంలో పండగ వాతావరణం ఏర్పడినప్పుడు అందరూ కలిసి మెలిసి జరిగిన సంఘటనలు పలు సామాజిక అంశాలను చర్చించుకోవడం వంటి విషయాలు మరియు వారి కుటుంబ పరిస్థితులు ఎలా ఉన్నాయో సమాజంలో వారు ఏ విధమైన కఠిన పేదరికాన్ని అనుభవిస్తున్నారో రచయిత్రి చాలా స్పష్టంగా తెలియపరిచారు.

సమకాలీన సమాజంలో క్రిందివర్గ ప్రజల పేదరికాన్ని , వారు ఎదుర్కొనే అవమానాలను, ఉండటానికి తినడానికి కట్టుకోవటానికి కనీస సౌకర్యాలు లేని దళిత పీడిత వర్గాల ప్రజల బాధలు వారి పిల్లల దుస్థితిని షెవ్వ నెత్తురు కథలో రచయిత్రి చాలా మానవీయ కోణంలో తెలియపరిచారు. సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్ లో చదువుకునే విద్యార్థుల సామాజిక స్థితిగతులను ఆ వ్యవస్థల పనితీరును "నూటికి నూటిరవై మందిని కొట్టంలో ఎడ్లను దోలినట్లు దొలడం, హాస్టల్ రన్ చేయడం'(పుట:27) నాటి ప్రభుత్వాల పనితీరును ఎండగట్టడం జరిగింది. ఆ హాస్టల్స్ లొ చదువుకునే ఏ విద్యార్థి కైనా గజ్జి ,పుండ్లు సర్వసాధారణం. అదేందో గాని సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్ లో కుక్కలు, పందులు, కోట్లాటలు ఎక్కడ చూసినా కనిపిస్తాయి. బహుశా సోషల్ వెల్ఫేర్ భాగస్వామ్యం కోసమేమో అని రచయిత్రి జూపాక సుభద్ర గారు ఆవేదనను తెలియజేశారు.

నాటి భూస్వామ్య వ్యవస్థ దగాకోరు దోపిడీ విధానాలను అవలంబిస్తూ రెక్కల కష్టంతో సంపాదించుకున్న భూమిని దొరలు అన్యాయంగా ఆక్రమించుకొని దళిత పీడిత ప్రజలను వెట్టి చాకిరికి బానిసలుగా చేసుకొని, ప్రభువుల వలె వారిని పాలించి, వారి శ్రమను దోచుకున్నారు. సమాజంలో సామాజికంగా అన్ని రకాలుగా వారిని దోషులుగా చిత్రిస్తూ సమాజానికి దూరంగా నెట్టివేయబడడం మా అయ్య కథలో మనం చూడవచ్చు. ఈ కథలో కుటుంబంలో పెద్దదిక్కును కోల్పోయి రెక్కలు తెగిన పక్షుల పిల్లల వలె ఉన్న కుటుంబ గాధను రచయిత్రి జూపాక సుభద్ర గారు మానవీయ దృక్పథంతో తెలియజేశారు.

ఇదివరకు మూడువందల (300) ఎకరాలు ఉన్న చెరువు భూమిని భూస్వాములు మధ్య దళారీ వ్యక్తులు అక్రమంగా ఆక్రమించుకొని చివరకు చెరువును 30 ఎకరాలుగా మార్చిన వైనాన్ని ఆ పరిస్థితులకు గల కారణాలను తెలియజేస్తూ దళితవాడ ప్రజలు బతుకమ్మ పండుగను ఏ విధంగా ఆనాటి కాలంలో కోల్పోయారో వారు ఆ పండుగను జరపకుండా నాటి కాలంలో పై వర్గాల వారు ఏ విధమైన ఆంక్షలు విధించారో సామాజిక కోణంలో రచయిత్రి జూపాక సుభద్ర గారు గద్దెత్కపోయిన బతుకమ్మ కథలో చాలా స్పష్టంగా తెలియజేశారు. సమాజంలో ఉన్న ప్రజలందరు ఆయా సామాజిక వర్గాన్ని బట్టి వృత్తిరీత్యా పనులు పండుగలు చేసుకుంటారు. అలాగే దేవమ్మ ఆ గ్రామ సర్పంచ్. దళిత స్త్రీ

అయినప్పటికీ గ్రామ అభివృద్ధికి తోడ్పడింది. గ్రామ సర్పంచ్ గా దేవమ్మ గ్రామంలో జరుగుతున్న బతుకమ్మ పండుగ చూడడానికి వెళ్తే అక్కడ గౌండ్ల రామన్న అనే వ్యక్తి దేవమ్మను మీరు బతుకమ్మలు ఆడొద్దు. మీ బతుకమ్మనుగద్దఎత్కపోయింది.అనంగానే 'దేవమ్మకు ఆ మాటలుకడుపులోగద్దపారేసి దిగేసినట్లయింది(పుట:43). ఈ విధంగా సమాజంలో పీడిత ప్రజలు సామాజికంగా అణిచివేయబడ్డారు.

కుల వ్యవస్థ సామాజికంగా దళిత వర్గాల ప్రజలను ఏ విధంగా సమాజంలో అణిచివేతలకు గురి చేసిందో ప్రభుత్వ ఉన్నత ఉద్యోగాలలో, వివిధ వ్యాపార రంగాలలో, ప్రైవేటీకరణ రంగాలలో రాణిస్తున్నప్పటికీ అతి భయానక కుల వ్యవస్థ వారి పాలిట శాపంగా మారి వారి పట్ల వ్యతిరేక వ్యత్యాస భావాలను చూపిస్తున్న తీరును శుద్ధి చేయాలె కథలో తెలియజేశారు. ఇతర ప్రాంతంలో ఉద్యోగరీత్యా వలస వెళ్లిన వారికి అద్దె గృహాలు ఇచ్చే క్రమంలో కూడా సామాజికంగా వారు ఏ కులస్తులు అని చూసి ఇచ్చే ధోరణిని ఆ వైనాన్ని ఎండగడతూ ఆమె ఎదుర్కొన్న అనుభవాలను అసమానతలను స్పష్టంగా తెలియపరిచారు.

రాజీపడ్డ రాత కథ లో కూడా సామాజిక అంశాలు స్పష్టంగా కనబడతాయి. దళిత వర్గాల ప్రజల శ్రామిక దోపిడిని వివరించారు రచయిత్రి .ఈ కథలో అదృష్టవంతురాలు ఏం చదవకుండానే అన్ని పరీక్షలు కాపీ కొడుతూ మార్కులు తెచ్చుకుంది యాదమ్మ. అన్ని చదివి కూడా తన అసమాన సామర్థ్యమును, నిర్లక్ష్యతను, కుటుంబంలోని పెద్దలకు వివరణ ఇచ్చుకోలేని పరిస్థితిలో ఆమె పెన్ను లేకపోవడం చేత యాదమ్మ ఒప్పందానికి బానిసగా నిలిచింది దళిత బిడ్డ.

బ్రతుకుదెరువు కోసం దక్కలి రాయక్క ఊరు వూరు తిరుగుతూ మాదిగ కులానికి చెందిన ఆశ్రిత కులాలు చిందు, దక్కలి కుటుంబాలను బిచ్చమెత్తి జీవించే క్రమాన్ని ఎండమావుల వలె వారి జీవితాలు చిన్నాభిన్నంగా ఆటుపోటులకు గురవుతున్న విషయాలను పొట్టకూటి కోసం పురాణాలు చెప్పి బ్రతికే వైనాన్ని స్పష్టంగా రాయక్క మాన్యమ్ కతలో చూడవచ్చు. ఆధునిక ప్రపంచంలో సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినప్పటికీ ఇంక క్రింది స్థాయి వర్గాల ప్రజలు ఒక్క పూట అన్నం కోసం పస్తులు ఉండడం అనేక అవమానాలను ఎదుర్కోవడం నేటి తరంలో కూడా ఆ విపత్కర పరిస్థితులను ఏ విధంగా సమాజంలో ఉన్నాయో వాళ్ల సమస్యలను విషయాలను రచయిత్రి క్షుణ్ణంగా తెలియజేశారు.

సమాజం ఎంత అభివృద్ధి పథం వైపు పయనిస్తున్న, పీడిత ప్రజల సమస్యలు ఎప్పటికీ తీరవు మీరెట్ల వెజ్జులు అనే కథలో కూడా వారి ఆహారపు విషయాలపై తోటి ఉద్యోగస్తులు ప్రవర్తించిన తీరును ఆమె ఎదుర్కొన్న అనుభవాలను, అవమానాలను ఈ సమాజానికి పరిచయం తెలియజేశారు.

తెలుగు రాష్ట్రాలలో వివిధ ప్రాంతాలలో భాషా మాండలికాలు పదాలు మాట్లాడే క్రమంలో యాస, బాష వ్యత్యాసాలు కనిపిస్తాయి. ఆయా ప్రాంతాన్ని బట్టి ప్రజలు వారి భాషా పలుకుబడులను ఉపయోగించి వారి మాట విధానం ఉంటుంది. తెలంగాణ ప్రాంత ప్రజలు అందులోను కరీంనగర్ ప్రాంత వాసులు కమ్మటి తెలుగు భాష మాట్లాడుతారు అట్లానే 'మా మాట గిట్లనే' కథలో కూడా అటెండర్ ఎల్లయ్య భాషా కరీంనగర్ భాష. అప్పుడే ఆధునిక సమాజానికి దగ్గర అవుతున్న ఎల్లయ్య వారి ఆఫీసులో ఏ విధంగా సామాజికంగా సమన్యాయానికి నోచుకోలేదో రచయిత్రి జూపాక సుభద్ర గారు మనకు స్పష్టంగానే చెప్పారు.

ఆదర్శ విధ్వంసం కథలో జ్యోతిరాణి అన్ని రకాలుగా సమాజంలో విధ్వంసానికి గురికాబడుతుంది. సమాజంలో సమానత్వం కొందరికి మాత్రమే సమానం. పీడిత వర్గ ప్రజలకు సమానత్వము అందదని "ఆదర్శ, కులాంతర వివాహాల్లోని ఆధిపత్య కుల పితృస్వామ్యమే జ్యోతి రాణి ప్రాణాల్ని గుట్టుచప్పుడు కాకుండా గుటుక్కున మింగింది".(పుట: 87). సమాజంలోని పరిస్థితులకు కుటుంబ పరిస్థితులకు, ఆమె ఎదుర్కొన్న అనేక అవమానికరమైన సంఘటనలను పరిస్థితులను అసమానతలను మెయిన్ స్ట్రీమ్ వర్గాల ప్రజల మోసం ను గ్రహించి సామాజికంగా కలత చెంది బలైపోయింది.

మాదిగ బక్కన్న ఇంటి మీద పిడుగు పడ్డట్టు దొర మల్ రెడ్డి కూతురి ఇంట్లో పని చేయడానికి పని అమ్మాయి గా బక్కన్న కూతురే కనిపించింది. దొరకి ఎదురు తిరగలేక తన కూతుర్ని పనిచేయడానికి పంపిస్తాడు. బక్కన్న వారి కుటుంబ పరిస్థితులు ఏ విధంగా నాటి కాలంలో దొరలకు బాసటగా నిలిచిందో దళిత కుటుంబాలు రోట్లబడ్డ తల్కాయ వలె వారి జీవితాలు ఆగమ్యగోచరంగా ఉన్నాయని రచయిత్రి స్పష్టంగా తెలియపరిచారు. బక్కన్న కూతురు కమల విషయం తెలుసుకున్న స్కూల్ సారు 'అయ్యో మల్లో వజ్రం తునుక సదువు సట్టుబండలైపాయే గదా"( పుట :93 )అని తల్కాయ పట్టుకున్నాడు. నాటి పేదరికంలో వారు అనుభవించిన అనేక కష్టనష్టాలను బాకీ తీర్చుకోలేని వైనాన్ని అందుకు ప్రతిఫలంగా తమ కూతుర్నే రెండు సంవత్సరాలు దొరల ఇంటి దగ్గరికి పనిచేయటానికి పంపే పరిస్థితులను సామాజిక కోణంలో ఈ కథలో తెలియజేశారు.

మొండి వైదిగం లో సపాయి కార్మికురాలు సుశీల యొక్క పరిస్థితులను మరియు సమాజం లోని స్థితిగతులు ఆమెను ఏ విధంగా ఆట ఆడించిందో ప్రైవేటు దోపిడీ హాస్పటల్ రాజ్యం ఏ విధంగా సుశీలను మోసం చేసిందో తద్వారా సుశీల కుటుంబం ఎంతటి అన్యాయాన్ని ఎదుర్కొందో మొండివైదిగం కథలో చూడవచ్చు. ఎన్నో సంవత్సరాలు కష్టపడి సంపాదించుకున్న యాభై వేల రూపాయలు హాస్పటల్ పాలు చేసినప్పటికీ కూడా సుశీల కొడుకు కాలు కొటేయ్యానికి దారి తీసిన పరిస్థితులను కనికరం లేకుండా సామాజిక స్పృహను మరిచి కర్కశంగా ఆమె పట్ల అవలంబించిన తీరును ఈ కథలో తెలియజేశారు.

### 3.4. దళిత స్త్రీల జీవన విధానం – ఆర్థికకాంశాలు

సాధారణంగా పేద బడుగు బలహీన దళిత కుటుంబాలలో జరిగే సంఘర్షణలకు ప్రధాన కారణం వారి ఆర్థిక దుస్థితి. ఈ ఆర్థిక వ్యవస్థ వారి జీవితాలను చిన్నాభిన్నంగా మలుస్తూ అనేక సమస్యలను సమాజంలో వారి పాత్రలను ప్రస్ఫుటంగా తెలియపరుస్థాయి.ఎన్నోయేళ్లుగా అభివృద్ధికొరకు వారి జీవితాలు ఆకాంక్షిస్తూనే ఉన్నాయి. కానీ వారి ఆర్థిక స్థితిగతుల ఆర్థిక సంబంధ బాంధవ్యాలు తద్వారా ఏర్పడే విపత్కర పరిస్థితులు తమ అభివృద్ధిని అడ్డుకుంటున్నాయని , చుట్టూ పరిసర ప్రాంతాల వలె వారి జీవన విధానాన్ని మార్చుకోలేకపోతున్నారని రచయిత్రి జూపాక సుభద్ర గారు రాయక్కమాన్యమ్ కతలలో దళిత జీవుల ఆర్థిక స్థితిగతులను కొన్ని కథలలో చాలా స్పష్టంగా తెలియజేయడం చేశారు. వారి జీవన విధానాలను దృష్టిలో ఉంచుకొని ఈ కథా సంగ్రహాన్ని సమాజానికి పరిచయం చేస్తున్నారు. దినదినాభివృద్ధి చెందుతున్న దేశంలో మానవుడు విమానాన్ని ఎక్కగలుగుతుండు, అనేక రకాల సంపదను సృష్టిస్తుండు, కానీ దళిత గుడిసెలు మాత్రం ఊరికి చివరన తాటాకుల మట్టాలతోనే నేటికీ ప్రదర్శిస్తూ దర్శనాన్ని కలిగిస్తాయి.

ఆర్థిక వ్యవస్థ మానవత్వ పునాదులపై నిర్మించాలనే దిశగా కథలు, కవిత్వాలు, వ్యాసాలు రచించారు రచయిత్రి జూపాక సుభద్ర గారు.

ముగ్గురు పిల్లలతో బ్రతుకుతెరువు కోసం గుమస్తా ఉద్యోగంలో అనేక ఒడిదుడుకులను మానసిక సంఘర్షణలను, ఆర్థికఇబ్బందులను ఎదుర్కొని ముందుకు సాగుతుంది. మౌనంగా నవ్వి ముభావంగా చూసే కరుణ కన్నీటి గోసలను పాయిదేర్లతనం కథలో చూడవచ్చు. దొరతనం చూపించి సమాజం సిగ్గుపడేలా కరుణా కన్నీటి గాధలను కరుణ చుట్టూ ఉన్న పరిస్థితులకు కరుణ ఎంతలా కరుణాత్మకంగా కుమిలిందో పలు విషయాలను చూడవచ్చు. ఈ కథలో ఎవరు జేసినా పాపమో మా మీద నుంచి బాయె. ఎవల పాపమో పండి ఉచితంగా మా ఆయనప్రాణాలుబయె (పుట :106) అని కరుణా సమాజాన్ని దృష్టిలో ఉంచుకొని చెప్పిన మాటలకు రచయిత్రి కన్నీటి పర్యాంతమయ్యారు.

పుట్టుకతోనే అందురాలైన సంతోష సమాజంలో కుటుంబంలో సంఘంలో ఏ విధంగా చిత్రహింసలకు గురికాబడిందో, ఆమె సామాజిక స్థితిగతులు సంతోషాకు ఏరకమైన స్థితిని కల్పించాయో అమాస కన్నుల పున్నమి కథలో రచయిత్రి జూపాక సుభద్ర గారు వివరించడం జరిగింది. సంతోష గుడ్డి పిల్లగా పుట్టడం వారి కుటుంబ పరిస్థితులను తెలుసుకొని భూమయ్య మోసం చేయడం తర్వాత సంతోష వికలాంగుల సంఘంలో కలిసిపోవడం వంటివి వారి ఆర్థిక సామాజిక స్థితిగతులను తెలియజేస్తాయి. పుట్టింటి వారి మీద మెట్టింటి వారి మీద ఆధారపడకుండా తన జీవనోపాధిని తన గొంతునే ఆసరాగా చేసుకుని బతుకుతుంది.

అనేక విప్లవ భావాలను కలిగి సమాజాన్ని బహిష్కరించి సమ సమాజమే లక్ష్యంగా ఏర్పాటు సిద్ధాంత వాదాన్ని తమ గుండెల్లో రగిలించి అడవుల్లో దాగివున్న అన్నలు గ్రామంలో దాగి ఉన్న దొరలకు సన్నిహితంగా ఉంటూ దళిత

మేధావి అయినటువంటి  పోషన్నా హత్యను ప్రేరేపించడానికి గల కారణాలను ఆ పరిస్థితులను నల్ల జెండా కథలో మనకు తెలియజేశారు. వర్గ ద్రోహులుగా దళిత పీడిత ప్రజలను మోసం చేస్తూ బూటకపు చర్యలతో వారిపై అన్యాయంగా కాల్పులు జరుపుతూ ఆ వర్గాల వారిని దోచుకునే వ్యవస్థ నాటిది. సమాజం తలదించుకునేలా నాటి దళిత జాతుల పరిస్థితులు కుటుంబాల దీనస్థితులు వివరించబడినాయి. అందుకే కథల్లో ఆర్థిక సంబంధ పరమైన వస్తువు కలిగిన కథల్లో స్వార్థం, సంకుచిత మనస్తత్వం పేరుకుపోయిన మౌఢ్యాన్ని చిత్రించారు. దళిత స్త్రీలు నిరంతర శ్రామిక జీవులుగా ఎదిగిన వైనాన్ని రచయిత్రి జూపాక సుభద్ర గారు తెలియజేశారు.

బల్లేనే దోస్తు వూల్లె గాదు కథలో దళిత జీవుల శ్రామిక విధానాన్ని కనీసం బట్టలు కొనుక్కునే స్థాయికి లేని వారి కుటుంబాలను వారి ఆర్థిక దుస్థితిని రచయిత్రి గారు చాలా స్పష్టంగా తెలియచేశారు. సువర్ణ దళిత బిడ్డ అయినప్పటికీ ఎంతో తెలివైనది విజ్ఞానం గలది అయినప్పటికీ తమ కుటుంబం పరిస్థితిలో ఆర్థిక స్థితిగతులు ఆమెకు అనుకూలంగా లేవు కనుక ఆమె మిత్రురాలి దుస్తులు ఒకరోజు ధరించినందుకే ఏర్పడిన పరిస్థితులను మరియు వారి ఆర్థిక దుస్థితిని ఈ కథలో స్పష్టంగా తెలియజేశారు.

షానిలబడాలె  కథలో పేద దళిత కుటుంబానికి చెందిన సాంబలక్ష్మి కాటారం మండలానికి ప్రెసిడెంట్ గా ఎన్నుకోబడుతుంది. ప్రెసిడెంట్ అయినప్పటికీ సాంబలక్ష్మికి కనీసం కట్టుకోవడానికి ఒక రెండు జతల చీరలు కూడా లేవు. ఉన్నది ఒక్కటే ఒంటి మీద సీర, బండ మీద సీర, అన్నట్టుగా ఉన్నది. 'బట్టలేనోల్ల రూపు బాంచ రూపు, అన్నం లేనోళ్ల రూపు కోతి రూపు'(పుట :19) అనేట్టుగా కనీస వసతులు లేని దీనస్థితి పీడిత ప్రజలది. రాజకీయంగా ఆమె నూతన ప్రపంచంలోకి అడుగుపెట్టినప్పటికీ అడుగడుగునా అవమానాలే ఎందుకంటే వారి వేషధారణ నిరంతరం శ్రమనే కలిగి ఉన్న వారి శరీరపు రంగు వీటన్నిటికీ వారి  ఆర్థిక స్థితిగతులు అసమానంగా ఉండటమే కారణంగా  కథలో పరిస్థితులను తెలుసుకోవచ్చు.

కుటుంబ పరిస్థితులు ఎంతగా దారుణంగా ఉంటాయో తిండికి, బట్టకి, ఉండటానికి చాలా ఇబ్బందులు ఎదుర్కోవలసిన పరిస్థితుల నడుమ కొంతమేరకు చదివి అక్షర జ్ఞానాన్ని అందుకొని సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్ లో జాయినింగ్ అయిన తర్వాత కూడా అక్కడ వార్డెన్ చే అవమానించబడి తమకు రావలసిన స్కాలర్షిప్ కొరకు పోరాటం చేయాల్సిన దుస్థితిని, అక్కడ ఎదుర్కొన్న అనేక విపత్కర సంఘటనలను ఆనాటి సమాజంలోని క్రింది కులాల కుటుంబ  సమస్యలను రచయిత్రి షెవ్వా .. నెత్తురు కథలో వారి ఆర్థిక స్థితిగతులను తెలియజేశారు.

బ్రతుకుతెరువు కోసం దొరల గఢీల పనిచేసుకొని పండుగ పూట అందరూ బతుకమ్మను పేర్చుకొని ఆడుతూ పాడుతూ సంబరాలు చేసుకుంటే, దొరల ఇండ్ల పని ముగించుకొని ఇంటికి రాగానే బతుకమ్మను పేర్చి వెళ్తున్న క్రమంలో బతుకమ్మపై పేర్చిన దొబ్బముక్కను ఎత్కపోయే గద్ద ! దానితో గుడిసెల జీవితాలల్లో బతుకమ్మ పండుగయే లేకపోయే. కనీస అవసరాలు

కొనుక్కోలేని దుస్థితి వాళ్ళది. దేవక్క సర్పంచ్ అయినా కూడా దళిత గుడిసెలలో మార్పులు కొంతమేరకు వచ్చినా కూడా వారి ఆర్థిక దుస్థితి మందగమనమే! అని రచయిత్రి జూపాక సుభద్ర గారు ఎంతోభావుకతతో గద్దెత్కపోయినా బతుకమ్మ కథలో చెప్పారు.

సమాజంలో కొంతమంది క్రింది స్థాయి ప్రజలు ఆర్థికంగా ఉద్యోగాల్లో స్థిరంగా ఉండినప్పటికీ కులవివక్ష వారిపై అనేక విమర్శలకు, అవమానాలకు దారితీస్తుంది. 'శుద్ధి చేయ్యాలె'కథ ద్వారా అస్పృశ్యతను ప్రధాన వస్తువుగా చేసుకొని ఈ కథ ముందుకు సాగింది. ఇందులో గౌరవ హోదా ఉన్న కళాశాల అధ్యాపకురాలికి కూడా సమాజం ఎంతటి అవమానాన్ని అందించిందో రచయిత్రి జూపాక సుభద్ర గారు స్పష్టంగా చూపించారు.

ఒక సంవత్సర కాలం వ్యవసాయ పనులలో భాగంగా పిండి బస్తాల కోసం, విత్తనాల కోసం చేసిన అప్పు బక్కన్న పాలిట శాపంగా మారి తన కూతురును మల్ రెడ్డి ఇంటికాడ పనిమనిషిగా రెండు సంవత్సరాలు చేయాల్సిన దుస్థితి మాదిగ బక్కన్న ఇంట వరించింది. రెక్కల కష్టాన్ని నమ్ముకుని జీవనాధారం చేస్తున్న బక్కన్నను మల్ రెడ్డి దొర అప్పు తీర్చలేని వైనాన్ని అదును చేసుకొని తన కూతురి ఇంటికాడ పని చేయనీకి ఒప్పిస్తాడు. నిరాధారుడైన బక్కన్న పరిస్థితి నాటి వారి ఆర్థిక స్థితిగతులు దుర్భరంగా ఉండి బతుకు నడిపించారు. నాటి బక్కన్న పరిస్థితి రోట్లెబద్ద తల్కయ వలె కథలో ఉన్నది.

సమయానికి డబ్బులు అందక సఫాయి కార్మికురాలు సుశీలమ్మ తన కన్నకొడుకు కాలును పోగొట్టుకుంటుంది 'మొండివైదిగం' కథలో కార్పొరేట్ హాస్పిటల్ దుస్థితి వల్ల కష్టం చేసుకుని బ్రతికే రమేష్ కాలు పోగొట్టుకున్నాడు. కట్టిన పైసలు పోయినాయి, కాలు పోయింది అని సుశీల కన్నీటి పర్యంతం అయింది.

రచయిత్రి జూపాక సుభద్ర గారి కథలు అన్ని ప్రధానంగా దళిత వాడల ప్రజల చుట్టూనే తిరుగుతుంటాయి. రాయక్కమాన్యమ్ అన్ని కతలలో సహజంగా, యదార్థంగా వాస్తవిక జీవనంలో ఎదుర్కొన్న సంఘటనలను అనుభవించిన పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఈ కథలు లిఖించారు. ఈ కథలలో పాత్ర సజీవంగా నేటి సమాజంలో మనకు ప్రత్యక్షంగా కనబడతాయి.

తెలంగాణ ప్రాంత ప్రజల పక్షాన దళిత వాడల ప్రజల పక్షాన పేదరికంలో మగ్గుతున్న దళిత గుడిసెల ప్రజల ఆర్థిక స్థితిగతులను సామాజికంగా వారు ఎదుర్కొనే సంఘటనలను అవమానాలను కూలంకషంగా ప్రత్యక్షంగా చొరవ చూపి వారి జీవితాల్లోని ప్రతి ముఖ్యమైన అంశాన్ని లోతుగా విశ్లేషించి సమాజానికి పరిచయం చేశారు జూపాక సుభద్ర గారు.

### 3.5. దళిత స్త్రీల జీవన విధానం – రాజకీయంశాలు:

గ్రామస్థాయిలో ఉండే రాజకీయపరమైన విషయాలు యదార్ధంగా దళిత వాడల ప్రజలు ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత వారిని ఏ విధంగా అవమానాలకు గురవుతున్నారో సంఘంలో కనీస గౌరవ హోదాలు ఇవ్వని దుస్థితిని జూపాక సుభద్ర గారు తన కథలో వివరించారు.

షానిలబడాలె కథలో సాంబలక్ష్మిని ఎం.పి.పి. గా గెలిపిస్తారు. ఎటువంటి రాజకీయ అనుభవం లేని సాంబలక్ష్మిని రాజకీయాల్లోకి లబ్ధి కొరకు దొరలు తీసుకొచ్చి, పేరుకే సాంబలక్ష్మి ఎం.పి.పి.గా పెత్తనం, జవాబుదారితనం, రాజకీయం అంతా దొరలే చేసేవారు. తమ హక్కులను కూడా వారిని అనుభవించకుండా పై వర్గాల వారు ఏ విధంగా దోచుకుంటున్నారో కొన్ని విషయాలను ఈ కథలో పేర్కొన్నారు. సాంబలక్ష్మికి భూములు జాగాల్లేవు. దళిత స్త్రీ అయిన సాంబలక్ష్మిని రాజకీయంగా ఎన్నుకొని ఆమె కట్టు వ్యవహార శైలిపై విభిన్న రీతిలో స్పందించిన తీరును గమనించవచ్చు.

గద్దెత్కపోయిన బతుకమ్మ కథలో దేవమ్మ గ్రామ సర్పంచ్. దళిత మహిళ అయిన దేవమ్మ గ్రామాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తుంది గ్రామంలో రోడ్లు, వీధిలైట్లు, వృద్ధులకు పెన్షన్లు ఇప్పించడం, గ్రామంలో బోరింగ్ వేయించడం పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసినా కూడా చివరకు గ్రామ ప్రజలు దేవమ్మ కులాన్ని దూషిస్తూ పండుగనాడు అవమానిస్తారు. రాజకీయంగా దళిత మహిళ శ్రమను స్వాగతించిన ప్రజలు కుల పరంగా ఆమెను ఆదరించలేదు. ఆమె పట్ల ప్రవర్తించిన తీరును రాజకీయ కోణంలో చూపించారు.

గ్రామస్థాయిలో ఉద్యోగులను చూసే రీతిలో కూడా రాజకీయ వ్యత్యాసం స్పష్టంగా కనిపిస్తుంది. అగ్రవర్ణాల మహిళా ఉద్యోగిని హక్కున చేర్చుకున్న ప్రజలు దళిత మహిళను ఎంతటి ఘోరంగా అవమానించారో శుద్ధి చేయ్యాలె కథలో చూడవచ్చు. రాజకీయ వ్యవస్థ దుర్మార్గపు విధానాల ద్వారా అనేక మంది తమ తమ అస్తిత్వాలను నిలుపుకోలేక తీవ్ర భయభ్రాంతులకు లోనైతున్నారు.

మా మాట గిట్లనే కథలో కూడా ప్రభుత్వ ఉద్యోగులు కిందిస్థాయి ఉద్యోగస్తులపై అధికార దోపిడీ విధానాన్ని రాజకీయంగా వారిని అనేక రకాలుగా పలు సమస్యలకు ఏ విధంగా గురిచేస్తారో ఉద్యోగ సంఘాలను రాజకీయంగా అణచివేయడానికి వారు చేసే కుతంత్రాలను కావాలని సృష్టించే పరిస్థితులను ఈ కథలో చూడవచ్చు.

తమకు ఉన్న రాజకీయ పలుకుబడులను ఉపయోగించి మాదిగ బక్కన్నను బలి పశువును చేసి అప్పు తీర్చలేని బక్కన్న స్థితిని చూసి బక్కన్న కూతురిని పనిచేయ్యానీకి పట్నం తీసుకెళ్లిన పరిస్థితులను రోట్లేబడ్డ తల్కాయలు' కథలో చూడవచ్చు.

కరుణా తన భర్త ప్రాణాన్ని పోగొట్టుకొని తమకు రావాల్సిన నష్టపరిహారం కొరకు ప్రభుత్వం చుట్టూ తిరిగిన వైనం, రాజకీయ నాయకుల చుట్టూ తిరిగిన విధానం అయినప్పటికీ ఆమె నోచుకోని న్యాయం వంటిపలు విషయాలను పాయిదేర్లతనం కథలో చూడవచ్చు. ఆకారణంగా భర్తప్రాణాలు బాంబుదాడిలో పోగొట్టుకొని ప్రభుత్వం ఇస్తానన్న ఉద్యోగం కోసం ఎక్స్ గ్రేషియా కోసం ప్రభుత్వ స్థలం కోసం రాజకీయ నాయకుల చుట్టూ, అధికారుల చుట్టూ తిరిగి వెంపర్లాడిన పరిస్థితులను ఈ కథలో చూడవచ్చు.

నాటి సమాజంలో క్రింది వర్గాల ప్రజలను ఏ విధంగా చూస్తూ వారిపై ఆలంభించిన తీరును సామాజిక రాజకీయ ఆర్థిక కోణంలో చూపించడం చేశారు.సమ సమాజాన్ని తెస్తామన్న అన్నలకు దొరల రాజకీయ పైత్యానికి బలైన పోషన్న విషాదగాధ నల్లజెండా కథలో రచయిత్రి తీవ్రంగా వివరించింది. అనేకులు దళిత నాయకులు తీవ్రంగా పోషన్న హత్య గాధను వ్యతిరేకించి చివరకు న్యాయం జరిగిందని భావిస్తారు. రాజకీయ లబ్ధి గ్రామస్థాయిపై పెంపొందించుకోవడం కొరకు దళితులపై అనేక పాశవీక చర్యలు నేటికీ చేపడుతూనే ఉన్నారు.

### 3.6. దళిత స్త్రీల జీవన విధానం– : సాంస్కృతికాంశాలు

మానవ జీవన పరిణామ క్రమంలో జరిగే అనేక వైరుధ్య పరిస్థితులు, సమతా స్థితిగతులు కాలక్రమేణా ఆచార వ్యవహారాలు, సంస్కృతి సంప్రదాయాలు, ప్రవర్తన, సామాజిక జీవనం, వేష భాషలు, మతం, జాతి, కుల, సంస్కృతులు, సాహిత్యం, పండుగలు ,ఆదర్శాలు, సిద్ధాంతాలు, కళలు, వృత్తిరీత్యా పనులు అనేవి మనిషి యొక్క అస్తిత్వ స్థాయిని వారి జీవన క్రమాన్ని తెలుపుటకు ఎల్లవేళలా తోడుంటాయి. ఇందులో ప్రధానంగా మానవ సమాజాన్ని క్షుణ్ణంగా అర్థం చేసుకోవడానికి సంస్కృతి – సంప్రదాయాలు అత్యంత కీలకంగా పని చేస్తాయి.

రచయిత్రి జూపాక సుభద్ర గారు రాయక్క మాన్యమ్ కతలలో తెలంగాణ ప్రాంతీయ ప్రజల సంస్కృతిక పరమైన అంశాలను ప్రస్తావించారు. వివిధ రకాలైన పండుగలు వృత్తిరీత్యా ఆచార వ్యవహారాలు అనేక సంఘటనల కథల సమహారం రాయక్క మాన్యమ్ కతలలో ప్రస్ఫుటంగా జూపాక సుభద్ర గారు లిఖించడం జరిగింది. వాటిని చెప్పే ప్రయత్నం చేస్తాను.

దేవి పోతల కారటి కథలో తన చిన్ననాటి జ్ఞాపకాలను తమ కుటుంబం దసరా పండుగ సంబరాలు చేసుకున్న విధానం కుటుంబ సభ్యులంతా ఉత్సాహంగా ఉన్న తీరుతెన్నులు ఈ కథలో మనం చూడవచ్చు. పండుగ పూట వారు వెన్నెల పాటలు, బతుకమ్మ పాటలు, కోలాటం పాటలు, కాముని పాటలు, పెళ్లి పాటలు, మరియు పోషమ్మ కథలు, ఎల్లమ్మ కథలు, బీరన్న కథలు, మల్లన్న కథలు, పాండవుల కథలు, జాంబవంతుని కథలు, వాళ్ళ అక్క సమ్మక్కక తన తీయని గొంతుతో చెబితే అందరూ హాయిగా వినేటోరు.

మా అయ్య కథలో కుటుంబ పెద్ద దిక్కును కోల్పోయి శోకసముద్రంలో అందరూ ఉంటారు. వాళ్ల అయ్యను గుర్తుకు తెచ్చుకొని బతికి ఉన్నంతకాలం ఆయనతో పంచుకున్న పండుగలు సంప్రదాయాలు పండుగ పూట రోజు, అందరూ కలిసి ఉండే తీరును చక్కగా వర్ణించారు. వాళ్ళ అయ్యా మరణించిన తర్వాత సాంప్రదాయం ప్రకారం ఆయనకు పిండం పెట్టి ఆత్మ శాంతిని కలగజేస్తారు.

తెలంగాణ ప్రాంతీయ ప్రజల ముఖ్య పండుగ బతుకమ్మ పండుగ. అన్ని ప్రాంతాలు బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా జరుపుకుంటారు గద్దెత్కపోయిన బతుకమ్మ కథలో ఈ పండుగ యొక్క ప్రాధాన్యతను తెలిపారు. బతుకమ్మ పండుగ నాడు గ్రామంలోని చెరువు చుట్టూ గుంపులు గుంపులుగా సిల్క్ సీరెలు,పూల సీరెలు,మెరుపు సీరెలు, సప్పట్లతోటి పాటల్తోటి సెరువు నీళ్లు కూడా తపుకు తపుకు మనకుంటా దరువు గలుపుతున్నాయని అక్కడికి వచ్చిన మహిళలు ఈ విధంగా బతుకమ్మ పాటను పాడుతారు...

"రామ రామ రామ ఉయ్యాలో.... రామనేసి.... రామ ఉయ్యాలో అని అందరూ కలిసి బతుకమ్మను సంబురంగా చేసుకుంటారు".(గద్దెత్కపోయిన బత్కమ్మ –కథ:పుట :46)

బతుకమ్మ పాట రామ రామ రామ ఉయ్యాలో.... రామనే సి రామ ఉయ్యాలో అని పాడుతుంటే మనకు రాముడేంది రాముడు లేదు రావణుడు అని పాడుంద్రక్క అని యూత్ పిలగాడు అంటాడు. అంటే ఎన్ని విధాలుగా వారిని అవమానించి ఉంటే ఆ పిల్లగాడికి అంత కోపం వచ్చిందో మనం అర్థం చేసుకోవచ్చు.

చివరగా నోరార, కడుపారా పాటలు పాడుకుని బతుకమ్మను నీళ్ళలేసుకుంటా " పో... పో ....బతుకమ్మ. పోయిరా బతుకమ్మ. పొద్దువాయె బతుకమ్మ.... అని బతుకమ్మను సాగదోలింద్రు". (గద్దెత్కపోయిన బత్కమ్మ –కథ:పుట:46). వంటి పలు విషయాలను ఈ కథలో తెలియజేశారు.

రాయక్క మాన్యమ్ కతలో కూడా డక్కలి రాయక్క చెప్పే 'జాంబ పురాణం' పండుగ పూట నాడు డక్కలి రాయక్కచెప్పే కథలు మాదిగ వైభోగం, కుల పురాణాలు పటం వేసి కులం కథలు చెప్పే తీరును రచయిత్రి జూపాక సుభద్ర గారు చాలా స్పష్టంగా తెలిపారు. దళిత కుటుంబాలను ఆశ్రయించి జీవనోపాధిని పొందుతున్న కింది కులాల వారి జీవన చక్రాలను జీవిత గాధలను డక్కలి రాయక్క చాలా అద్భుతంగా వివరిస్తుంది.

రచయిత్రి తెలంగాణ ప్రాంత దళిత వర్గాల ప్రజల పీడిత వర్గాల ప్రజల అస్తిత్వాలను వారు సంస్కృతి సంప్రదాయాల వలన నేటికీ నాటికి సమాజంలో ఏ విధంగా అణిచివేయబడినారో చాలా ఉద్వేగపూరితంగా నిండైన సొగసుల భాషతో పరిమళార్థాన్ని ఇచ్చేటట్టుగా తన మనస్సులో రేకెత్తించిన అనేక అంశాలను ఈ రాయక్క మాన్యమ్ కతలలో వివరించడం జరిగింది.

జూపాక సుభద్ర గారి కథలోని స్త్రీలు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా,పలు అంశాలను పరిశీలించాను ముందు అధ్యాయంలో భాషా పరిశీలన చేస్తాను.

# అధ్యాయం – 4

## రాయక్క మాన్యమ్ కతలు – భాషా పరిశీలన

### 4.1. భాష :

మానవజాతికి సమాజంలో భాష తప్పనిసరి. భాష,సమాజం పరస్పరం ఒకదానిమీద ఒకటి ఆధారపడి ఉంటాయి భాషలేని సమాజం మరియు సమాజం లేని భాష ఉండదు. భౌగోళిక పరిస్థితులను బట్టి భాషను పరిమితం చేసుకున్న ప్రజలను భాష సమాజాలుగా విభజించారు. అందులో భాగంగా తెలంగాణ ప్రాంత ప్రజలు ప్రత్యేకమైన భాష విధి విధానాలను కలిగి ఉన్నారు. తెలంగాణ ప్రాంతంలో గ్రామీణ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు భాష అనేక విధాలుగా మారుతూ వస్తుంది. తెలంగాణ భాష పై ఉర్దూ భాష ప్రభావం ఎక్కువగా ఉంటుంది.

నేడు ప్రసారమాధ్యమాలలోని భాషకు తెలంగాణ గ్రామీణ స్థాయిలో ప్రజలు మాట్లాడే భాషకు భిన్న రకాలుగా పోలిక ఉంటుంది. పుస్తక రూపంలో ఉన్న భాషకు తెలంగాణ యాస భాషకు కూడా పోలికలు ఉండవు. ఎందుకంటే ఇప్పుడు ప్రసార మాధ్యమాలలో మరియు ఇతరత్రా పుస్తకాలలో కోస్తాంధ్ర భాష పలుకుబడులను  విధానాలను మాత్రమే ఉపయోగిస్తున్నారు. తెలంగాణ ప్రాంత ప్రజలు మాట్లాడే భాష కేవలం వాక్ రూపమే తప్ప పుస్తక రూపంలో లేదు.

రచయిత్రి జూపాక సుభద్ర గారు తన కథలను కవిత్వాలను ఇతర వ్యాసాలను అచ్చమైన తెలంగాణ భాష యాస పలుకులను ఉపయోగించి అందులో దళిత బహుజన వర్గాల వారు గ్రామీణ స్థాయిలో ఏ విధమైన భాషా ప్రయోగాలు చేస్తారో అటువంటి పదాలను సేకరించి రాశారు.

తెలంగాణ ప్రాంత  క్రింది స్థాయి వర్గాల ప్రజల అస్తిత్వపు స్థిరమైన భాషా పదాలు ,  భాషా ప్రయోగం వంటి విషయాలు నేటి పాఠ్య పుస్తకాలలో గాని, బయట పుస్తకాలలో కానీ,ప్రసార మాధ్యమాలలో గాని, టీ.వీ.లు, రేడియోలు, సినిమాలలో ఎక్కడ చూసినా కూడా తెలంగాణ భాష మనకు కనిపించదని కోస్తాంధ్ర భాషనే ఎక్కువగా వాడుతారని నేటికీ కూడా అదే స్థిరమైన భాషగా గుర్తింపు పొందిందని తెలంగాణ భాష అంతగా ప్రచారంలోకి రాలేదని తన కథల ద్వారా తెలియజేశారు. ఆంధ్ర ప్రాంత భాషా ప్రభావం నేటికీ తెలంగాణ భాషపై చూపుతుంది. గ్రామీణ స్థాయిలో దళిత మహిళలు గుడిసెలలో మాట్లాడుకునే భాషా పదాలు నేటికీ కనీసం పుస్తకాలలో ఎక్కడైనా ఒక పదం ఉంటే చూడాలని రచయిత్రి జూపాక సుభద్ర గారు తన మనసులో అనుకొని తన రూపంలోనైనా అ భాషను పుస్తకాలలో పొందుపరచుకోవడం కోసం కథలు వ్యాసాలు కవిత్వాలు రాయడం జరిగింది.

ఒకానొక సందర్భంలో తెలంగాణ భాష గురించి రచయిత్రి జూపాక సుభద్ర గారు ఈ విధంగా పేర్కొంటున్నారు "మా మాట గిట్లనే కథలో ఎల్లయ్యది కరీంనగర్ కమ్మటి కరీంనగర్ తెలుగు మాట్లాడుతాడు. నీళ్లతో కూడుకున్న మట్టి మాట ఎల్లయ్యది . నా మట్టి పొరల తరాల భాష ఎల్లయ్య భాష. ఎల్లయ్య మాట్లాడితే నిద్ర బోయిన నా నరాలన్నీ వాన బడిన నేలమ్మలే పచ్చగా నవ్వినట్లుంటది(రాయక్క మాన్యమ్:పుట:80).

మా భాష నే కాదు, మా వాళ్ళ పేర్లు గాని, మా దేవుళ్ళ పేర్లు గాని, మా వాళ్ల పండుగల పేర్లు గాని, మా వంటకాల పేర్లు గాని, మా వాళ్ళ కట్టుబాటు ఉన్న బొమ్మలు గాని చూద్దామన్న కనబడక పోవడానికి కారణాలు, అడ్డంకులేమిటో తెల్వక పోయేది అని రచయిత్రి సుభద్ర గారు తెలిపారు.

పుట్టుకతో ఏదీ రాదు. అభ్యాసంతోనే అన్ని అందుకుంటాము అనే ఆత్మవిశ్వాసంతో రచయిత్రి జూపాక సుభద్ర గారు తన ప్రాంతపు భాష పట్ల జీవితాల పట్ల మమకారం పెంచుకొని నిరంతరం అభివృద్ధిని అందుకున్న పై వర్గాల ప్రజలు వారిచే అనేక కష్టాలు, నష్టాలు అందుకున్నటువంటి దళిత బహుజన శ్రామిక జీవుల యదార్థ సంఘటనలను సమాజంలో అన్ని వర్గాల వారికి నిరంతర పుస్తక పఠన ప్రియులకు, సామాజిక ఉద్యమకారులకు, దళిత బహుజన ఆదివాసి మేధావులకు అందిపుచ్చేలా కథలను తమ జీవద్భాషలో ప్రచురించడం జరిగింది.

ఒకే భాషకు ప్రజల వ్యవహారంలోనూ, పదాలలోను వీటి ఉచ్చారణలోనూ,ప్రత్యాయాలలోనూ, పదాల అర్థంలోనూ బేధాలు ఉండి, ఆ భాషలో రకాలు ఉంటాయి.ఒకే భాషకు ఉన్న ఇటువంటి రకాలని మాండలికాలు అని అంటారు"(సుబ్రమణ్యం 2007:174).ఇటువంటి మాండలికాలు కొన్ని ప్రాంతాలకు పరిమితమై ఉంటాయి. అందుకే కొంతమందికే పరిమితమై, కొద్ది ప్రాంతంలోనీ వారికే తెలిసి ఉండి, వారికి మాత్రమే అర్థమయ్యే భాషను 'మాండలికం' అంటారు. ఒక వ్యక్తికి మరొక వ్యక్తికి మధ్య భాష స్పష్టంగా ఉంటుంది. ఇలా ఒకే వ్యక్తికి పరిమితమై భిన్నమై ఉన్న భాషను 'వైయుక్తిక మాండలికం' అంటారు.

తెలుగు భాషా శాస్త్రవేత్తలు భాషకు సంబంధించి భాషను నాలుగు మండలికాలుగా విభజించారు. అందులో భాగంగా భద్రిరాజు కృష్ణమూర్తి విభజించిన నాలుగు మండలికాల్లో ఉత్తరమాండలిక భాష విభాగానికి చెందిన మాండలిక పదాలే ఈ రాయక్క మాన్యమ్ కతలలో స్పష్టంగా మనకు కనిపిస్తున్నాయి. ఈ కథల సంపుటిలో తెలంగాణ భాష, సంస్కృతికి సంబంధించిన పదాలు ఎక్కువగా ఉన్నాయి. తెలంగాణ దళిత వర్గాల ప్రజల ఆచార వ్యవహారాలు, జాతరలు, పండుగలు, కట్టుబాట్లు, ఆహారపు అలవాట్లు మొదలగు వ్యవహారాలనందు వారు ఉపయోగించే భాష పలుకుబడులు ఎక్కువగా ఇందులో ఉన్నాయి.

ప్రమాణ భాషకు విలక్షణంగా ఉంటూ తనదైన ప్రత్యేక లక్షణం కలిగి ఉండడం ప్రధాన భాషలో అంతర్భాగమై విరజిల్లడం ప్రధాన భాష కి మాండలిక భాషకి స్పష్టమైన అంతర్భేదం ఉంటుంది.

జూపాక సుభద్ర గారు ఎక్కువగా తెలంగాణ ప్రాంత గ్రామీణ దళిత ప్రజల భాషల్లో దాగి ఉన్న ఔన్నత్యాన్ని, మాధుర్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ కథలు రాయడం జరిగింది. చిన్నప్పటినుండి మాండలిక భాషను మాటల్లో తప్ప రాతల్లో ప్రయోగించడం మాండలిక భాషలో రాయాలి అనుకున్నప్పుడు చాలా కష్టం అవుతుంది. అయినప్పటికీ ఆ భాషను సమర్థవంతంగా వాడారు.

**4.2. తెలంగాణ ప్రాంతీయ పదాలు :**

1. తొవ్వలు –దారి (పుట: 13)

2. బింకంగా – గట్టిగా. (పుట: 12)

3. సందకాడ – సాయంకాలం. (పుట: 13)

4. కొట్లాటలు– గొడవలు. (పుట :14)

5.బుగులైతందే – భయం అవ్వడం. (పుట :13)

6. దుడ్డె – దూడ. (పుట :14)

7. సెల్కన్నది. –పొలం ఉన్నది. (పుట :13)

8. నాగ లేకుండా –. క్రమం తప్పకుండా. (పుట :13)

9. అంగి పట్టించాడు – దుస్తులు కుట్టించాడు (పుట:14)

10. మతలావులు – విషయాలు (పుట :14)

11. సమజుగాలె – అర్థం కాలేదు. (పుట :15)

12. వాకిట్లో విసిరేసింది – ఇంటి బయట వేసింది (పుట :15)

13. బట్టలకు కగ్గిపెట్ట –బట్టలకు నిప్పు పెట్టుట (పుట :15)

14. నాకు ఏతులఫీలింగు – నాకు ఎలాంటి అభిప్రాయాలు. (పుట :16)

15. పెనిమిటి – భర్త (పుట :16)

16. తానం – స్నానం (పుట :17)

17. సిరెలు – చీరలు (పుట :17)

18. కంచం – పళ్లెం (పుట :18)

19. సెప్పులు – చెప్పులు (పుట :18)

20. ధోతిగట్టి – పంచకట్టి (పుట :18)

21. అంగెసుకొని – చొక్కా వేసుకొని (పుట :18)

22. సిదురుకుంటున్నావు – కోపగించుకుంటున్నావ్ (పుట :18)

23. బాట పొంటి – దారి పొడవున (పుట :18)

24. లొల్లి – గొడవ. (పుట :18)

25. కారటి – ఉత్తరం (పుట:21)

26. సోది. –విసుగు చెందడం (పుట :21)

27. నౌకరి – ఉద్యోగం (పుట :21)

28. సోపతి గాళ్లు – స్నేహితులు. (పుట :21)

29. పుర్సుతీగ – తృప్తిగా (పుట :22)

30. అవ్వ – అమ్మ. (పుట :22)

31. అయ్యా – నాన్న (పుట :22)

32. ఎతసితలు – మంచి చెడు (పుట :23)

33. నీకు మతికున్నదా – గుర్తున్నదా (పుట :23)

34. కార్జం – లివర్. (పుట :23)

35. పలారం – ప్రసాదం (పుట :23)

36. తెల్ల బంగారం – పత్తి చేను (పుట :24)

37. తాల్కకాయ మెత్త దీసుకునే దానికి – జుట్టు కడుక్కోవడానికి (పుట :24)

38. రాగడి మన్ను – నల్ల మట్టి (పుట :24)

39. జాజాజులు. – నిగనిగలాడుతున్నట్లు (పుట :24)

40. సంగతి – విషయం (పుట :24)

41. పీనుగు – శవం. (పుట :25)

42. సెరలు – బాధలు (పుట :25)

43. బొొబ్బయ్యే. – గొడవ జరిగేను (పుట :25)

44. పర్కాలు – పరిగెలకు (పుట :25)

45. బురుసులాట – గోనుక్కోవడం (పుట :25)

46. జింజులు – చికాకులు (పుట :25)

47. కొొట్టం – పశువులదొొడ్డి. (పుట :27)

48. పైలం – జాగ్రత్త (పుట :28)

49. ముడుపులు – లంచం (పుట :29)

50. దవాఖాన – ఆసుపత్రి (పుట :31)

51. ఎతలు – బాధలు. (పుట :33)

52. గావర చేస్తుండు – ప్రాణం పోయేట్టు చేస్తున్నాడు (పుట :34)

53. బొంద పెట్టుట –భూమిలో పూడ్చుట (పుట :34)

54. మడుగుల నీళ్లు – కాలువల్లో నీళ్లు (పుట :35)

55. తోల్సురు కానుపు – మొదటి కాన్పు (పుట :36)

56. మరుమన్న తల్లి – సవతి తల్లి (పుట :36)

57. తునకలు – ఎండిన మాంసం ముక్కలు (పుట :39)

58. రేతం చేసుకొని – కష్టం చేసుకుని (పుట :40)

59. రివాజు – హక్కు (పుట :45)

69. ఇజ్జత్ యిర్తి – పరువు మర్యాదలు (పుట :45)

70. సర్వ – చెంబు (పుట :47)

71. బుక్కుకుంట – తినుకుంటా (పుట :47)

72. దొబ్బతున్క – కార్జం ముక్క (పుట :48)

73. తానాల అర్ర – స్నానం చేసే గది (పుట :53)

74. పాయకానా – మరుగుదొడ్లు (పుట :53)

75. చప్రాసి – పనిమనిషి. (పుట :56)

76. కడజాతోలంటకదా – తక్కువ కులస్తులు (పుట :56)

77. మాన్నెం – మాదిగ కింది కులాలైనా చిందు , డక్కలి ఉమ్మడి భూమి (పుట :68)

78. కైలాట్కలు – గొడవలు. (పుట :70)

79. అనింగేకాయ – సొరకాయ (పుట :74)

80. సంగతులు – విషయాలు (పుట :74)

81. తబదల – బదిలీ (పుట :79)

82. కొలువు – ఉద్యోగం (పుట :79)

83. మనసుకు గింత వుప్పసలేదు – ఊరట లేదు (పుట :79)

84. నాయమానంగా జెప్తున్న – నా మనస్సాక్షిగా చెప్తున్న. (పుట :81)

85. యాదిచేసుకొనుట – గుర్తుతెచ్చుకొనుట (పుట :81)

86. తోల్కరావడం – తీసుకొని రావడం (పుట :82)

87.గిప్పుడు కచ్చిరు పనులు – వ్యవసాయ పనులు (పుట :88)

88. రందిపడకు – బాధపడకు (పుట :89)

89. మిత్తి – వడ్డీ (పుట :89)

90.తోవ్వాలు – దారులు (పుట :93)

91. ఊర్లో సేతబడి – మూఢనమ్మకాలు మంత్రాలు (పుట :114)

92. గిచ్చకయ్యాలు – గొడవలు (పుట :115)

**4.3 అన్య దేశ్యలు :**

"ఏ భాషలోనైనా పదాలు దేశ్యలు ( indigenous) అన్ని దేశాలు (foreign) అని రెండు రకాలుగా ఉంటాయి. మూల భాషల నుంచి సంక్రమించిన దేశ్యాలు. తదితరాలు అన్యదేశ్యాలు. భాషలో కొత్త పదాలు చేరడానికి ముఖ్యమైన కారణం ఆధానం (borrowing) సాధారణంగా ఒక భాషలు మాట్లాడే ప్రజలు భౌగోళికంగా సమీప వర్తి భాషల నుంచి గానీ సాంఘిక రాజకీయ మత సాంస్కృతిక వాణిజ్య సంబంధాల వల్ల దూర వర్తి భాషల నుంచి గాని కొత్త పదజాలాన్ని గ్రహిస్తారు. ఒక భాషా వ్యవహర్త ఒక వస్తువు గాని, ఒక భావాన్ని గాని సూచించడానికి తగిన పదం తన భాషలో లేనప్పుడు తనకు సన్నిహిత సంబంధం వ్యవహర్త భాషలో ఆపద ఉంటే దాన్ని స్వీకరిస్తాడు పరిపాలన వ్యవస్థలో పరపాలకుల భాషలలో పదజాలం పరిపాలితుల భాషలో చేరే అవకాశం ఎక్కువగా ఉంటుంది. వాణిజ్య సంబంధాల వల్ల భాషలు పదాలలో పరస్పరం ఇచ్చి పుచ్చుకుంటారు ఇలాంటి పదాలను బట్టి భాషా వ్యవహర్తల సంబంధ స్వభావాన్ని ఊహించవచ్చు" (కృష్ణమూర్తి, భద్రిరాజు, తెలుగు భాష చరిత్ర, పుట. 313)

ద్రావిడ భాషా కుటుంబానికి చెందిన తెలుగును చారిత్రికంగా పరిశిలిస్తే ప్రాచీన దశలో తత్సమ తద్భవ పదజాలం ఎక్కువగా చేరినట్లు చెప్పవచ్చు. మహమ్మదీయుల పరిపాలన కాలంలో అరబిక్ పర్షియన్ భాషా పదాలు తెలుగువారి రాజకీయ సాంఘిక రంగాలలో వ్యవహారంలోకి వచ్చాయి. ఆ తరువాత వరుసగా పోర్చుగీసు ఇంగ్లీషు మొదలైన యూరోపియన్ భాషల ప్రభావం తెలుగు పైన ఎక్కువగా కనిపిస్తుంది.(కృష్ణమూర్తి,భద్రిరాజు,తెలుగు భాష,చరిత్ర:పుట:313 ).

రచయిత్రి  జూపాక సుభద్ర కథలోని ఉర్దూ భాషా పదాలు మరియు పోర్చుగీసు భాషా పదాలు మరియు ఇతరత్రా భాషా పదాలు గుర్తించే ప్రయత్నం చేస్తాను.

### 4.4.1. ఉర్దూ భాషా పదాలు :

| | |
|---|---|
| 1. మాదర్సోద్ | (పుట:15) |
| 2. కాగితం | (పుట:15) |
| 3. జీబు | (పుట:16) |
| 4. చెప్పులు | (పుట:18) |
| 5. అంగి | (పుట:18) |
| 6. జాగ | (పుట:21) |
| 7. ఆసామి | (పుట:21) |
| 8. నౌకరి | (పుట:21) |
| 9. బాంచేన్ | (పుట:22) |
| 10. కిరాయి | (పుట:27) |
| 11. ముండ | (పుట:28) |
| 12. హుషారు | (పుట:29) |
| 13. దవాఖాన | (పుట:31) |
| 14. కరాబు. | (పుట:33) |
| 15. మన్ను | (పుట:34) |
| 16. సర్కారు | (పుట:44) |
| 17. బేరీజు | (పుట:50) |

18. పాయఖానా. (పుట:53)

19. చప్రాసి (పుట:56)

20. రివాజు. (పుట:65)

21. బస్తి (పుట:105)

22.లంగ (పుట:114)

**4.4.2 . పోర్చుగీసు భాష పదాలు :**

1. సబ్బు (పుట:12)

2. టమాట (పుట:17)

3. తువ్వాలు (పుట:88)

4. తంబాకు (పుట:88)

**4.4.3. ఒరియ భాష పదాలు :**

1. జీతగాడు. (పుట:38)

2. బుగులు (పుట:75)

**4.4.4. పారశిక భాష పదాలు :**

1. కుర్చీ (పుట:20)

2. గంజి (పుట:23)

**4.4.5. తుర్కీ భాష పదాలు :**

1. కుర్సీ (పుట:20)

**4.4.6. హిందీ భాష పదాలు:**

1. మెహర్బానీ (పుట:60)

2. దోస్త్ (పుట:12)

3. చాల్ బాజ్ (పుట:16)

**4.4.7. కన్నడ పదాలు:**

1. నంగనాచి (పుట:33)

2. స్నానం (పుట:55)

రచయిత్రి జూపాక సుభద్ర కథల్లో చాలావరకు అన్యదేశ్య పదాలల్లో ఆంగ్ల పదాలను ప్రయోగించారు. భాషా పరిశీలనలో భాగంగా కథల్లో వాడిన ఆంగ్ల పదాలను గుర్తించే ప్రయత్నం చేశాను.

### 4.4.8. ఆంగ్ల పదాలు :

1. బ్యాగ్ (పుట: 12)
2. స్కూల్ (పుట :12)
3. డ్రెస్సు (పుట :12)
4. ప్రైమరీ (పుట :12)
5. హై స్కూల్ (పుట: 12)
6. హోం వర్క్ (పుట :13)
7. యూనిఫామ్ (పుట :13)
8. బిస్కెట్లు (పుట: 13)
9. పేపరు (పుట :13)
10. పెన్ను (పుట: 14)
11. చార్జి (పుట :15)
12. ప్రెసిడెంట్ (పుట :15)
13. కాంగ్రెసు (పుట :16)
14. టి.డి.పి (పుట: 16)
15. ఎం.పి.టి.సి (పుట :16)
16. ఎం.పి.పి. (పుట :16)
17. లీడర్లు (పుట: 17)
18. ఆఫీసు (పుట :17)
19. డౌటు (పుట :17)

20. ఎం.ఆర్.ఓ. (పుట: 19)

21. ఎం.డి.ఓ . (పుట :19)

22. క్లర్కు (పుట :19)

23. మేడం. (పుట: 19)

24. అకౌంట్స్ (పుట: 19)

25. బీరువా (పుట :20)

26. పోస్టు (పుట :22)

27. షాపు (పుట: 24)

28. బిల్డింగు (పుట: 27)

29. సోషల్ వెల్ఫేర్ హాస్టల్లు (పుట: 27).

30. వెంటిలేషన్లు (పుట: 27)

31. టాయిలెట్లు (పుట: 27)

32. బోరింగ్ (పుట: 27)

33. టౌన్ (పుట: 27)

34. ఒకేషనల్ (పుట: 27)

35. వర్కర్లు (పుట :28)

36. స్వీపర్ (పుట: 28)

37. వార్డెన్ (పుట :28)

38. అటెండెన్స్ (పుట: 29)

39. కంట్రోల్ (పుట: 29)

40. శాడిస్టు (పుట :29)

41. టైం (పుట :29)

42. విజిటర్స్ (పుట :30)

43. లిస్టు (పుట: 30)

44. థర్డ్ (పుట: 30)

45. గవర్నమెంట్ (పుట: 30)

46. టెస్ట్ (పుట: 30)

47. టెస్టర్ (పుట: 31)

48. పాకెట్ (పుట: 31)

49 . సీరియస్ (పుట: 31)

50. అబార్షన్ (పుట: 31)

51. సీనియర్స్ (పుట: 32)

52. అర్జంటుగా (పుట: 34)

53. బస్ (పుట :36)

54. డీలరు (పుట: 44)

55. లైట్ (పుట: 44)

56. రేషన్ కార్డు (పుట: 44)

57. బ్రౌన్ (పుట :49)

58. కవరు (పుట: 49)

59. కమిషన్ (పుట: 49)

60. జూనియర్ (పుట: 49)

61. లైబ్రరీ (పుట: 49)

62. ఫ్రెండ్స్ (పుట: 49)

63. రిక్రూట్మెంట్ (పుట: 50)

64. డిపార్ట్మెంట్ (పుట: 50)

65. ట్రాన్స్ఫర్ (పుట: 50)

66. కంగ్రాట్స్ (పుట: 50)

67. బస్ మేట్ (పుట: 50)

68. నెక్స్ట్ స్టేజి (పుట :50)

69. హాయ్ (పుట: 51)

70. జాయిన్ (పుట: 51)

71. సిటీ (పుట: 51)

72. సర్వీసు (పుట :51)

73. రిలీవ్ ఆర్డర్ (పుట :51)

74. బెంచి (పుట :52)

75. చాయ్ (పుట :52)

73. ప్రిన్సిపాల్ (పుట:52)

74. స్పెషల్ (పుట :52)

75. బస్టాండు (పుట: 52)

76. సీరియస్ నెస్ (పుట :54)

77. కాంపౌండ్ (పుట: 54)

78. సింగరేణి (పుట: 57)

79. కాలరీస్ (పుట: 57)

80. ఏరియా (పుట: 57)

81. టీవీ (పుట :57)

82. ఫస్ట్ (పుట: 58)

83. టెక్స్ట్ (పుట: 59)

84. క్లాసులు (పుట :60)

85. టైం పాస్ (పుట: 61)

86. బాక్స్ (పుట: 61)

87. టెన్షన్ (పుట: 62)

88. గ్యారంటీ (పుట :62)

89. ఆన్సర్ (పుట :62)

90. గ్రామర్ (పుట: 62)

91. హలో (పుట :63)

92. లంచ్ (పుట: 73)

93. ఫైల్ (పుట :73)

94. క్యాంటీన్ (పుట: 73)

95. అగ్రికల్చర్ (పుట :73)

96. ప్రపోజల్ (పుట: 74)

97. స్పెషల్ (పుట :74)

98. సెక్షన్లు (పుట: 74)

99. కొలీగ్స్ (పుట :74)

100. కరెంటు (పుట: 74)

101. రెగ్యులర్ (పుట: 75)

102. సిగ్నల్ (పుట: 75)

103. టేబుల్ (పుట: 75)

104. వెజ్ (పుట :76)

105. నాన్ వెజ్ (పుట: 76)

106. స్కాన్ (పుట :76)

107. ప్యూర్ (పుట:76)

108. ఎగ్ (పుట:76)

109. డైరెక్టుగా (పుట:78)

110. అటెండర్ (పుట:79)

111. ట్రాన్స్ఫర్ (పుట:79)

112. కార్పొరేషన్ (పుట:80)

113. యిరిగేషన్ (పుట:80)

114. గోల్డెన్ (పుట:80)

115. క్యాడర్ (పుట:80)

116. క్లాస్ ఫోర్ (పుట:80)

117. ఇంగ్లీషు (పుట:80)

118. సరెండర్ (పుట:81)

119. డోంట్ టాక్ (పుట:82)

120. గెట్ అవుట్ (పుట:82)

121. లాజిక్ (పుట:82)

122. హాస్పిటల్ (పుట:82)

123. సెల్ఫ్ (పుట:83)

124. ఫ్రమ్ (పుట:83)

125. లెటర్ (పుట:83)

126. డిస్టబ్ (పుట:83)

127. డాక్టర్ (పుట:84)

128. పోలీస్ స్టేషన్ (పుట:85)

129. పనిష్మెంట్ (పుట:86)

130. బ్యాడ్ న్యూస్ (పుట:86)

131. జెండర్ (పుట:87)

132. ఎలక్షన్ (పుట:88)

133. బ్యాంకు (పుట:88)

134. బిజినెస్ (పుట:88)

135. హెడ్ క్వార్టర్స్ (పుట:88)

136. సి. ఐ (పుట:88)

137. కాంట్రాక్ట్ (పుట:94)

138. ఎక్స్ట్రేషియా (పుట:95)

139. బ్యాండేజ్ (పుట:95)

140. డ్యూటీ (పుట:95)

141. యాక్సిడెంట్ (పుట:96)

142. ఆర్థోపెటిక్ (పుట:96)

143 పేషంటు (పుట:96)

144. క్విక్ (పుట:96)

145. కాటన్ (పుట:96)

146. పొజిషన్ (పుట:97)

147. సైన్స్ (పుట:97)

148. ఇన్స్టిట్యూట్ (పుట:97)

149. రిఫర్ (పుట:97)

150. సెప్టిక్ (పుట:97)

151. రికమండ్ (పుట:97)

152. అంబులెన్స్ (పుట:98)

153. వార్డ్ బాయ్ (పుట:98)

154. కంప్యూటర్ (పుట:98)

155. అర్జంట్ (పుట:98)

156. అడ్మిషన్ (పుట:98)

157. నైట్ డ్యూటీ (పుట:99)

158. నో యూస్ (పుట:99)

159. స్టార్ట్ (పుట:99)

160. క్రష్ (పుట:99)

161. డిపాజిట్ (పుట:100)

162. జనరల్ వార్డ్ (పుట:100)

163. హ్యూమన్ (పుట:101)

164. కార్పొరేట్ (పుట:101)

165. ఆపరేషన్ థియేటర్ (పుట:102)

166. లేట్ మార్క్ (పుట:103)

167. బ్రేక్ ఫాస్ట్ (పుట:103)

168. స్టిక్కర్ (పుట:103)

169. సెక్రటేరియట్ (పుట:104)

170. రెవెన్యూ డిపార్ట్మెంట్ (పుట:104)

171. గన్ మెన్ (పుట:104)

172. నక్సలైట్ (పుట:105)

173. డిప్యూటీ కలెక్టర్ (పుట:105)

174. యూనియన్ (పుట:106)

175. స్టేజ్ (పుట:106)

176. పౌడర్ (పుట:107)

177. అబార్షన్ (పుట:110)

178. గుడ్ నైట్ (పుట:112)

179. కాలేజీ (పుట:112)

180. కన్వీనర్ (పుట:113)

181. ఎన్కౌంటర్ (పుట:113)

182. అరెస్ట్ (పుట:113)

183. ఇన్ ఫార్మర్ (పుట:114)

184. డిమాండ్ (పుట: 114)

185. లెక్చరర్ (పుట:115)

186. మిలిటెంట్ (పుట:117)

187. ప్రెస్ మీట్ (పుట:117)

188. ఎంక్వయిరీ (పుట:117)

189. స్టేట్మెంట్ (పుట:117)

**4.5. సామెతలు – పరిచయం**

సామ్యం అనే పదం నుండి సామెత అనే పదం ఏర్పడిందని చెబుతారు. సామెతలు ఒక జాతి జీవన విధానాన్ని తెలిపే వ్యాఖ్యానాల వంటివని చెప్పవచ్చు. భాషలోని సామెతలను అర్థం చేసుకోవాలంటే ఆ భాష సంస్కృతులతో జీవన విధానంతో చారిత్రక అంశాలతో పరిచయం ఉండాలి.

4.5.1.సామెతలు – నిర్వచించేవారు సామెతను ఈ విధంగా నిర్వచించారు.

సామెత అనగా జనవ్యవహార క్షుణ్ణమైన ఉక్తి అనే. ఇప్పటికీ తృప్తి పడవచ్చును. అనగా నలుగురి నోటా పడగలిగిన మాట అని అర్థం (వెంకటావదాని, దివాకర్ల తెలుగు సామెతలు పుట:03)

ఉపదేశాత్మకంగాను, సందేశాత్మకంగా నూ మాత్రమే కాక, నిశిత విమర్శలు. బాణం గాను ఉపయోగించబడుతుంది సామెత. సామెతలు స్థలమైన అర్థ నియమం వెనుక గంభీరమైన జీవన మధుర దర్శనం అవుతుంది. అందుకే సామెత చతురోక్తి అయ్యింది ! చమత్కారోక్తి అయింది (వేదవతి. సి – 1983: నూడి–నానుడి నుండి)

సామెతల పుట్టుకను నిర్ణయించడం అసాధ్యం. ఎవరి అనుభవంలో నుండో వచ్చిన ఒక వాక్యం జన వ్యవహారంలో వ్యాప్తిని పొంది సామెతగా స్థిరపడుతుంది. జీవితంలోని అనేక సందర్భాలు, సంఘటనలు, సామెతల పుట్టుకకు కారణమవుతాయి. అందువల్ల సామెతల పుట్టుకను నిర్ధారించి చెప్పడం కష్టమే. ఒకవేళ చెప్పిన నమ్మడమూ కష్టమే.

జాతీయాలతో పాటు భాషకు అలంకారప్రాయాలైనవి సామెతలు. సామెత అను పదమునకు సమానమైన పదము కన్నడంలో సామెతి, ఈ సామేతి సామెత నుండి ఉద్భవించినట్లు తెలుగులో సామ్యము నుండి సామెత ఆవిర్భవించి ఉండవచ్చు అని జి.యస్ .మోహన్ గారు తెలిపారు.

చివరగా; జూపాక సుభద్ర కథల్లో ప్రయోగించిన సామెతలు తెలిపే ప్రయత్నం చేస్తాను.

### 4.5.2. సామెతలు:

1. ఎరువు సొమ్ము పరువు సేటైతదని. (బల్లెనే దోస్తు పూల్లె గాదు కథ:పుట:14)
2. ఎనుకట ఎల్ల గుర్రాలెక్కితే ముడంత కాయగాసిందని (షానిలబడాలె కథ:పుట:16)
3. నారు బోసినోడు నీరు బొయ్యడ (షానిలబడాలె కథ:పుట:17)
4. లందతోల్లు తినే జాతికి నెయ్యన్నం ఏం రుసి (షానిలబడాలె కథ:పుట:18)
5. ఎన్కట ఏడు తరాలు , ముందట మూడు తరాలు. (షానిలబడాలె కథ:పుట:19)
6. బట్టల్లేనోల్ల రూపు బాంచరూపు, అన్నం లేనోల్ల రూపు కోతిరూపు. (షానిలబడాలె కథ:పుట:19)
7. దసరా నాడు కంచంలో బొక్కేగితే కాశీల గంటిగుత దాట. (దేవిపోతల కారటి కథ:పుట:23)
8. మంది మాటలిని మార్మానం బోతే మల్లెచ్చెటాలకు ఇల్లు గాలిందయ (శుద్ధి చెయ్యాలె కథ:పుట:53)
9. అవ్వెద్వంగ బిడ్డేడ్చినట్టు. (రాయక్క మాన్యమ్ కథ:పుట:64)
10. వురి మీది సద్ది వుట్టి మీది సమరు. (రాయక్క మాన్యమ్ కథ:పుట:67)
11. అందట్ల ఒంటికాయ సొంటి కొమ్ము లాగానే మిగిలినట్లు ఉంది. (మీరెట్ల వెజ్జులు కథ:పుట:73)
12. అందుకే అన్నారు బుద్ధితీరు బువ్వ. (రోట్లెబడ్డ తల్కాయలు కథ:పుట:90)

13. రోట్లో తలవెట్టి రోకంట్లకు మారు మగ్గితేమున్నది (రోట్లెబడ్డ తల్కాయలు కథ:పుట:92)

14. అన్నం లేనోడు దొంగ ఆల్లేనోడు లంగా (నల్లజెండా కథ :పుట:114)

15.వూదుడు బుక్కుడు వూరు మొకాన సూసుడె నాయో (రోట్లెబడ్డ తల్కాయలు కథ:పుట:89)

16.రోట్లో తలపెట్టి రోకలికి మర్రబడినట్టున్నది నీకత (షెవ్వా ..నెత్తురు:పుట:32)

17. నెయ్యన్నం తినే కుక్క అంటే అది లందతోళ్ల కాడికురికిందంట. (షెవ్వా ..నెత్తురు:పుట:30)

18. కార్ఖానాలోని వస్తువుకు వినిమయం లేకుంటే తిరిగి కార్ఖానాకే వచ్చిపడాలే. (రోట్లెబడ్డ తల్కాయలు కథ:పుట:89)

19. ఎనకట ఏడు తరాలు ముందట మూడు తరాలు ( రోట్లెబడ్డ తల్కాయలు కథ:పుట:92)

20. ఎనుకాసరలేదు ముందాసర లేదు. (మొండి వైదిగం కథ:పుట:95)

### 4.6. జాతీయాలు:

భావాలు పరస్పరం తెలుసుకోవడానికి హావభావాలు, శబ్దాలు, పదాలు, వాక్యాలు, భాష ఉపయోగపడుతుంటాయి. భావ వినిమయ సాధనం భాష. భాషకు పుష్టినిచ్చేవి, ఒక సొగసునిచ్చేవి జాతీయాలు. జాతీయానికి చమత్కారం, నుడికారం, నుడిగట్టు, పలుకుబడి, భాషియం అనే పర్యాయపదాలు ఉన్నాయి.

### 4.6.1.జాతీయాలు నిర్వచనాలు:

జాతీయాలు అంటే ఒంటరిగానున్న ఒక పదమున కనబడని సొగసు. అది పదాంతంలో చేరి జత కట్టినప్పుడు ఇట్టే తళుక్కుమని తోచును. దానివలన ఆ సందర్భమున కె ఒక వింత సొభకు చేకూరును. ఇవియే పద బంధములు (ఆంధ్ర శబ్ద రత్నాకరములో పరిశోధకులు నిర్వచించారు.)

స్థూలంగా చెప్పాలంటే రెండు పదాలకు రెండు అర్థాలు వేరువేరుగా ఉంటాయి. కానీ రెండు పదాలు కలిస్తే మరో అర్థం వస్తుంది. అదే జాతీయాల ప్రత్యేకత.

జూపాక సుభద్ర కథల్లోని ప్రయోగించిన జాతీయాలను తెలిపే ప్రయత్నం చేస్తాను.

1. ఏం దెల్వని ఎల్లిపాయల్లేక్కనే. (బల్లెనే దోస్తు వూల్లె గాదు కథ:పుట:12)

2. నీ తల్లి ఎంత దైద్రం కాలమిది (షానిలబడాలె కథ:పుట:18)

3. పుట్కి గోస పుట్కే గాని రాజు బతికినట్టు బతికిందు ( మా అయ్య కథ:పుట:36)

4. గుదుపున్నోనికే గుర్రమైనట్లు. (గద్దెత్కపోయిన బత్కమ్మకథ:పుట:48)

5. ఎర్రమట్టి దిబ్బలో పొర్లాడే జెర్రిపోతుల్లా. (శుద్ధి చెయ్యలె కథ:పుట:52)

6. ఆర్సేది గాదు తీర్చేది గాదు (రాజీపడ్డ రాత కథ:పుట:57)

7. సేవు మీన పెను బార్త లేదు. ( మా మాట గిట్లనే కథ:పుట:79)

8.పీనుగా ముందు బాసలు చేసింద్రు (పాయిదేర్లతనం కథ:పుట:105)

9. కొర్కాసు తోని పేయైంత గోకినట్లుయింది (రోట్లెబడ్డ తల్కాయలు కథ:పుట:90)

10. కూర లేదు నారా లేదు. (అమాస కన్నుల పున్నమి కథ:పుట:114)

### 4.7. తిట్లు:

తిట్లు ఎందుకు తిడతారు అని ఎవరిని అడిగినా సందేహం లేకుండా సమాధానం స్పష్టంగా చెప్తారు. 'ఒళ్ళు మండితే' అని అంతటితో ఆ మనిషి తప్పుకుంటే సరి అలాగాక 'ఎందుకు ఒళ్ళు మండుతుంది'అని మారు ప్రశ్న జోడిస్తే సమాధానం తిట్టు రూపంలో ఉంటుంది. ఈ సమయంలో కోపంతో ప్రేరేపించి వచ్చిన దానిని తిట్టుఅని చెప్పవచ్చు. నోరున్న ప్రతివారు తమ జీవితంలో ఏదో ఒక సందర్భంలో తిట్టుని అస్త్రంగా ప్రయోగిస్తారు. కొందరు సభ్యంగా తిడితే మరికొందరు అసభ్యంగా ఇంకా కొందరు అశ్లీలంగా తిట్టడం, తిట్టవలసిన సందర్భం వస్తే మానవ మర్యాదల్ని లెక్కచేయక తిట్లను ఉచ్చరించడం తిట్టే వారికున్న అలవాటని చెప్పవచ్చు.

జూపాక సుభద్ర సందర్భానుసారంగా కథల్లో ప్రయోగించిన తిట్లను తెలిపే ప్రయత్నం చేస్తాను.

1. ఎద్దుముడ్డి బొద్దుకుంట (పుట:13)

2. నీకేం బు..! (పుట:15)

3. మాదర్చోద్ ముండ (పుట:15)

4. గీ దుడ్డేకు నావారెద్దు (పుట:15)

5. నీ యవ్వ (పుట:16)

6. పుడింగులాగా (పుట:17)

7. కాకులేరిగినట్లుంది (పుట:18)

8. గుత్తులు గున్నాలు (పుట:18)

9. నల్ల మెకపొడ. (పుట:20)

10.ఏ దొంగల్దాసింద్రో (పుట:24)

11. ముండ కొడుకు (పుట:25)

12. లంజే (పుట:25)

13. ముండ (పుట:28)

14. శాడిస్టు (పుట:29)

15. గాడిద (పుట:37)

16. ఏడు కడుపులోడ (పుట:37)

17. బాడ్కవ్ (పుట:37)

18. ముండ మోయ్య (పుట:39)

19. బట్టే బాజ్ (పుట:58)

20. నాలిముచ్చోడా (పుట:71)

21. నల్లికుట్లోడా (పుట:71)

22. నోట్లో కాంద్రించి వుంచ. (పుట:72)

23. మిట్టనోసల్దాన. (పుట:73)

24. తోల్కరావడం. (పుట:82)

25. దుబ్బవడ (పుట:90)

26. సువ్వర్ ముండా (పుట:92)

27. దావు కండ్ల మీద మన్నుబోయ. (పుట:102)

28. సావనన్న సావదు దీన్ని ఎట్లి వదేసోద్దునా (పుట:106)

29. ఎండ్రిన్ నోట్లో పోసిన సంపనీకి. (పుట:107)

30. నీకు తాగే నీల్లిచుడీ కష్టమంటే తానాలకి నీల్లకడ తేవాలి అని తిట్టింది. (పుట:109)

31. గుడ్డిదాన నీకెందుకే మొగుడని తిడతాడు. (పుట:111)

32. అని తలపందు వల్ల అన్నేత్కపోను. (పుట:112)

**4.8 ధ్వన్యనుకరణ పదాలు:**

భాషా నిర్మాణంలో శబ్దార్థ సంబంధం యాదృచ్ఛికంగా నిర్హేతుకం. ఒకే వస్తువును తెలపడానికి వివిధ భాషా సమాజాల్లో భిన్నాలైన శాబ్దిక సంకేతాలు (పదాలు) ఉండటం. ఒకే భాషలోనే ఒక వస్తువును లేదా భావాన్ని తెలపడానికి రెండు మూడు పదాలు ఉండడం. శబ్దార్థ పరిమాణం పరిణామం పరస్పరాశ్రయాలు కాకపోవడం మొదలైన లక్షణాలను బట్టి శబ్దార్థాల మధ్య అవినాభావ సంబంధం. కేవలం యాదృచ్ఛికమేనని స్పష్టమవుతుంది. ధ్వన్యనుకరణ లేదా శబ్దాన్ని కృత (onomatopoetic) తో ఏర్పడ్డ పదాలు (కాకి, కోకిల, మేక ఇత్యాది) కొన్ని శబ్దార్థ సంబంధమున్న పదాలుగా తుచవచ్చు. కానీ ఇటువంటి పదాలు ఏ భాషలోనైనా వేళ్ళ మీద లెక్కింపదగినంత మాత్రంగానే ఉంటాయి. (కృష్ణమూర్తి, భద్రిరాజు భాషా చరిత్ర– పుట: 442)

అర్థవేది (semanticist) ఒక భాషలోని పదాల అర్థాన్ని రెండు విధాలుగా పరిశీలించవచ్చు.

**1. వివరణాత్మక పద్ధతి 2. చారిత్రక పద్ధతి.**

ఒక కాలానికి లేదా దశకు మాత్రమే భాషను పరిమితం చేసుకొని వాణి పూర్వపరావస్థలతో సంబంధం లేకుండా పదాల అర్థ స్వరూపాన్ని లక్షణాలను వర్గీకరించి వివరించి చెప్పునప్పుడది వివరణాత్మక అర్థ విజ్ఞానం(synchornic or descriptive semantics) అవుతుంది. ఒక భాషలోని పదాల లో వివిధ కాలాల్లో లేదా వివిధ దశల్లో జరిగిన అర్థ పరిణామాన్ని కాల క్రమపద్ధతిలో చారిత్రక దృష్టి లో పరిశీలించి వివరించినప్పుడది చారిత్రక అర్థ విజ్ఞానం(dichronic or historical semantics) అవుతుంది. (కృష్ణమూర్తి ,భద్రిరాజు ,తెలుగు భాషా చరిత్ర ,పుట:442)

రచయిత్రి జూపాక సుభద్ర సందర్భానుసారంగా కథల్లో ప్రయోగించిన ధన్యనుకరణ పదాలను గుర్తించి తెలిపే ప్రయత్నం చేస్తాను.

1. గుట గుట (పుట:15)

2. దబ దబ (పుట:15)

3. భయం భయం (పుట:17)

4. తటుకు తటుకు (పుట:18)

5. పండుగ పండుగ (పుట:19)

6. గుసగుస (పుట:19)

7. కొత్త కొత్త (పుట:20)

8. పొడి పొడి (పుట:20)

9. కల కల (పుట:20)

10. ఖుషి ఖుషి (పుట:20)

11. తెచ్చి తెచ్చి (పుట:22)

12. మెతుకు మెతుకు (పుట:23)

13. మూరెడు మూరెడు (పుట:24)

14. పొల్లు పొల్లు (పుట:24)

15. బొబ్బ బొబ్బ (పుట:25)

16. వట్టి వట్టి (పుట:25)

17. వల వల. (పుట:25)

18. పట్టి పట్టి. (పుట:28)

19. శాన శాన. (పుట:28)

20. కుస కుస. (పుట:28)

21. గుచ్చి గుచ్చి (పుట:29)

22. లొల్లి లొల్లి (పుట:29)

23. భయం భయం (పుట:29)

24. మెల్ల మెల్ల (పుట:29)

25. తిప్పి తిప్పి (పుట:31)

26. గుడ గుడ (పుట:33)

27. కయి కయి (పుట:33)

28. కొన్ని కొన్ని (పుట:37)

29. రంజిపోయి రంజిపోయి (పుట:38)

30. జిబ జిబ (పుట:38)

31. పడి పడి (పుట:38)

32. పెద్ద పెద్ద. (పుట:39)

33. జూసి జూసి (పుట:39)

34. పొల్లు పొల్లు (పుట:39)

35. గుంపులు గుంపులు. (పుట:42)

36. తపకు తపకు (పుట:42)

37. తటుకు తటుకు. (పుట:42)

38. పోయి పోయి (పుట:43)

39. పూరు పూరు (పుట:44)

40. గిస గిస. (పుట:43)

41. కుత కుత. (పుట:46)

42. తల్లి తల్లి (పుట:48)

43. దబ దబ (పుట:48)

44. రక రక. (పుట:50)

45. వేరు వేరు (పుట:53)

46. టప టప. (పుట:54)

47. చాలా చాలా (పుట:55)

48. లేక లేక (పుట:59)

49. బట్టి బట్టి (పుట:62)

50. కల్లం కల్లం. (పుట:69)

51. సల సల. (పుట:72)

52. గిల గిల (పుట:76)

53. మీరు మీరు (పుట:72)

54. వాల్లు వాల్లు (పుట:73)

55. సాపి సాపి (పుట:76)

56. లుక లుక (పుట:77)

57. పోత పోత (పుట:79)

58. తిప్పి తిప్పి (పుట:81)

59. వట్టి వట్టి (పుట:81)

60. సాప్ సాప్ (పుట:81)

61. రంగు  రంగు (పుట:85)

62. పదే పదే (పుట:86)

63. పొర్లి పొర్లి. (పుట:87)

64.రస రస (పుట:88)

65. రోజు  రోజు. (పుట:90)

66. పోయి పోయి (పుట:90)

67. గడప గడప (పుట:92)

68. బట్ట బట్ట (పుట:93)

69. గూడ గూడ. (పుట:94)

70. పెద్ద పెద్ద (పుట:97)

71. ప్రాణం ప్రాణం (పుట:98)

72. బిత్తర బిత్తర. (పుట:98)

73. పాదం పాదం (పుట:100)

74. సూత్త సూత్త. (పుట:100)

75. గూట గుట (పుట:102)

76. టక టక (పుట:103)

77. మల్ల మల్ల (పుట:105)

78. ఓర్రి ఓర్రి. (పుట:108)

79. పిల్ల పిల్ల (పుట:109)

**4.9. జంట పదాలు:**

తెలుగు భాషలో జంట పదాలు అనేకం ఉన్నాయి. ఇవి కొన్ని ద్వంద్వ సమాసాల్లో కనిపిస్తాయి. ఇల్లు వాకిలి, కట్టు బొట్టు, తోడు నీడ, పనీ పాట, మొదలైనవి. ఇవి శుద్ధంగా ద్వంద్వ సమాసాలు అనడం కన్నా నా జంట పదాలు గానే పలుకుబడిలో ఉన్నాయి. ఎందుకంటే ఈ పదాలు సాధారణంగా వ్యస్తంగా కంటే సమస్తంగా ప్రయోగించడం విశేషం. తెలుగు వాళ్లు వీటిని జంట పదాలు వాడుతారు. ఈ జంట పదాలలో కొన్ని రెండో పదం కూడా మొదటి పదం యొక్క అర్థాన్నే ఇస్తూ మొదటి పదానికి వత్తాసుగా అంటే ఊతగా నిలబడుతుంది. సిగ్గు సెరము, మూసిలే మొతకన, బిడ్డ పాపా మొదలైవిలా. ఇవి జంట పదాల లో భాగమే. అందువల్లనే జంట పదాలను ద్వంద్వ సమాసం నుండి వేరు చేసి చెప్పడం జరుగుతుంది.

అలానే పరస్పర సన్నిహిత సంబంధం కలవి (ఇల్లు వాకిలి) జంట పదాలైతే సమానార్థక పదాలు ఊత పదాలవుతాయి.ఇవికాక మొదలైనవి తత్స సంబంధమైనవి అనే తాత్పర్యంలో వచ్చే జంటపదాలు కొన్ని ఉన్నాయి. పురుగు పుట్ర,నగా నట్రా,కూర నారా మొదలైనవి.వీటిని కూడా ఊత పదాలుగానే అనడం బాగుంటుంది.

జంట పదాలలో ముఖ్యంగా రెండో పదం యొక్క అర్థం కార్యక్రమంలో మరుగున పడిపోతున్నది. వాటి సహజ స్వభావం తెలియక,వ్యుత్పత్తి బోధపడక,అర్థ సామ్యం గుర్తు రాక ఊత పదాలు చాలా బాగం వ్యర్థంగా ఉపయోగించబడుతున్నది.

4.9. జంట పదాలు:

1. కూలీ నాలి (పుట:13)
2. కిందికి మీదికి (పుట:14)
3. దోస్తు గీస్తూ (పుట:15)
4. సిన్నంత్రం పెద్దంతరం (పుట:15)
5. పగులు బుగులు (పుట:34)
6. అడ్డం దొడ్డం (పుట:43)
7. కోట్లు తిట్లు (పుట:60)

8. దొంగ దొర (పుట:60)

9. సుద్ధ మొద్దు (పుట:61)

10. బొట్టు బోనం (పుట:63)

11. రాళ్ళూరప్పలు (పుట:66)

12. మల్లు మాన్యాలు (పుట:67)

13. పొద్దున్న సందెక్కడ (పుట:68)

14. పూరేంకావలే పేరంగా వలే (పుట:69)

15. గాలి ధూళి (పుట:69)

16. మంచి చెడ్డ (పుట:70)

17. ఆయే పోయే (పుట:71)

18. చెరి సగం (పుట:72)

19. ముచ్చట్లు అచ్చట్లు (పుట:73)

20. వెజ్ నాన్ వెజ్ (పుట:76)

21. కూలోనాలో (పుట:79)

22. కట్టు బొట్టు (పుట:80)

23. దొంగా లంగా (పుట:80)

24. బోలెడు బొచ్చెడు (పుట: 82)

25. సన్నగా పొడవుగా (పుట:83)

26. అండా దండ (పుట:85)

27. దాదు లేదు ఫిర్యాదు లేదు (పుట:85)

28. కులపోడా తలపోడా (పుట:85)

29. నోట మాట (పుట:87)

30. నీకు నాకు (పుట:90)

31. ఇల్లు పొల్లు (పుట:100)

32.సూటి పోటి (పుట: 112)

ఈ విధంగా రచయిత్రి జూపాక సుభద్ర గారు కథలో ఉన్న సామెతలు జాతీయాలు మాండలిక పదాలు తిట్లను ధ్వన్యనుకరణ పదాలను మొదలైన అంశాలను భాషాంశాలను పరిశీలనలో భాగంగా విశ్లేషించాను.

**ముగింపు:**

" రాయక్క మాన్యమ్ కతలు – దళిత స్త్రీల జీవన చిత్రణ "అనే పరిశోధన ఫలితాంశాలను ఈ ముగింపులో సంక్షిప్తంగా తెలియజేస్తాను. ముఖాముఖి ద్వారా రచయిత్రిని, రచయిత్రి రచనలను తద్వారా వారి ఆలోచనలను తెలియపరిచాను. తెలంగాణ ప్రాంతానికి చెందిన రచయిత్రి జూపాక సుభద్ర గారు "రాయక్క మాన్యమ్ దళిత మహిళల కతలు" అనే పేరుతో పదిహేడు కథలను ప్రచూరించారు.

జూపాక సుభద్ర గారు దళిత బహుజన మహిళలు ఎన్నో సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న అనేక సమస్యలను వాటి పరిష్కారం మార్గ దిశగా కథలు, కవిత్వాలు, వ్యాసాలు, లిఖించడం చేశారు. దళిత బహుజన మహిళల విముక్తి కోసం వారి శ్రమపై అభివృద్ధి చెందిన ఈ సమాజం నేడు వారి సాహిత్యాలను, చరిత్రను పక్కకు నెట్టివేసిందని తెలంగాణ దళిత వాడల విషాద జీవన కథనాలు కళ్ళ ముందు సాక్షాత్కరించే రీతిలో కథలు ప్రస్తుత సమాజానికి చేరువయ్యే రీతిలో రచించారు. అణగారిన గ్రామీణ జనం మానవ గౌరవం, మెరుగైన జీవనం, మార్పు కోసం పడే తండ్లాటలను తమ రచనలలో గొప్పగా చిత్రించారు. గ్రామీణ ప్రాంత దళిత మహిళల మరియు మట్టి మనుషుల జీవభాషలోని నుడి, వడి, పలుకుబడుల మాధుర్యాన్ని ఈమె మాటల్లో గుర్తించాను.

తెలుగు నేల మీద వచ్చిన బలమైన దళిత ఉద్యమాలు తమ సమూహంలోని జండర్ అస్తిత్వ కోణాల్ని, పీడనల్ని, జీవితాల్ని, అనుభవాన్ని విముక్తిని గుర్తించి చేయందించే బాధ్యతను విస్మరించి కఠినంగా పై వర్గాల వారి గుంపులోకి తోసేసి దళిత మహిళలకు తీరని అన్యాయం చేసినాయి. ఈ కథల్లో తెలంగాణ దళిత మహిళలు ఏ విధంగా అన్యాయాలకు గురవుతున్నారో, వారి రచనలు ఏ విధంగా అనిచివేయబడుతున్నాయో, దళిత వాడల జీవన విధానం, దళిత కుటుంబ చిత్రణను, సమకాలీన సమాజంలో సమస్యల్ని, వాటికి పరిష్కార మార్గాలను సూచించారు. కథల్లో వ్యక్తమయ్యే ప్రేమికతత్వాన్ని, ఆధ్యాత్మిక, అస్తిత్వ, తాత్విక, నేపథ్యాలను గుర్తించాను. మానవతకు మించిన సాహిత్యం లేదని దృకోణం రచయిత్రీ రచనలలో కనిపిస్తుంది.

సమాజగతమైన స్త్రీ, పురుష సమస్యలను ప్రత్యేకంగా దళితవాడ ప్రజలు ఎదుర్కొన్న సమస్యలు ఆ స్త్రీలు వెట్టిచాకిరి, శ్రమ దోపిడీకి గురైన దృశ్యాలు శారీరకంగా మానసికంగా సమాజంలో ఎన్నో అవమానాలు దుర్భిక్షమైన ఆటుపోటులను ఎదుర్కొన్న సంఘటనలను రచయిత్రి చిత్రించిన తీరు పాఠకులకు ఆలోచింపజేస్తుంది.

అమాయకుల పట్ల కులాహంకార దురాహంకార కుట్రలను చూసే పై వర్గాల ప్రజల ఆలోచన విధానాలను ఈ కథల్లో ప్రస్ఫుటంగా మనం గమనించవచ్చు. గ్రామాల్లో రాజకీయ వ్యవస్థ పనితీరు, పై వర్గాల సాంప్రదాయాల తీరు తెన్నులు క్రింది కులాలపై ఏ విధంగా ఉన్నదో గమనించాను. దళిత బహుజన మహిళలు ఈ సమాజంలో ఏ విధంగా

ముందుకు రావాలో వారు ఎదుగుదలకు వికాసానికి ఎన్ని రకాల బాటలు వేయాలో వారి ఉన్నతికి ,అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకోవాలో ప్రతి విషయాన్ని ఈ కథల ద్వారా తెలుసుకున్నాను.

కింది వర్గ , పై వర్గ భేదాలలో ఉన్న సమాజం తీరుని రచయిత్రి కథల్లో గమనించవచ్చు.

గ్రామీణ పట్టణ స్థాయిలో జరుపుకునే తెలంగాణ ప్రజల ప్రతిష్టాత్మకమైన పండుగ బతుకమ్మ పండుగ. ఆనాటి కాలంలో ఎంతో అంగరంగ వైభవంగా కొనసాగినదో నాటి సంస్కృతి సాంప్రదాయ విషయాలను, అదే పండుగ దళితవాడలో ఏ విధంగా కనుమరుగైందో పలు విషయాలను గుర్తించాను.

రచయిత్రి స్పష్టంగా భాష విషయంలో తెలంగాణ ప్రాంత ప్రజల అందులోనూ ముఖ్యంగా దళిత వాడల ప్రజలు మాట్లాడుకునే భాషను చాలా సమర్థవంతంగా అందరికీ ఆమోదయోగ్యంగా ఈ కథల్లో ప్రయోగించారు. ప్రతి కథలో తెలంగాణ మాండలిక పదాలు ఎంత అర్థవంతంగా ఉపయోగించారు అనే విషయాలు మనకు ఈ కథలను చదివితే స్పష్టంగా అర్థం అవుతుంది.

రాయక్క మాన్యమ్ పుస్తకంలో రాసేటప్పుడు కూడా రచయిత్రి జూపాక సుభద్ర గారు తన భావనను అభిప్రాయాలను తెలియజేశారు. తెలంగాణ భాష యాసలను మనం మర్చిపోయిన ప్రతి విషయాలను రచయిత్రి ఆ పదాలను ఉపయోగించి భాష పై తమకున్న అభీష్టాన్ని వ్యక్తపరిచారు. పుస్తకంలో మొదట్లో "కతలసోల్పు" అని ఉంటుంది. విషయ సూచిక ఉండదు. ఆ తర్వాత "ఇచ్చుకోలు" ఉంటుంది అంకితం వుండదు. ఆపై మతిల ఉంటుంది. అంటే మనకు చేసిన సహాయనికి గుర్తు పెట్టుకోవడం కృతజ్ఞతలు చెప్పటం, స్మరించుకోవడం అనే అర్థాన్ని స్ఫురిస్తుంది. తర్వాత సెనార్తులు, సెల అనే పదాలు కనిపిస్తాయి. సెల అనే పదంతోనే రచయిత్రి ఎంత తీవ్ర దుఃఖానికి లోనై ఉంటుందో మనం ఆ పదం అర్థాన్ని గమనించవచ్చు.

ఈ కథల మూలంగా తెలంగాణ ప్రాంతానికి సంబంధించిన దళిత ప్రజల జీవన విధానాన్ని, ఆచార వ్యవహారాలను, ఆహారపు అలవాటులను తెలుసుకోవచ్చు. వాటి అన్నింటికి ఈ కథలు నిదర్శనంగా కనిపిస్తాయి. ముఖ్యంగా రచయిత్రి కథల్లో ప్రయోగించిన భాష ఆ ప్రాంత అస్తిత్వాన్ని, గొప్పతనాన్ని తెలియజేస్తాయి.

సందర్భానుసారంగా కథల్లో ప్రయోగించిన మాండలిక పదాలు, సామెతలు, జాతీయాలు, తిట్లు మొదలైన పదాలు అన్నీ కూడా నిఘంటువుల్లో చోటు చేసుకోవడానికి ఈ పరిశోధన ఉపయోగపడుతుంది.

ఆధునిక తెలుగు సాహిత్యంలో కథ ప్రక్రియకు విశిష్ట స్థానం ఉంది. ఈ కథలు తెలంగాణ దళిత ప్రజల అస్తిత్వాన్ని తెలియజేస్తాయి. నా పరిశోధన మూలంగా ఈ కథలో వస్తువును, దళిత ప్రజల మనోవేదనను, వారి అస్తిత్వాలను తెలియజేసే ప్రయత్నం చేశాను. ఈ కథలు పాఠకులకు ఆలోచింపజేసే విధంగా నడుస్తాయి.

**ఉపయుక్త గ్రంథాలు :**

1. అంజయ్య, గూడ. దళిత కథలు. హేమ సాహితీ ప్రచురణలు. హైదరాబాద్.2006

2. అప్పారావు, గురజాడ. కథానికలు విశాలాంధ్ర బుక్ హౌస్ .హైదరాబాద్.2003

3. ఐలయ్య, కంచె. మనతత్వం. దళిత బహుజన తాత్వికత, హైదరాబాద్ బుక్ ట్రస్ట్.2000

4. కృష్ణమూర్తి, భద్రిరాజు.తెలుగు భాషా చరిత్ర. హైదరాబాద్: తెలుగు విశ్వవిద్యాలయం 1995(మొదటి ముద్రణ: 1974)

5. కృష్ణారెడ్డి, పులికంటి. విశ్వంభర పబ్లికేషన్. తిరుపతి. పులికంటి దళిత కథలు.2000

6. కృపాకర్ మాదిగ, పంచుకుందాం రా ! దండోరా ప్రచురణలు. హైదరాబాద్ 2022

7. దక్షిణామూర్తి, పోరంకి.కథానిక స్వరూప స్వభావాలు – నవోదయ పబ్లిషర్స్.1988

8. దళిత సాహిత్యం, మాదిగ దృక్పథం. దార్ల వెంకటేశ్వర రావు. సొసైటీ అండ్ ఎడ్యుకేషన్ ట్రస్ట్, 2008

9. రాములు, బి. యస్. సమగ్ర సామాజిక కథ తాత్విక భూమిక. విశాల సాహితీ అకాడమీ ప్రచురణ 2003

10. రామారావు, కాళిపట్నం. తెలుగు కథ కోశం. తెలుగు కథకుల కథల సమాచారం. తెలుగు అకాడమీ.2005

11. లక్ష్మీ నరసయ్య, కె. దళిత కథలు విముక్తి. రామ పబ్లికేషన్–అనంతపురం.

12. లబన్ బాబు, తాళ్లురి. దళిత సాధికారత. కుసుమంజలి ప్రచురణలు, హైదరాబాద్.2008

13. లక్ష్మీనరసయ్య, జి. దళిత సాహిత్యం, తాత్విక భూమిక హైదరాబాద్. దళితసానా ప్రచురణలు.1994

14. లక్ష్మీ నరసయ్య, జి. త్రిపురనేని శ్రీనివాస్. సంపాదకత్వం. చిక్కనవుతున్న పాట. విజయవాడ: కవిత్వం ప్రచురణలు, 1995

15. వెంకటేశ్వరరావు, దార్ల. పునర్మూల్యాంకనం (సాహిత్య వ్యాసాలు) హైదరాబాద్. సొసైటీ అండ్ ఎడ్యుకేషన్ ట్రస్ట్, 2010

16. వెంకటేశ్వరరావు, దార్ల. దళిత తాత్వికుడు. తెలుగు సాహిత్య వేదిక. వికారాబాద్.2004

17. వెంకటసుబ్బయ్య, వల్లంపాటి. అనుశీలన (సాహిత్య వ్యాసాలు) హైదరాబాద్ బుక్ ట్రస్ట్, 1985

18. వేణుగోపాల్, ఎన్. కథ సందర్భం ( కథా విశ్లేషణ వ్యాసాలు ) స్వేచ్ఛ సాహితీ ప్రచురణ, 2000

19. శ్యామల, గోగు. నల్లపొద్దు. దళిత స్త్రీల సాహిత్యం, హైదరాబాద్ బుక్ ట్రస్ట్. హైదరాబాదు,2003

20. శ్రీనివాస్, సంగిశెట్టి (సం). బండారు అచ్చమాంబ తొలితరం కథలు కవిరే. తెలంగాణ రీసెర్చ్ అండ్ రిఫరల్ సెంటర్ .హైదరాబాద్ .2010

21. సుజాత రెడ్డి, ముదిగంటి. తొలితరం కథలు సంకలనం,2000

22. సుభద్ర, జూపాక. రిజర్వేషన్ బొగి. నవతెలంగాణ పబ్లికేషన్,2021

**అనుబంధం–1**

**రచయిత్రితో ముఖాముఖి**

1. నమస్కారం మేడం సాహిత్య ప్రక్రియల్లో మీకు నచ్చిన ప్రక్రియ ఏది?

రచయిత్రి జూపాక సుభద్ర గారు:

నేటి ఆధునిక సమాజంలో మనం ఏ రచనల ద్వారా అయితే ప్రజలను సృజింపచేస్తామో లేదా ఆలోచింపచేస్తామో అలాంటి రచనలు రావాలి. అందులో భాగంగా కతలు, కవిత్వాలు, వ్యాసాలు ప్రధానంగా నా భావాన్ని వ్యక్తపరచడానికి ఉపయోగపడ్డాయి.

2. కథ రచయిత్రి గా మీరు పరిపూర్ణమైన  సాహితీ ప్రయాణాన్ని అనుభవిస్తున్నారా మేడం!?

రచయిత్రి జూపాక :

కొంతమంది రచయితలు సమాజంలో నెలకొన్న పరిస్థితులను చూసి చలించి, ఖేదపడి వారి వారి అనుభవాలను కథలుగా మలుచుకుంటారు. అంటే ఆ కథ రాయడం వెనుక ఉద్దేశం అలాంటి సమాజంలో మార్పు రావాలనే కదా నేను అందుకు అతీతం కాదు. రచయిత్రిగా నేను క్రింది వర్గాల అభ్యున్నతి అభివృద్ధిని ఆకాంక్షించే స్థాయిలో రచనలు రావాలి తద్వారా వారి జీవన విధానంలో మార్పులు చేకూర్చాలి అనే సామాజిక కోణంలో రచనలు ఎప్పుడైతే వస్తాయో అప్పుడే అనుభూతి కలుగుతుంది.

3. మేడం మీ దృష్టిలో కథలు ఎలా ఉండాలి ?

రచయిత్రి జూపాక:

నేటి కాలంలో కథలు ఊహాజనితమైనవి కాకుండా, పూర్తిస్థాయిలో వాస్తవాలను, నిజాలను నిర్భయంగా వర్తమాన జీవన సంక్షోభాన్ని తెలిపే విధంగా ఉండాలి. కథ అర్థంవంతమైనదిగా అందరికీ అర్థమయ్యేటట్లుగా భాషా శిల్పం లతో కూడుకొని ఉండి సమాజానికి మేలుచేసే విధంగా మరియు సందేశాత్మకంగా ఉండాలి.

4. ప్రత్యేకంగా మీరు కథలు రాయడానికి దోహదం చేసిన పరిస్థితులు ఏమిటి ?

రచయిత్రి జూపాక..

నేటి కాలంలో అస్తిత్వ సాహిత్యాలు చాలా బలంగా తమ వాదాన్ని వినిపిస్తున్నాయి.దళిత మహిళా సాధికారత పేరుతో కూడా అనేకమంది రచయితలు కథలు రాస్తున్నారు.అయినప్పటికీ ఆధిపత్య కులాల రచనలే సాహిత్యంగా

చలామణి అవుతున్నాయి.పైవర్గాల రచయితలు అణగారినవారిపై రచనలు చేస్తే అది ప్రధాన స్రవంతి సాహిత్యంగా,యూనివర్సల్ సాహిత్యంగా గుర్తించబడుతుంది.కానీ అణగారిన సమూహాలైన మేము మా జీవితాల్ని,సంఘర్షణలను అవమానాల్ని అనుభవాల్ని మేము సాహిత్యంగా మలిస్తే అవి దళిత సాహిత్యమని,తెలంగాణ సాహిత్యమని మా విస్తృతిని తగ్గిస్తున్నారు.ఇంకా శిల్పం లేదని,అర్థం లేదని, బూతని, స్థానిక సాహిత్యాలను పక్కన పెడుతున్నారు. నా చుట్టూత సమాజాలు అల్లిన అనేక అణచివేతలు, వివక్షలు, సంతోషాలు,దుఃఖాలు అవమానాల నుంచి నేను ఎదుర్కొన్న అనేక సంఘటనలు విపత్కర పరిస్థితులు తద్వారా నేను రచన కొనసాగించటానికి ప్రత్యేక పరిస్థితులు ఏర్పడినాయి.

5. రాయక్క మాన్యమ్ కతలపై మీ అభిప్రాయం ?

రచయిత్రి జూపాక:

తెలంగాణ ప్రాంత గ్రామీణ దళిత ప్రజలు అందులో మాదిగ మహిళలు వారి సమస్యలను వారు ఎదుర్కొనే విపత్కర పరిస్థితులను అవమానాలను దుఃఖాలను, బాధలను మరియు వారి సంస్కృతి సాంప్రదాయాలపై చేస్తున్న విమర్శలను ముఖ్యంగా ఆహారపు అలవాట్లపై రగులుతున్న చర్చలను ప్రతి విషయాన్ని చూసి నేను ఎంతగానో చలించిపోయి ప్రధాన వస్తువుగా స్త్రీ సమస్యను ఈ రాయక్కమాన్యమ్ కథల్లో పొందుపరిచాను. ప్రతి దళిత బహుజన సామాజిక ఉద్యమ నాయకులకు ఈ కథలు కదిలిస్తాయని భావిస్తున్నాను.

6. మీ కథల ద్వారా ప్రధానంగా సమాజానికి చెప్పదలుచుకున్న అంశాలు ఏమిటి?

రచయిత్రి జూపాక:

ఒడ్డు కనబడని ఒడువని కథల్లో నేను రాసింది నువ్వుగింజల్లో నూరోవంతు. రాయల్సింది సిల్కల గుట్టంతా. ప్రధానంగా దళిత బహుజన వర్గాల వారు తమ అభ్యున్నతి కొరకు తమ అస్తిత్వాల స్థిరత్వం కొరకు విద్యనే ఆయుధంగా మలిచి చదువుకోవాలి. ఉద్యోగాలు చేయాలి. అన్ని రకాల వివక్షల్ని, హింసల్ని విపత్కర పరిస్థితులను ధిక్కరించి నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలి. తద్వారా రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా సంస్కృతి సాంప్రదాయపరంగా వివిధ రకాలైన హోదాలలో వారు స్థిరపడాలి. తమ వర్గాల అభ్యున్నతి కొరకు పాటుపడాలి, ప్రశ్నించే తత్వాన్ని కలిగి ఉండాలి.

7. మీ కథల్లో దాగి ఉన్న భాష విధానం పై అభిప్రాయం ఏమిటి?

రచయిత్రి జూపాక:

నా దళిత ప్రజల మట్టిపొరల్లో పిడికెడు మెతుకులందని, దోసెడు నీళ్లందని నా తరాల భాష అది. గ్రామీణ స్థాయిలో దళితవాడల్లో తండాలలో వాడే భాషా విశేషాలను పేర్కొన్నాను. వాస్తవాలను వారి జీవితాల్లోని వెలుగులను లోతుల్ని భాషా స్పష్టంగా తెలియజేస్తుంది. గ్రామీణ ప్రాంత స్థాయిలో పేద ప్రజలు మాట్లాడుకునే స్వచ్ఛమైన భాష నాది.

8. మీ కథల్లో రాజకీయ సామాజిక ఆర్థిక అంశాలు గురించి మీ అభిప్రాయం ఏమిటి?

రచయిత్రి జూపాక:

కొన్ని తరాలుగా అణచివేతలకు గురవుతున్న మేము డాక్టర్ బాబాసాహెబ్ రాజ్యాంగ స్ఫూర్తి విలువలతో భారత ప్రభుత్వం దళిత బహుజన వర్గాలకు రిజర్వేషన్ కల్పించినప్పటికీ పైవర్గాల అధిపత్యాల పోరులో అనేకులు ఈ లోకాన్ని విడిచి వెళ్లిపోయారు. ఉన్నవాళ్లను కూడా స్థిరమైన రాజకీయ విలువలు చేద్దామంటే చేయనీయకుండా అడ్డుపడే పై వర్గాల ప్రజలు నేటికీ కనిపిస్తున్నారు. ఆర్థికంగానూ దళిత బహుజన ప్రజలు ఎంతగానో తీవ్ర నష్టాలను చూస్తున్నారు. కథల్లో కూడా ప్రధానంగా చూపించిన విషయాలు వాస్తవాలు.

9. రాయాక్క మాన్యమ్ కతల్లో పేర్కొన్న ఆహారపు అలవాట్లపై మీ అభిప్రాయం ఏమిటి?

రచయిత్రి జూపాక:

ఈ ప్రకృతిలో ఈ సమాజంలో ఎవరికి నచ్చిన ఆహారాన్ని వారు స్వీకరించవచ్చు. దానికి ఎవరు హద్దులు పెట్టకూడదు. మాంసం తినేవాళ్లను ఒకరకంగా, కూరగాయలు తినే వారిని మరోరకంగా చూడటం నా దృష్టిలో నేరమే. గ్రామస్థాయిలో మహిళలు తమ శ్రమను పంట పొలాల్లో చెమట చుక్కలుగా ధారపోస్తారు. వారికి పోషక విలువల ఆహారం ఎక్కడ నుండి వస్తుంది రక్తహీనతను అనారోగ్యాలను తట్టుకోవడానికి, వారు తమకు నచ్చిన ఆహారాన్ని తీసుకోవడంలో తప్పులేదు.

10. భవిష్యత్తులో మీ నుండి ఎటువంటి రచనలు ప్రక్రియలు ఆశించవచ్చు ?

రచయిత్రి జూపాక:

సమాజం మేలుకొరకు, దళిత బహుజన వర్గాల అభ్యున్నతి కొరకు, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధనకు అనుగుణంగా రచనలు, వ్యాసాలు తద్వారా ముందుకు సాగుతాను. మార్పు కోసం ప్రయత్నిస్తూనే ఉంటాను నా రచన ద్వారా నా మదిలో రగులుతున్న ఆవేశాన్ని ఆలోచన విధానాన్ని నా జాతి దళిత బహుజన అభ్యున్నతి కొరకు నిరంతరం శ్రమిస్తూనే ఉంటాను.


అనుబంధం 2




'రాయక్క మాన్యమ్' కతలు పుస్తక ఆవిష్కరణ సభలో



రాయక్క మాన్యమ్ రచయిత్రి జూపాక సుభద్రతో పరిశోధకుడు భూక్యా రఘు




రాయక్క మాన్యమ్ పుస్తకం ముఖచిత్రం